RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 11.11.2024 | సంపుటి : 11 సంచిక : 120 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

గ్రూప్-3 పరీక్షల హాల్ టికెట్లు

విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ విడుదల చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 17న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు

మిగతా 2లో..

న్యూయార్క్‌ను కమ్మేసిన

కార్చిచ్చు పొగ

న్యూయార్క్(జనంసాక్షి): న్యూయార్క్ నగరాన్ని కార్చిచ్చు పొగ కమ్మేస్తోంది. ఇక్కడికి 80 మైళ్ల దూరంలోని అల్‌స్టర్,సుల్వాన్ కౌంటీల్లో ఇది మొదలైంది. అగ్ని మాపక సిబ్బంది దీనిని అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. ముఖ్యంగా నెల రోజుల నుంచి

మిగతా 2లో..

పాలమూరు ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం

అడ్డంకులను అధిగమిస్తాం అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

- ప్రతీగ్రామానికి, తండాకు బీటీ రోడ్లు
- మహబూబ్‌నగర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కురుమూర్తి స్వామి దయతోనే సీఎం అయ్యాయని వెల్లడి
- ఆలయంలో ప్రత్యేకపూజల నిర్వహణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి): పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందంటే కురుమూర్తి స్వామి దయేనని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్‌లో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల తిరుపతిగా కురుమూర్తిస్వామిని కొలుస్తారని చెప్పారు. ఇక్కడ దర్శించుకుంటే తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లేనన్నారు. "ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్‌రోడ్డు కారిడార్ నిర్మిస్తున్నాం. ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు విడుదల చేస్తాం. దేశంలో ఏ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలోనైనా పాలమూరు ప్రజల కృషి ఉంది. మన రాష్ట్రంలో మాత్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు.

మిగతా 2లో..

క్రోని క్యాపిటల్స్ నుంచి ఝార్ఖండ్‌ను

కాపాడండి

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

ఝార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాంచీ(జనంసాక్షి): అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్ట్ నుంచి జార్ఖండ్ కు విముక్తి కల్పించండి... ఇండియా కూటమి అభ్యర్థులను తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎఐ సి సి సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం జార్ఖండ్ రాష్ట్రం రాంఘర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. చిత్తార్పూర్ సీ,డీ బ్లాక్ రాజరప్ప బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఝార్ఖండ్ ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడారు . డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఝార్ఖండ్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసీసీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా చేసిన జోడో యాత్రతో దేశంలో ప్రజాస్వామిక శక్తులను కం చేశారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ రెండు సందేశాలు ఈ దేశానికి ఇచ్చారని వివరించారు. విద్వేషాలను రగిలించే వారి చేతిలో ఈ దేశాన్ని పెట్టేందుకు మేము సిద్ధంగా లేము, విశాల భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామని సందేశం ఇచ్చారని వివరించారు. అదే సందర్భంలో ఈ దేశంలోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలి తప్ప కొద్ది మంది క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ల చేతిలో పెట్టేందుకు సిద్ధంగా లేమని సందేశం ఇచ్చారని తెలిపారు. అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ఈ దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పోరాటం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే ఝార్ఖండ్ వనరులు రక్షించబడతాయని అన్నారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలి అంటే రాజ్యాంగాన్ని రక్షించుకొని ముందుకు పోవాలి అందుకు ఇండియా కూటమి అభ్యర్థుల ను గెలిపించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు. కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో జార్ఖండ్ రాష్ట్రాన్ని పెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని చైతన్యం గల

మిగతా 2లో..

51వ సీజేఐగా

జస్టిస్ సంజీవ్ ఖన్నా

నేడు బాధ్యతల స్వీకరణ • ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి ముర్ము

ఆదివారంతో ముగిసిన జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి భవన్ ఇందుకు వేదిక కానుంది. ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు వెలువరించిన ధర్మాసనాల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక భూమిక పోషించారు. దిల్లీలోని ప్రముఖ కుటుంబానికి చెందిన జస్టిస్ ఖన్నా.. దిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి దేవ్‌రాజ్ ఖన్నా కుమారుడు. దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా సమీప బంధువు. 1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. దిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా పనిచేశారు. దిల్లీ బార్ కౌన్సిల్‌లో 1983లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న జస్టిస్ ఖన్నా.. తొలిరోజుల్లో తీస్‌హజారీ కాంప్లెక్సులోని జిల్లా కోర్టుల్లో ప్రాక్టీసు చేశారు.

మిగతా 2లో..

బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదు

జస్టిస్ డీవై చంద్రచూడ్

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా ఇటీవల 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇదివరకు నిర్మాణ రంగానికే పరిమితమైన ఈ సాధనం.. ఇప్పుడు రాజకీయాల్లోనూ కీలక ఆయుధంగా మారింది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాయి. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు

మిగతా 2లో..

కాంగ్రెస్ ఓబీసీలను విభజించాలని చూస్తోంది

- ఝార్ఖండ్ సంకీర్ణ ప్రభుత్వం సహజవనరులను దోచుకుంది
- రాంచీలో రోడ్‌షోలో మోదీ

రాంచీ(జనంసాక్షి): ఓబీసీలను విభజించడానికి కాంగ్రెస్- జేఎంఎం ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించకూడదు అంటే ప్రజలు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఐక్యత ఉన్నప్పుడే భద్రత ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఓబీసీలు, గిరిజనులు, దళితుల మధ్య ఐక్యత ఏర్పడనంత వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూనే ఉందని పేర్కొన్నారు."కాంగ్రెస్, జేఎంఎంలు పన్నే కుట్రల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అవి ఎంతకైనా దిగజారుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్యతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతూ దేశాన్ని దోచుకుంది. ఛోటానాగ్‌పూర్ ప్రాంతంలో 125 కంటే ఎక్కువ ఉపకులాలు ఓబీసులుగా పరిగణించబడుతున్నాయి. ఉపకులాలను ఒకదానితో ఒకటి ఇరకాటంలో పెట్టడం ద్వారా కాంగ్రెస్, జేఎంఎంలు ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని అనుకుంటున్నాయి. కాబట్టి ప్రజల్లో ఐక్యత ఉంటేనే భద్రత ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు కోరుతున్నాయని..అది కానీ జరిగితే మళ్లీ మన సైనికులు ఉగ్రవాద దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఆర్టికల్

మిగతా 2లో..

బీసీఓట్లకు గాలం

అందుకే కులగణన:కేటీఆర్

హన్మకొండ(జనంసాక్షి): కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది అయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు? హనుమకొండలో నిర్వహించిన భారాస నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. చేతి గుర్తుకు ఓటేసిన పాపానికి చేతివృత్తిదారుల గొంతు కోశారని విమర్శించారు."కొత్త పథకాల మాట దేవుడెరుగు.. ఉన్న పథకాలకే పాతరేశారు. రేవంత్ ప్రభుత్వం రాగానే.. బీసీ బంధు, రైతు బంధును బంద్ చేశారు.

మిగతా 2లో..

ఇక్కడ ఇచ్చిన హామీలు మరిచి..

అక్కడ ప్రగల్భాలా!

మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంపై హరీశ్ ఆగ్రహం

హైదరాబాద్(జనంసాక్షి): మహారాష్ట్ర ప్రజలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఇక్కడి మోసాలు చాలవన్నట్లు అక్కడ కూడా ఇదే తరహాలో కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 రోజుల్లో చేస్తామన్న కాంగ్రెస్ హామీలు ఎక్కడ అమలవుతున్నాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు

మిగతా 2లో..

ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే 'సంకల్ప్ పత్ర'

మహారాష్ట్రలో మ్యానిఫెస్టో విడుదల చేసిన భాజపా

ముంబయి(జనంసాక్షి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 'సంకల్ప్ పత్ర' పేరుతో దీనిని విడుదల చేసి మాట్లాడారు. ఇది రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందన్నారు. యువకులు, పేదలు, రైతులు, మహిళల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు రూపొందించామని పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్టార్టప్‌ల అభివృద్ధి కోసం శివాజీ మహారాజ్ కేంద్రం, ఇంక్యుబేషన్ సెంటర్లు, వడ్డీ లేని రుణాలు అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి పై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష కూటమి వాగ్దానాలను విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్ని ఎత్తులు వేసినప్పటికీ దేశంలో మత ఆధారిత రిజర్వేషన్లను భాజపా అనుమతించదని పునరుద్ఘాటించారు. మహారాష్ట్రలో సుస్థిరమైన, విశ్వసనీయమైన పరిపాలన ఉండాలంటే మహాయుతి ప్రభుత్వం అధికారంలో కొనసాగాలని స్పష్టం చేశారు. అన్ని కులాలు, వర్గాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చామని ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తెలిపారు.

మిగతా 10లో..

మాస్కోపై డ్రోన్లతో విరుచుకుపడ్డ ఉక్రెయిన్

మాస్కో(జనంసాక్షి): రష్యా- ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ యుద్ధం కొనసాగుతోంది. రష్యా రాజధాని మాస్కో ను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ 17 డ్రోన్ల ను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు పేర్కొన్నారు. రామెన్‌స్కోయ్, కొలోమెన్‌స్కీ జిల్లాలతో పాటు మాస్కోకు నైరుతి దిశలో ఉన్న డొమోడెడోవో నగరంలో 12 డ్రోన్లను ధ్వంసం చేశామని మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ దాడుల కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, క్షతగాత్రులను

మిగతా 2లో..

అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కులగణన

మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ మ్యానిఫెస్టోను విడుదల

ముంబయి(జనంసాక్షి): మహారాష్ట్ర ఎన్నికల వేళ.. రాష్ట్ర ప్రజలపై ప్రధాన పార్టీలు హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే మహా వికాస్ అఘాడీ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ప్రధానంగా కులగణన, రిజర్వేషన్లు, వ్యవసాయం, పట్టణ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యంపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడారు."ఎంవీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కులగణనను నిర్వహిస్తాం. ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్లను మరింత పెంచుతాం. అందుకు కూటమిలో చర్చలు జరుగుతున్నాయి. కులగణన అంటే సమాజాన్ని విభజించడం కాదు. వివిధ వర్గాల వారు మరింత ప్రయోజనం పొందేందుకు ఇది ఉపయోగపడుతుంది. కులగణన, రిజర్వేషన్లు, వ్యవసాయం, పట్టణ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య హామీలతో కూడిన మ్యానిఫెస్టోను మీ ముందు ఉంచాం. ఈ హామీలు కుటుంబాల అభ్యున్నతికి దోహదపడతాయి. ఏడాదికి సుమారు రూ. 3.5 లక్షల నుంచి సామాన్యులకు ఉపశమనం లభిస్తుంది" అని ఖర్గే హామీ ఇచ్చారు.

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
11.11.2024

అధైర్య పడొద్దు.. అండగా నేనుంటా..!

ఆత్మహత్య చేసుకున్న చేనేత దంపతుల పిల్లలకు కేటీఆర్ భరోసా

రాజన్నసిరిసిల్లబ్యూరో. నవంబర్ 10 (జనంసాక్షి)
చిన్నారుల బాధ్యత నాదే అధర్య పడకండి అండగా ఉంటానంటూ నేత కుటుంబంలోని చిన్నారులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు భరోసానించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేటలో ఉన్న బాధిత నేత కుటుంబాన్ని సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. చిన్నారుల పరిస్థితిని చూసి చలించి పోయారు. ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తానని ఆర్థికంగా కూడా అండగా ఉంటానని చిన్నారులకు భరోసాను ఇచ్చారు. తమ కుటుంబ సభ్యులు లాగా అన్ని బాధ్యతలు పంచుకుంటానాని చిన్నారులకు ధైర్యం చెప్పారు. చిన్నారులను అనాథలుగా చేసి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ శాసనసభ్యులు పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు..

ఆర్మీ అధికారి మృతి.. ముగ్గురు జవాన్లకు గాయాలు

శ్రీనగర్(జనంసాక్షి):
జమ్మూకశ్మీర్ లోని కిశ్త్వాడ్ జిల్లాలో ఉగ్రవాదులకు, భద్రత బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ ఆర్మీ అధికారి అమరుడయ్యాడు.మరో ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కిశ్త్వాడ్ జిల్లాలో ఇద్దరు గ్రామ రక్షక భటులను (విలేజ్ డిఫెన్స్ గార్డ్స్) ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి హతమార్చారు. దీంతో వారిని పట్టుకునేందుకు బలగాలు స్థానికంగా పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి.ఈ క్రమంలోనే కేశ్వాన్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదు లకు, భద్రత సిబ్బందికి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ''ఉగ్రవాదుల కదలికలకు సంబంధించి అందిన నిఘా సమాచారం ఆధారంగా బలగాలు సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాయి. ఇటీవల ఇద్దరు గ్రామ రక్షక భటులను హతమార్చిన ఉగ్రవాదులు కూడా వీరే. ఎన్‌కౌంటర్‌లో తొలుత జేసీవో సహా నలుగురు ఆర్మీ సిబ్బంది గాయపడ్డారు. చికిత్స పొందుతూ జేసీవో ప్రాణాలు కోల్పోయారు'' అని సైన్యానికి చెందిన వైట్ నైట్ కోర్ ట్వీట్ చేసింది.ఆ జేసీవోను ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీవో) నాయబ్ సుబేదార్ రాకేశ్ కుమార్‌గా గుర్తించారు. విధి నిర్వహణలో అమరుడైన రాకేశ్ త్యాగానికి సెల్యూట్ అని వైట్ నైట్ కోర్ తెలిపింది. ఈ ప్రాంతంలో ముగ్గురు లేదా నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు భావిస్తున్నామని, ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

గ్రూప్-3 పరీక్షల హాల్ టికెట్లు విడుదల

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష ఉండనుంది. ఈ పోస్టులకు 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇటీవల టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని, తొలిరోజు పేపర్-1 పరీక్షకు హాజరైన హాల్‌టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని పేర్కొంది. ప్రశ్నపత్రాలు, హాల్‌టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది.

పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

కేసీఆర్ హయాంలో ఇక్కడికి పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం. యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం. గ్రామగ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది. విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతర కృషి చేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.అంతకు ముందు కురుమూర్తి ఆలయ సమీపంలోని ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్‌రెడ్డికి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు పాల్గొన్నారు.2009 తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ మహబూబ్ నగర్ నుండి పార్లమెంటు స్థానానికి పోటీ చేయగా జిల్లా ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి ఏమి చేయలేకపోయారని గుర్తుచేశారు. అప్పుడు వారి సొంత జిల్లాను అభివృద్ధి చేసుకుంటే మేము ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని, ఇప్పుడు నాకు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చి స్వంత జిల్లాను అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేస్తే లేనిపోని ఆరోపణలు చేసి అడ్డుపడుతున్నారని ప్రతిపక్ష పార్టీలపై మండిపడ్డారు. జిల్లా అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని, తాను మాత్రం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని చెప్పారు. జిల్లాలో అన్ని పెండింగ్ ప్రాజెక్టులు శరవేగంగా పూర్తి చేస్తామని, త్వరలోనే మక్తల్, కొడంగల్, నారాయణ పేట కు కృష్ణా జలాలు తీసుకొస్తామన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుద్యోగులకు మాత్రమే అమర్ రాజా బ్యాటరీ సంస్థలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని సంస్థ తో మాట్లాడటం జరిగిందని, వారు అందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో

వచ్చే పరిశ్రమలు ఇక్కడి నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రధాన దేవాలయాలు మన్యంకొండ, కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు దేవాదాయ శాఖ వారితో చర్చించి నివేదికలు ఇవ్వాలని ఈ రెండు దేవాలయాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామానికి, తాండాకు బి.టి రోడ్డు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా వేదిక నుండి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈరోజు తనకు కురుమూర్తి స్వామి దర్శన భాగ్యం కలగటం చాల సంతోషంగా ఉందని అన్నారు. ఈ దేవస్థానానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయని, పేదల తిరుపతిగా భావించే ఈ ప్రాంత భక్తులు, పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రానికి చెందిన ప్రజలు కూడా స్వామివారిని దర్శించుకొని దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకుంటారని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి, పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పాలమూరు జిల్లాలోని కురుమూర్తి దేవస్థానానికి ఘాట్ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని అక్టోబర్ 11న స్థానిక శాసన సభ్యులు జిఎంఆర్ కోరడంతో నవంబర్ 10 న 110 కోట్ల నిధులతో ఘాట్ రోడ్డు, ఎలివేటర్ కారిడార్, ఇతర పనులకు సీఎం చేతుల మీదుగా శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు.వచ్చె బ్రహ్మోత్సవాల వరకు ఘాట్ రొడ్డును ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే దేవస్థానానికి నిధులు మంజూరు చేసి నేడు స్వయంగా శంఖుస్థాపన చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లేల చిన్నా రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రోని క్యాపిటల్స్ నుంచి ఝార్ఖండ్‌ను కాపాడండి

కాంగ్రెస్ కార్యకర్తలు ఝార్ఖండ్ రాష్ట్రాన్ని, ఇక్కడి వనరులను ఆ దోపిడీ దారుల నుండి కాపాడు కోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఝార్ఖండ్ ప్రజలు డబ్బుకు లొంగి పోయే రకం కాదని వాళ్ళకి వివేచన, విచక్షణ ఉందనీ ఆ పరంపరను కాపాడాల్సిందిగా పిలుపు నిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మేనిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాంఘర్ అభ్యర్థి మమతా దేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే కూటమి అభ్యర్థులను అందరినీ గెలిపించాలన్నారు.ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్ ,ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, ఝార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, షహ్ నాజ్ అన్వర్ , మైనారిటీ సెల్ అధ్యక్షులు తారిక్ అన్వర్ ,షకీల్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు స్థానిక నియోజక వర్గ నాయకులు, మండల ,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

బీసీఓట్లకు గాలం

బీసీల ఓట్ల కోసమే కాంగ్రెస్ కులగణన జపం ఎత్తు కుంది. కులగణనలో 175 ప్రశ్నలు అడుగుతున్నారు. బ్యాంకుల్లో డబ్బెంత ఉంది? ఏసీ ఉందా? ఫ్రిజ్ ఉందా? అని అడుగుతున్నారు. కులగణన కోసం వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బీసీల ఓట్ల కోసం అధికారులను బలిపశువులను చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అవి ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా.. కాంగ్రెస్ ఓబీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేదు. కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఉండాలని గతంలో కేసీఆర్ కోరారు. కాంగ్రెస్ నేతల చిత్తశుద్ధిని ప్రజలు అనుమానిస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి కోసమే కులగణన ప్రస్తావన తీసుకొచ్చారు" అని కేటీఆర్ విమర్శించారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కులగణన

ఎంవీఏ హామీలివే..
రాజస్థాన్‌లో అమలవుతున్న రూ. 25 లక్షల ఆరోగ్య బీమాను మహారాష్ట్రలోనూ ప్రారంభించనున్నారు. రూ. 3 లక్షల వ్యవసాయ రుణమాఫీ రుణాలను తిరిగి చెల్లించే రైతులకు రూ. 50 వేల సహాయం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేలు

కాంగ్రెస్ ఓబీసీలను విభజించాలని చూస్తోంది

370ని తీసుకువచ్చారని, ఏడు దశాబ్దాలుగా అక్కడ రాజ్యాంగం అమలులో లేదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం పేరుతో తొలిసారిగా జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారని, ఇదే అంబేద్కర్(ంఎఎవటఎజీతీ)కు ఆయన అర్పిస్తున్న నివాళి అని మోదీ అన్నారు.చొరబాటుదారులను తరిమికొట్టేందుకు, అవినీతి నిర్మూలనకు ఝార్ఖండ్‌లో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం అవసరమని ప్రధాని పేర్కొన్నారు. అధికార జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణం సృష్టించిన రిక్రూట్‌మెంట్ మాఫియా, పేపర్ లీక్ మాఫియాలను జైలుకు పంపుతామని, యువత భవిష్యత్తుతో ఆడుకున్న వారిని వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు.రాష్ట్రంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని ప్రధాని ఆరోపించారు. ఇండియా కూటమి ప్రజలను దోచుకుందని దుయ్యబట్టారు. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం అవినీతికి పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గతంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దశాబ్ద కాలంగా ఝార్ఖండ్‌కు రూ.80,000 కోట్లు కేటాయించడానికి ఇబ్బందులు పడ్డారని..తమ

ప్రభుత్వం గత పదేళ్లలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్లకుపైగా నిధులు మంజూరు చేసిందని ప్రధాని వెల్లడించారు.

ఝార్ఖండ్ సంకీర్ణ ప్రభుత్వం సహజవనరులను దోచుకుంది

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోదీ రాంచీలో భారీ రోడ్ షో నిర్వహించారు. దాదాపు 3కి.మీల రోడ్‌షో చేపట్టిన ఆయన..ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార రథంపై నిలబడి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. రోడ్డుకు ఇరువైపులా బారులు తీరిన ప్రజలు మోదీకి ఘనస్వాగతం పలికారు. ఝార్ఖండ్ రాజధాని నగరం రాంచీలోని ఓటీసీ మైదానం వద్ద ప్రారంభ మైన ఈ రోడ్‌షో న్యూ మార్కెట్ చౌక్ వద్ద ముగియ నుంది. మోదీ రోడ్‌షో నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. చిన్నారుల నుంచి పెద్దవాళ్ల వరకు జనం ప్రధానిని చూసేందుకు పోటెత్తారు. రోడ్ షోను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అంతకముందు బొకారో, గుమ్లాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించిన ప్రధాని మోదీ జేఎంఎం-కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జేఎంఎం సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వ పాలనలో ఇసుక, అటవీ సంపద, నీటి వనరుల దోపిడీతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీకి సైతం లంచం వసూలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజా ధనాన్ని దోచుకుంటే మోదీ సర్కార్ సహించదన్న ఆయన.. దోపిడీకి పాల్పడితే జైలు జీవితం గడపాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఝార్ఖండ్‌కు రాబోయే 25 ఏళ్లకు వచ్చే ఐదేళ్లే ఎంతో కీలకమని, ప్రజలు వేసే ఓటు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసేలా ఉండాలన్నారు.

మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు

ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు.¬గా కొద్ది రోజులుగా రష్యా ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. క్షిపణులు, డ్రోన్లు, బాంబులతో రష్యా దళాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురు దాడులకు పాల్పడుతోంది.ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలుపెట్టి రెండున్నరేళ్లు దాటింది. ఇప్పటికీ ఇరుదేశాలు పరస్పర దాడులతో విరుచుకుపడుతున్నాయి.రెండువైపులా పెద్దఎత్తున మరణాలు సంభవిస్తున్నాయి. అయితే, యుద్ధం మొదలైనప్పటినుంచి చూస్తే ఈ ఏడాది అక్టోబరులో పుతిన్ సేనలు అత్యధిక ప్రాణనష్టం చవిచూశాయట. బ్రిటన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అడ్మిరల్ సర్ టోనీ రాడాకిన్ ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు."యుద్ధక్షేత్రంలో మాస్కో భారీ సంఖ్యలో సైన్యాన్ని కోల్పోతోంది. గత నెలలో మృతి చెందిన, గాయాలపాలైన వారి సంఖ్య రోజుకు దాదాపు 1500గా ఉంది. మొత్తంగా ఇప్పటివరకు ఏడు లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. పుతిన్ ఆశయం కోసం అక్కడి ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. ఆ దేశం తన ప్రభుత్వ వ్యయంలో 40 శాతానికిపైగా రక్షణ, భద్రతల కోసమే ఖర్చు చేస్తోంది" అని సర్ టోనీ తెలిపారు. అయితే, రష్యా వ్యూహాత్మక, ప్రాదేశిక ప్రయోజనాలు సాధిస్తోందని.. అది ఉక్రెయిన్‌పై ఒత్తిడి తెస్తోందన్నారు. ఏదేమైనా.. పాశ్చాత్య మిత్రదేశాలు జెలెన్‌స్కీకి అండగా నిలబడతాయనే విషయాన్ని పుతిన్ గ్రహించాలన్నారు. అయితే, మృతుల సంఖ్యపై రష్యా ఎటువంటి సమాచారాన్ని వెల్లడించలేదు.ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. డ్రోన్లతోనూ పుతిన్ బలగాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురు దాడులు చేపట్టింది. మాస్కోను లక్ష్యంగా చేసుకొని కీవ్ 17 డ్రోన్లను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు తెలిపారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందన్నారు.

ఇక్కడ ఇచ్చి హామీలు మరిచి.. అక్కడ ప్రగల్భాలా!

రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికి 11 నెలలు అవుతోందని.. మహిళలకు డబ్బులు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రకు వెళ్లి మాత్రం తెలంగాణలో హామీలు అమలు చేసినట్లు చెబుతున్నా రన్నారు."అధికారంలోకి వచ్చిన వారంలోనే రుణమాఫీ చేస్తామన్నారు.. చేశారా? కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేయలేదు. 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేశారు. ఇంకా 22 లక్షల మందికి చేయాల్సి ఉంది. ఆలస్యంగా చేసిన రుణమాఫీ వల్ల రైతులు వడ్డీ కట్టాల్సి వచ్చింది. హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు తప్పామని అక్కడ చెప్పాలి. రైతు భరోసా లేదు.. రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వలేదు. వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తున్నామని మహారాష్ట్రలో చెప్పారు. అన్నదాతలకు ఎవరికైనా బోనస్ వచ్చిందా? 11 నెలల్లో రేవంత్ రెడ్డి ఒక్క ఇల్లూ కట్టలేదు.. కానీ కూలుస్తున్నారు. పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పారు.. ఇచ్చారా? 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మీరు ఇచ్చిన 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది ఎవరు? ఇప్పటి వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదు

ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పందిం చారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నా రు.ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. అయితే.. ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై ఇలాంటి చర్యలు చేపట్టడంలో తప్పు లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటికి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని సూచించారు. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఇళ్లను కూల్చివేసే ప్రక్రియను పలు రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు విచారణలో ఉన్న నేరగాళ్ల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపునిచ్చింది.

ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర..

ఖండించిన టెహ్రాన్

టెహ్రాన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ఇరాన్ కుట్ర పన్నిందని..దాన్ని ఎఫ్‌బీఐ అధికారులు భగ్నం చేశారని అమెరికా న్యాయ విభాగం పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ఇవి ఇరుదేశాల మధ్య సంబంధాలను క్లిష్టతరం చేసేవిగా వెల్లడించింది. ఈ మేరకు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాకీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'మా అధ్యక్షుడు ప్రమాణస్వీకారానికి హాజరైన సమయంలో హమాస్ చీఫ్ హనియే హత్య గుర్తుందా? అది ఎవరు, ఎందుకు చేశారో అందరికీ తెలుసు. ఇప్పుడు అమెరికాలో ఎన్నికలు జరగగానే మరో లక్ష్యాన్ని రూపొందించారు. హంతకుడు ఇరాన్‌లో కూర్చుని ఎఫ్‌బీఐతో ఆన్‌లైన్‌లో మాట్లాడుతున్నారనేదాన్ని ఎవరు నమ్ముతారు? అధ్యక్ష ఎన్నికల్లో అమెరికా ప్రజలు తమ నిర్ణయం తీసుకున్నారు. వారి నిర్ణయాన్ని ఇరాన్ గౌరవిస్తుంది. రెండు వైపుల నుంచి విశ్వాసాన్ని పెంపొందించుకోవడం అవసరం' అని అరాకీ రాసుకొచ్చారు. మరోవైపు ట్రంప్ హత్య కుట్రలో ఇరాన్ ప్రమేయాన్ని విదేశాంగ ప్రతినిధి ఎస్మాయిల్ బఘ్రై సైతం ఖండించారు. అమెరికా న్యాయశాఖ నివేదిక పూర్తి నిరాధారమైనదిగా అభివర్ణించారు.

న్యూయార్క్‌ను కమ్మేసిన కార్చిచ్చు పొగ..!

చుక్క వర్షం లేకపోవడం, మరోవైపు తీవ్రమైన పొడి వాతావరణం కారణంగా ఇది వేగంగా వ్యాపిస్తోంది. దాదాపు ఆరుచోట్ల కార్చిచ్చులు పుట్టుకొచ్చినట్లు అధికా రులు చెబుతున్నారు.వెస్ట్ మిల్‌ఫోర్డ్ వద్ద శనివారం సాయంత్రం జెన్నింగ్ క్రీక్ ఫైర్ పుట్టుకొచ్చింది. సుమారు 2,000 ఎకరాలను దహనం చేసింది. అల్‌స్టర్, సుల్వాన్ కౌంటీల్లో ది వైట్ హౌస్‌ఫైర్‌తో వేల ఎకరాల్లో అడవి దహనమైపోయింది. ఇక్కడి నుంచి శనివారం గాలులు న్యూయార్క్ దిశగా వీయడంతో భారీగా పొగ నగరంపై అలముకుంది.ప్రజలకు శ్వాస సంబంధ సమస్యలు తలెత్తొచ్చని, వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ హెచ్చరించారు. మరోవైపు ఎయిర్ క్వాలిటీ హెల్త్ అడ్వైజరీ కూడా జారీ చేశారు. ఒక మోస్తరు వర్షం పడే వరకు ఈ పొగ అలానే ఉంటుందని న్యూజెర్సీ డిపాం ¬ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ పేర్కొంది. న్యూయార్క్ నగరంలో అక్టోబర్‌లో వర్షం పడకుండా ఉండటం కొన్నేళ్ల తర్వాత ఇదే త

గ్రామాల్లో 'పంచాయతీ' ఎన్నికల సందడి

- జనవరిలో నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం!
- రిజర్వేషన్లపై ఆశవాహుల్లో ఉత్కంఠ
- ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నాలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో 'పంచాయతీ' ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చిన పోటీలో ఉండడానికి ఆశావాహులు సిద్ధంగా ఉన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెకుతుంది. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకుని ఆశావాహులు సామాజిక వర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ప్రధాన పార్టీల నాయకులు తమ పార్టీ మద్దతు తమకే ఉన్నట్టు ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం చేసుకుంటూ రిజర్వేషన్లు అనుకూలిస్తే ఎన్నికల బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

రిజర్వేషన్లపైన ఆశలు

పంచాయతీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు,మున్సిపల్ ఎన్నికలను ప్రభుత్వం సంక్రాంతి పండుగ లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోంది. ఈ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ప్రజల్లోకి ఆశావహులు..

త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే వారు ప్రజల మద్దతు కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజా,మాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోక గ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన మద్దతు దారులే సర్పంచ్ లుగా 90 శాతం గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

అధికార పార్టీలో భారీగా అభ్యర్థుల సన్నద్ధం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉండడంతో ఎలాగైనా ఎమ్మెల్యేల అండతో గెలుపొందాలని ఒక్కొక్క గ్రామాల్లో నలుగురైదుగురు అభ్యర్థులు బరిలో ఉండేందుకు తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యేలు ఎవరికి మద్దతు తెలుపుతారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా గ్రామాల్లో 'పంచాయతీ ' ఎన్నికల సందడి మొదలైంది.

సీనియర్ జర్నలిస్టులకు అంబేద్కర్ సేవారత్న పురస్కారాలు

కరీంనగర్ బ్యూరో/ గోదావరిఖని, నవంబర్ 10 (జనంసాక్షి) : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులకు అంబేద్కర్ సేవారత్న పురస్కారాలు అందించారు. సుడా చైర్మన్ కొమిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ సర్దార్ రవీంద్ర సింగ్ చేతుల మీదుగా జన సైన్యం పత్రిక ఎడిటర్ గుండ్లపల్లి స్వామి ఆధ్వరంలో సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ తేజ ఎడిటర్ మొగురం రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారు శాలువా కప్పి , అవార్డు పత్రం, మేమొంట్ అందజేశారు. ఆదివారం కరీంనగర్ లోని టీఎన్జీవో భవన్‌లో జన సైన్యం పత్రిక వార్షికోత్సవ సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన వారికి ఈ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, విద్యావేత్త ఫాతిమారెడ్డి, ఉపాధ్యాయులు, మేధావులు, సీనియర్ జర్నలిస్టులు ప్రమోద్ కుమార్, బొంకురి మధు, ప్రేమ్ కుమార్, సదానందం, విజయ శంకర్, విద్యార్థి సంఘం నాయకులు కె.తిరుపతి, మహిళలు, జన సైన్యం, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలాగే ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకురి మధును కరీంనగర్ సుడా శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు. దళిత, బహుజన, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేస్తున్న బొంకూరి మధుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా రత్న పురస్కారం అందచేసి శాలువాతో సన్మానించారు.పురస్కార సర్టిఫికెట్ అందజేశారు.

నేడు ములుగు జిల్లాకు బండి సంజయ్ కుమార్ రాక

ములుగు ప్రతినిధి, నవంబర్ 10(జనంసాక్షి) : నేడు సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమము పై కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని నేడు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి వెంకటాపూర్ మండలంలోని నందిపహాడ్ గ్రామమును సందర్శించి తదనంతరం ములుగు చేరుకొని, భూపాలపల్లి జిల్లాకు బయలుదేరుతారని ఆయన తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించనున్న సమీక్ష సమావేశంనకు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులందరూ సంబంధిత సమాచారంతో పాటు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

ములుగు/వెంకటాపూర్,నవంబర్10(జనం సాక్షి): మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయం ను ఆదివారము ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ దంపతులు సందర్శించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్జి ఎస్.వి.పి.సూర్యచంద్ర కళ, సీనీయర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్, అదనపు సివిల్ జడ్జి జె.సౌఖ్య,జిల్లా ఎస్పీ శబరిష్ లు పూల బొకేలు మొక్కలతో స్వాగతం పలికారు,ఆలయ అర్చకులు కోమల్లపల్లి హరీష్ శర్మ,మోహన మఠం ఉమాశంకర్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ మహా మండపంలో వారిని శాలువాలతో సన్మానించి మహా ఆశీర్వచనం అందజేశారు ఆలయ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ రామప్ప దేవాలయం మహా అద్భుత కట్టడమని,తో 800 సంవత్సరాల క్రితమే అత్యద్భుతమైన టెక్నాలజీ తో నిర్మించారడానికి తో నీళ్లలో తేలే ఇటుకలు సాంగ్ బాక్స్ టెక్నాలజీ గర్భగుడిలోని లైటింగ్ ప్రతిదీ అత్యద్భుతం అని కొనియాడారు ఇప్పటికంటే నాడే అడ్వాన్స్ టెక్నాలజీ ఆధునికత ఉండడానికి అప్పటి హైహీల్స్ మినీస్ కార్ట్స్ ఇక్కడ రాయిలో సరిగమలు సూక్ష్మ రంధ్రాలు నిదర్శనం అని అన్నారు, జడ్జి దంపతులు ఆలయంలోని ప్రతి శిల్పమును ఫోటోలు వీడియోలు తీసుకున్నారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సిహెచ్. పంచాక్షరీ, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి సూర్య చంద్ర కళ, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సిహెచ్.రమేష్ బాబు,వరంగల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బివి.నిర్మల గీతంబా, సీనియర్ సివిల్ జడ్జి టి.కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.సౌఖ్య, జిల్లా ఎస్పీ శబరీష్, ఆర్డిఓ వెంకటేష్, డి.ఎస్పీ రవీందర్, సిఐ శంకర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్.వినయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కె.సునీల్ కుమార్, ఎస్సై సతీష్,తాసిల్దార్ సదానందం ఆర్ఐ రమేష్,న్యాయవాదులు,పోలీసు అధికారులు,రెవిన్యూ అధికారులు, కొర్టు సిబ్బంది, టూరిజం దేవాదాయ పురావస్తు శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నడికూడ నవంబర్ 10 (జనం సాక్షి): అప్పుల బాధ తాలలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నడికుడ మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గోనెల ఓదెలు 50 సంవత్సరాల వయసు వ్యక్తి వ్యవసాయ చేసుకుంటూ జీవిస్తున్నాడు . ఐదు సంవత్సరాల క్రితం కూతురు పెళ్లి కోసం ఆరు లక్షల అప్పు తేగా బాకి ఎంతకీ తేరకపోవడంతో మనస్తాపంతో జీవితం పై విరక్తి చెంది ఆదివారం ఉదయం వ్యవసాయ భావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య ,కొడుకు, కూతురు ఉన్నారు . భార్య రమ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమాజానికి ఫేక్‌న్యూస్ సవాల్

- గూగుల్ ద్వారా తప్పుడు వార్తలకు కట్టడి
- సీనియర్ జర్నలిస్టు గోపగాని సప్తగిరి

హన్మకొండ, నవంబర్ 10 (జనంసాక్షి) : సమాజానికి ఫేక్ న్యూస్‌లు పెద్ద సవాలుగా మారాయని సీనియర్ జర్నలిస్టు గోపగాని సప్తగిరి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని సిడిఓఈలోని జర్నలిజం విభాగంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి మాట్లాడుతూ ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫ్ ఫేక్ న్యూస్" (తప్పుడు వార్తల పై వాస్తవ తనిఖీ) అనే అంశంపై వివరణ ఇచ్చారు. వెబ్ ప్రపంచాన్ని తప్పుడు సమాచారం ముంచెత్తి వేస్తోందని.. సమాజానికి ఇదో సవాల్ గా మారిందని గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ సప్తగిరి గోపగాని హెచ్చరించారు. ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడానికి గూగుల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యాక్ట్ చెకింగ్ కి సంబంధించిన టూల్స్ వినియోగించుకోవడం ద్వారా సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్ ని అరికట్టవచ్చని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులకు ఫ్యాక్ట్ చెకింగ్ పై సప్తగిరి అవగాహన కల్పించారు. ఫేక్ న్యూస్ కనిపెట్టడానికి.. వాటి మూలాలు కనుక్కోవడానికి అవసరమైన పలు టూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,డాక్టర్ శంకర్, డాక్టర్ చిరంజీవి,జర్నలిజం మొదటి,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

- ఆదివాసీల సొమ్ము దోచుకుంటే ఉద్యమిస్తాం
- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహామూర్తి

వాజేడు, నవంబర్ 10 (జనంసాక్షి) : ఇసుక బిల్లులు గిరిజన సొసైటీలకు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర తాత్సారం చేస్తోందని ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ప్రభుత్వంపైన మండిపడ్డారు. ఆదివారం వాజేడు మండలం లోని ఇప్పగూడెం గ్రామం లో మండల అధ్యక్షులు మొడెం నాగరాజు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింహా మూర్తి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆదిలాబాద్ జిల్లాల్లో జరుగుతున్న ఇసుక క్వారీల ద్వారా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు లబ్ది పొందుతూందని అన్నారు. కానీ గిరిజన ఇసుక సొసైటీ లకు మాత్రం రావాల్సిన బిల్లులు ఏళ్ళు గడుస్తున్నా ఇవ్వడం లేదన్నారు. 2021 నుండి ఇప్పటివరకు కొన్ని వేల కోట్ల రూపాయలు ఇసుక ద్వారా డీడీ ల రూపంలో ప్రభుత్వానికి సమకూరిందాన్నారు. పెసా చట్టం ద్వారా ఏజెన్సీ లోని లఘు ఖనిజాల నిర్వహణ అధికారం గిరిజనులకు ఉందన్నారు. కానీ ప్రభుత్వాలు గిరిజన ఇసుక సొసైటీ లకు రావాల్సిన వందల కోట్ల రూపాయలను తమ రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నట్లు పేర్కొన్నారు. గిరిజన సొసైటిల స్వయం ఉపాధిని ప్రభుత్వం దెబ్బతిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీలను ఏర్పాటు చేసుకొని ఇసుకను ప్రభుత్వానికి అమ్మే క్రమంలో లేబర్ ఖర్చులు, మెయింటెనెన్స్ ఖర్చులు, ఇతర ఖర్చులన్ని గిరిజన సొసైటిల మీద పడి తెచ్చిన అప్పులకు వడ్డీలు ఎక్కువ అవుతున్నాయని వెంకటాపురం, వాజేడు గిరిజన ఇసుక సొసైటి లు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇసుక క్వారీల వల్ల ఆదివాసీలకు ఇప్పటి వరకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రభుత్వం, రేజింగ్ కాంట్రాక్టర్లు లబ్ది పొందుతున్నారని అన్నారు. రావాల్సిన బిల్లులు ఏళ్ళు గడిసిన రాకపోవడం తో అనేక ఆర్థిక సమస్యలు ఎదురు కుంటున్నట్లు ఆదివాసీలు వాపోతున్నారని తెలిపారు. టిజిఎంటిసి అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని ఆదివాసీలు తమ గోడు వెళ్ళబుచ్చు తూ ఉన్నారని ఆయన అన్నారు. గిరిజన ప్రాంత ఖనిజ సంపదను అప్పనంగా తీసుకెళ్తూ ఆదివాసీల నోట్లో ప్రభుత్వం మట్టి కొడుతోందన్నారు. డిఎంఎఫ్ టి ద్వారా నిధులన్నీ నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాల అభివృద్ధి కి కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇసుక ప్రభావిత ప్రాంతాల్లోనే ఆ నిధుల తో అభివృద్ధి చేయాలని అన్నారు. ఇసుక సొసైటీ లకు ఇచ్చే రేట్లు తక్కువ ఉన్నాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కిబిక్ మీటర్ కు 600 వందల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పనంగా అర్ధ రూపాయి ఆదివాసీల చేతులో పెట్టి కోట్ల రూపాయిలు ప్రభుత్వం దోచుకుంటున్నట్లు విమర్శిచారు. లోప భూయిష్ట విధానాలతో ఆదివాసీలను ఎప్పుడు ఆర్థికంగా నిలబెడతారని నిలదీశారు. ఏళ్ల తరబడి ఉన్న బిల్లులను ప్రభుత్వం తక్షణమే మంజురు చేసి ఆదివాసీలను ఆదుకోవాలని కోరినారు. లేని పక్షంలో ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు మహేష్, గోపినాథ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

బెల్టు షాపులను ఎత్తివేయాలని రోడ్డెక్కిన మహిళలు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) : మద్యం విక్రయాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. కల్తీ చేసి, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ ఖజానాను నింపేందుకు అధికారులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. జిల్లాలో సిండికేట్ మధ్య వ్యాపారం 3 పువ్వులు 30 కాయలుగా విరాజిల్లుతుంది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మద్యం విక్రయాలు ఏరులై పారుతున్నాయి. ప్రతి ఊరికి మంచినీటి నల్ల కనెక్షన్ ఉన్నదో లేదు. కానీ... ఊరిలో 4 నుంచి 10 బెల్ట్ షాపులు కచ్చితంగా ఉన్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 2 శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని 15 మండలాల్లో బెల్ట్ షాపులు లేని పట్టణాలు, గ్రామాలు లేవని నిక్కచ్చితంగ చెప్పవచ్చు. ప్రభుత్వం మద్యం షాపులకు టెండర్లు ఏర్పాటు చేసిన అప్పట్నుంచి ఆసిఫాబాద్ శాసనసభ నియోజకవర్గంలో మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ, బెల్ట్ షాపులకు విచ్చల విడిగా మద్యమను సరఫరా చేస్తున్నారని పలువురు మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్తి చేసిన థర్డ్ క్లాస్ మద్యం సైతం క్వార్టర్ పై రు.20 పైన ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాల్లో ముఖ్యంగా బెల్ట్ షాపులు నిర్వహణ వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గత సెప్టెంబర్ నెల 24వ తేదీన కాగజ్ నగర్ సిర్పూర్ టి ప్రధాన రహదారిపై కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. బెల్ట్ షాప్ ల వల్ల తమ కుటుంబాల్లో కలతలు, కలహాలు ఏర్పడి ఆర్థికంగా చితికి పోతున్నమని వారు అధికారులకు విన్నవించారు. అంతకుముందు కాగజ్ నగర్ మండలంలోని పంచశీల నగర్కు చెందిన మహిళలు కా గజ్ నగర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు బెల్ట్ షాపులను మూసి వేయించాలని వినతి పత్రం అందజేశారు . కానీ అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారులకు ప్రతినెల స్థాయిని బట్టి మామూల్లు అందుతున్నట్లు పలువు పేర్కొంటున్నారు.ఎక్సైజ్, పోలీస్ అధికారులు మాత్రం దేశదారు అక్రమ రవాణా, గుడుంబా విక్రయాలను అదుపు చేసేందుకు మాత్రమే అడపాదడప పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు. జిల్లాలో మద్యం వ్యాపారం వెనక రాజకీయంగా పెద్ద తలకాయలు ఉన్నాయని పలువురు బాహటంగా పేర్కొంటున్నారు. ఎందుకంటే అధికంగా సంపాదించే వ్యాపారంగా మద్యం వ్యాపారాన్ని పేర్కొంటున్నారు. ప్రభుత్వానికి సైతం అధికంగా ఆదాయాన్ని సమకూర్చిపెట్టే శాఖ ఎక్సైజ్ శాఖ మాత్రమేనని బహిరంగంగా పేర్కొంటున్న రహస్యం. జిల్లాలో ముఖ్యంగా యువత మద్యం, పేకాట, సట్టా దురలవాట్లకు బానిసలై ఆర్థికంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా అధికంగా మద్యం సేవించడం వల్ల ప్రమాదాలు సైతం ఎక్కువగా చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా ప్రభుత్వం తమకు ప్రతినెల టార్గెట్లు ఫిక్స్ చేసిందని పేర్కొంటున్నారు. మద్యం విక్రయాలను అధికంగా ప్రోత్సహించాలని తమకు పై అధికారులు ఆదేశాలు ఇచ్చారని వారు సెలవిస్తున్నారు. మరి ఈ అక్రమ మద్యం, కల్తిమధ్యం, అధిక ధరలకు మద్యం విక్రయాలను అరికట్టే వారు .. ఎవరని.. ప్రజలు తమలో తాము మదన పడుతున్నారు.

ఐటిఐ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 10 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్ల నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి కాలనీ లో నూతన ఐటిఐ కాలేజ్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు మాట్లాడుతూ .. ప్రభుత్వం విద్యా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని అన్నారు.పారిశ్రామిక సాంకేతిక విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు . 4,కోట్ల వ్యయం తో నూతన అధునాతన భవనానికి భూమి పూజ చేశామని అన్నారు . కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు పారిశ్రామిక రంగంలో మంచి శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

దండేపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ తో కలిసి మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు . రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ , దండేపల్లి మండల ఎమ్మార్వో సంధ్యారాణి లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

సింగరేణితోనే కార్మికుల బతుకు బండి

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

మేరా!ఆగాజ్ భి తూ హై!అంజామ్ భి తూ హై!(ప్రారంభం నీవే! గమ్యం నీవే) నా నల్ల బంగారు నేల! నా సింగరేణి !నా బొట్టు బొట్టు రక్తం, చెమట అంతా నీకే అంకితం, తుంహి మేరీ మంజిల్! ఔర్ జాన్ హై,అంటూ సింగరేణి కార్మిక కుటుంబాలు తమ బతుకు బండిని లాగుతున్నాయి.మాకు ఎవరీ థింగ్ సింగరేణి!సింగరేణే లేకుంటే మేము ఇక్కడి దాకా వచ్చే వాళ్ళం కాదు, మా పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్ లు,శాస్త్రవేత్తలు, మేధావులు, ఉద్యమకారులు, విప్లవకారులు, ప్రొఫసర్లు, జర్నలిస్టులు, టీచర్లు, సంస్థలో అధికారులు,సంఘంలో ఒక మనుషులుగా, నాయకులు, అయ్యేవారే కాదు, ఎదిగే వారే కాదు,అనే వారు నా లాగా బోలెడు మంది ఉంటారు.

దశాబ్దాలుగా సింగరేణే ఆధారం

దశాబ్దాలుగా ఈ ప్రాంత వాసులకు సింగరేణే ఆధారం!ఈ సింగరేణి కంపెనీని నమ్ముకుని ఉద్యోగం లో ఉన్నప్పుడు అయినా, పదవీ విరమణ చేసినంక, లేదా గని ప్రమాదంలో, బయట ప్రమాదాల్లో, ఇతర అనారోగ్య కారణాల వల్ల మరణించినా, ఆత్మ హత్యలు చేసుకున్నా మొత్తంగా పెండ్లిళ్లు, పబ్బాలు ఏమైనా, చదువులు, ఉద్యోగాలు అన్నీ సింగరేణి ప్రాంతం లోని నల్ల నేల సాక్షిగా, సంస్థ మీద నమ్మకం తో బతుకు తున్న క్రమమే అంటే అతి షయోక్తి కాదు. సారా, మద్యం వ్యతిరేక పోరాటం ఉమ్మడి ఏపీ లో ముందు ప్రారంభం అయింది ఈ నల్ల నెలలోనే! ఇప్పుడు అక్కడ మద్యం ఏరులై పారుతున్నది. డ్రగ్స్, గంజా లాంటి వి ఎక్కడ బడితే అక్కడ విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. మద్యం, డ్రగ్స్ ఎడిక్ట్స్ పెరిగారు. ఏది కంట్రోల్ లో లేవు. కుటుంబాలు ఈ కారణంగా చిన్నభిన్నం అవుతున్నాయి. చాలా మంది రోగాల బారిన పడుతున్నారు.

1989-90 ప్రణాళిక ఏది?

ఉద్యాగాలు లేవు. 1989- 90 లో, సింగరేణి శత వార్షికోత్సవాల సందర్భంగా సంస్థ విడుదల చేసిన ఒక బ్రోచర్ లోని ప్రణాళిక ప్రకారం 60 కొత్త బావులు (బొగ్గు బ్లాక్స్) రావాలి. 45 వేలకు పైగా కొత్త ఉద్యోగాలు రావాల్సి ఉన్నది. ఇదే దశకంలో మాజీ పీఎం పీవీ నర్సింహారావ్ ప్రవేశపెట్టిన నూతన, ఆర్థిక పారిశ్రామిక పాలసీ, గ్లోబలైజెషన్ కారణం గా సింగరేణి ప్రణాళికలు అన్నీ డస్ట్ బీన్ పాలు అయ్యాయి. రెండు సార్లు సింగరేణి బిఐఎఫ్ఆర్ లోనికి వెళ్లి కార్మికుల, అధికారుల, ప్రజాప్రతినిధుల, కార్మిక సంఘాల, రాష్ట్ర ప్రభుత్వం కృషి తో బయట పడింది. కేంద్రం 1100 కోట్లు అప్పు ఇచ్చి 663 కోట్ల వడ్డీ పిండుకున్నది.అప్పు చెల్లింపు మీద కొంతకాలం సడలింపు ఇచ్చింది.సిక్కు మార్క్ పడకుండా సింగరేణిని రక్షించుకున్నారు.

గోల్డెన్ హ్యాండ్ షేక్‌తో 26 వేలమంది బయటకు..

అయితే 1.16 లక్షలున్న కార్మికుల సంఖ్యను 26 సార్లు గోల్డెన్ హ్యాండ్ షేక్ ఇచ్చి, విఆర్ఎస్ ఇచ్చి ఆ సంఖ్యను 65 వేలకు తగ్గించారు.రిటైర్మెంట్లు పెరిగాయి.గనుల మూత ఇలా ఆ కార్మికుల సంఖ్య 2024 వచ్చే సరికి 42 వేలు అయ్యింది.మాజీ సీఎం కెసిఆర్ వచ్చినాక రెండు ఏండ్లు మిగులు సర్వీస్ ఉన్న కార్మికులు, అనారోగ్యం తో దరఖాస్తు చేసుకుంటే ఇన్వాలిడేట్ చేసి, అతని స్థానంలో కొడుకు, బిడ్డ, లేదా అల్లుడు కు ఉద్యోగాలు ఇస్తుండడం వల్ల, ఆ మాత్రం కార్మికులు మిగిలారు. 1990 లో 17.6 మిలయన్ టన్నులు మాత్రమే ఉన్న ఉత్పత్తి, సగం కార్మికులు తగ్గినప్పటికి 70 మిలయన్స్ కు పెరిగింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లకు ఏటా 6 వేలకోట్లకు పైగా వివిధ పన్నులు, రాయల్టీ,డివిడెంట్ల పేరిట చెల్లించడం జరుగుతుంది. దాదాపు పాతికేండ్ల నుంచి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ నుంచి ఒక్క పైసా కేటాయింపు లేదు. సంక్షేమం, వాటా బోనస్, ఏది చేసిన, చెల్లించినా, నూతన ప్రాజెక్టులు ప్రారంభించినా అది సింగరేణి తన స్వంతంగా, అప్పు చేసి పెట్టాల్సిందే! సంస్థకు ప్రభుత్వం నుంచి రావాల్సిన, బొగ్గు,విద్యుత్ సరఫరా బకాయిలు 30,000 కోట్లు ఉన్నాయి. ఇది టూకిగా సంస్థ పరిస్థితి ఉన్నది. సింగరేణి ప్రస్తుత సీఎండీ ఎన్. బలరాం నాయకత్వం లో మంచి లాభాల్లో ఉంది.

డిఎంఎఫ్టి నిధులు సింగరేణివే..

సింగరేణి ప్రాంత అసెంబ్లీ నియోజకవర్గం లలో అభివృద్ధి కీ కూడ డిఎంఎఫ్టి నిధుల కింద సంస్థ వేల కోట్లు ఎప్పటికప్పుడు కేటాయించడం విశేషం!సింగరేణి కార్మికులు ప్రస్తుతం ఇన్వాలిడేషన్ ద్వారా వారి పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగం పెట్టిస్తున్నారు. ఇన్వాలిడేషన్ వద్ద లక్షలు గుమ్మరించే పరిస్థితి ఉంది. కొంత సీఎండీ బలరాం కంట్రోల్ చేసినా ఇంకా మిగిలే ఉంది. డబ్బులు పెట్టలేక, పక్షపాతంకు గురి అయినా ఇన్వాలిడేషన్ కాని కార్మికులు కొందరు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ఇటీవల గురిజాల మొగిలి అనే కార్మికుడు రైలు కింద పడ్డాడు. ఇది ప్రమాదం అనికూడా అంటున్నారు. ఇలాంటి సంఘటనలు సింగరేణిలో 16 వరకు జరిగాయి. రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. అప్పుల పాలయి, వాటిని తీర్చలేక ఖర్మ అనుకునే వారు ఉన్నారు. అయితే కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఎందుకంటే సింగరేణి కార్మికుడు, సంస్థను నమ్ముకుని బతుకుతాడు! ఖర్మ సిద్ధాంతం నమ్మడు!ఎన్నో పోరాటాలు, ఉద్యమాలలో ఉంటాడు. అలాంటి కార్మికుడి ఆత్మహత్యకు ఎవరు భాద్యులు? ఆ పరిస్థితి కీ కారణం ఎవరు? కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దు! అందుకోసం సంస్థ కౌన్సిలింగ్ సెంటర్స్ పెట్టాలి. సంస్థ భవిష్యత్తు, ముఖ్యంగా కార్మిక కుటుంబాల లో సంతోషం కోసం, వారి పిల్లల స్కిల్ డవలప్మెంట్ కోసం కృషి చేస్తూ నిరంతరం కొత్త కార్యక్రమాలను చేపట్టడమే కాదు, వాటి అమలు కోసం కృషి చేస్తున్న సీఎండీ బలరాం విషయం మీద ఆలోచించాలి.

అన్యాయంకు వ్యతిరేకంగా పోరాడి, పోరాడి!

అన్యాయంకు వ్యతిరేకంగా తను సర్వీస్‌లో ఉన్నంత కాలం పోరాడిన కార్మికుడు, తన చివరి, ముగింపు సర్వీస్ దశలు, తన వారసుడికి, లేదా వారసురాలికి తాను ఇన్వాలిడేట్ అయి ఉద్యోగం పెట్టించే సమయం వచ్చేసరికి, అన్ఫిట్ అవుతానని నమ్మకం లేక నిస్సహాయుడు కావడం, ధైర్యం కోల్పోవడం ఆందోళనకరం, అన్ఫిట్ కాని పక్షం లో ఎలాగూ సర్వీస్‌లో ఉన్నప్పుడు, మిగులు సర్వీస్ తో నిమిత్తం లేకుండా మరణిస్తే, డిపెండెంట్ కు నిబంధనల ప్రకారం ఉద్యోగం ఇస్తారు, కాబట్టి, తాము పోయినా పర్వాలేదు, తమ వారసుడికి ఉద్యోగం వస్తుంది. అది చాలు, అని కార్మికులు భావించడానికి కారకులు ఎవరు? అందుకే మేరా ఆగాజ్ భి తూ హై! మేర అంజామ్ భి తూ హై! నా సింగరేణి నా భాద్యత తీసుకో! అంటోంది కార్మికుడి జీవితం! బొగ్గు గని కార్మికుడిని ఆత్మ హత్యల ఆలోచన నుంచి కాపాడాలి! సంస్థ ఒక మానవీయ కోణంలో విషయాన్ని సీరియస్ గా తీసుకుని ఆలోచించాలి! పుట్టెడు బండ కిందకు పోయి, ఈ దేశంకు విద్యుత్ అనే వెలుగు ఉత్పత్తికి కారణం అవుతున్న రాక్షసి బొగ్గును వెలికి తీస్తున్న కార్మికుడి ని కాపాడాలి!కార్మికుడి, కార్మికురాలి, ఉద్యోగుల నిజ జీవితం లోని కష్టాలను పంచుకోవాలి!ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన చెమట చుక్కగా నా విజ్ఞప్తి!బొగ్గు గని కార్మికుల జీవితంల తో ముడిపడిన ఒక మనిషిగా సీఎండీ బలరాం కు, సింగరేణి ఇంచార్జి మంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక విజ్ఞప్తి.

దేశానికి అణుబాంబులాంటి (విద్యా)ఆయుధాన్నిచ్చిన మేధావి మౌలానా

"ప్రపంచంలో అణుబాంబులాంటి శక్తివంతమైన ఆయుధం ఏదైనా ఉందంటే అది కేవలం విద్య మాత్రమే.! ప్రపంచ దేశాలను జయించాలన్నా, చంద్రుని పైకి ఎగరాలన్నా, ఆర్థిక సంక్షోభం నుండి బయటపడాలన్నా, దేశ జి.డి.పి పెరగాలన్నా, నిరుద్యోగం తగ్గాలన్నా, నిరక్షరాస్యత తగ్గి అక్షరాస్యత పెరగాలన్నా, దేశ అభివృద్ధి, కుటుంబ సంక్షేమం, జ్ఞాన సముపార్జన, మానవ సంబంధాలు, వినయం వివేకం, గౌరవ మర్యాదలు, శాంతి నిర్మాణం, తదితరాలన్నీటికీ మూలం విద్య మాత్రమే, విద్య అనే పునాదుల మీదనే ఇవన్నీ నిలబడ గలవు, విద్య అనే అక్షర ఆయుధంతో ఇవన్నీ సాధించగలం, ఒక మనిషి సంపూర్ణ పరిపక్వత్వం, మూర్తిమత్వం గల వాడు కావడానికి కావల్సింది మొట్ట మొదటిది అత్యంత శక్తివంతమైనది కేవలం విద్య మాత్రమే"

విద్యా అభివృద్ధి కోసం, దేశ హితం కోసం, యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి అహర్నిషలు కృషి చేసి, భారత దేశాన్ని విద్యావంతుల దేశంగా మార్చడానికి ఎన్నో ప్రముఖ విద్యాలయాలు నెలకొల్పిన భారత విద్యా వ్యవస్థ సృష్టికర్త, విద్యా వైతాలికుడు, మేధోసంపన్నుడు, భారత రత్న, స్వాతంత్ర ఉద్యమ సమరయోధుడు, దేశ ప్రథమ విద్యామంత్రి మౌలాన అబుల్ కలాం అజాద్ గారి జన్మదినమే - జాతీయ విద్యా దినంగా జరుపుకుంటున్న దేశ, రాష్ట్ర విద్యావంతులకు విద్యా దినోత్సవ శుభాకాంక్షలతో..

మౌలానా ఆజాద్ గారు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలకపాత్ర పోషించారు, గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి తోడుగా నిలిచారు,1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించారు, 1923లో ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించారు, దేశ స్వాతంత్రం కోసం తన విద్యా జ్ఞానంతో పోరాడిన మహనీయుడు.

ఆజాద్ సంస్కరణలు నేటికీ ఆదర్శం

11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా దేశంలో విద్యా సంస్కరణలకు విశిష్టమైన కృషిచేసారు, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సంగీతం, సాహిత్య వికాసం కోసం తోడ్పడ్డారు, ప్రాథమిక, ఉన్నత విద్యక కోసం 1948 లో, సెకండరీ విద్య కోసం 1952లో ప్రత్యేక కమిషన్‌లు ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనదే, బాలిక మరియు గ్రామీణ విద్య కోసం ఎంతో కృషి చేసారు, వయోజన విద్య, సార్వత్రిక ప్రాథమిక విద్య, ఆయన కృషి వలన అనేక విద్యాలయాలు నిర్మించారు, ఈరోజు యూనివర్సిటీలకు మూలమైన యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (UGC)స్థాపించిన ఘనత ఆయనదే, ఈరోజు సాంకేతిక, ఇంజనీరింగ్ విద్య కోసం IITలలో ప్రవేశం కోసం విద్యార్థులు పరితపించిపోతారు, దేశంలో ప్రప్రథమంగా ఖరగ్ పూర్ లో ఐ.ఐ.టి నిర్మించి సాంకేతిక విద్యకు బీజం పోశారు, ICCR, AICTU, CINR వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ప్రారంభించారు, ఢిల్లీ లో సెంట్రల్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషన్, సాహిత్య అకాడమి,స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ & ప్లానింగ్ లను స్థాపించిన మొదటి వ్యక్తి అబుల్ కలాం, ఆ గొప్ప విద్యా వేత్తగా, రాజనీతిజ్ఞుడు, మేధో సంపన్నుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు, దేశాభివృద్ధి కోసం దూరదృష్టి గల విద్యా వంతునిగా ఆయన చేసిన సేవలు మరువలేనిది, కవి, రచయిత తత్వవేత్త, రాజకీయవేత్త, విద్యా వ్యవస్థ నిర్మాతగా, భారతీయ సంస్కృతికి నిపుణుడిగా కీర్తిని పొందారు, సైన్స్, సాంకేతిక రంగానికి ఎనలేని కృషి చేసిన గొప్ప మేధావి, అంతే కాకుండా ఆయన నాణ్యమైన విద్యతో పాటు దేశ సమైక్యత కోసం, సోదరభావం, సౌభ్రాతృత్వం కోసం, మత సామరస్యం కోసం ఎప్పుడూ పరితపిస్తుండే వారు.

చదువు అంగడి సరుకేనా.!

నేడు ప్రైమరి పాఠశాల చదువుల ఫీజులు వేలల్లో ఉన్న రోజులివి, ఇంటర్, డిగ్రీలు, మెడికల్ సీటు, ఇంజనీరింగ్ సీట్లు డబ్బుంటేనే కొనకల్గుతున్నారు, పేద విద్యార్థులు విద్యా దోపిడికి గురవుతున్నారు, ప్రభుత్వాలు, అధికారులు నూతన విధానాల రూపకల్పన, నూతన ప్రణాళికలు, విద్య అభివృద్ధికోసం నేటి కాలానికి అనుగుణంగా మార్చడంలో కొంతమేరకు విఫలమైనట్లు నేటి విద్యావేత్తలు, మేధావులు విద్యా సంబందిత విషయాలపై అనేక విమర్శలు నేటికీ చూస్తూనే ఉన్నాం, విద్య కోసం లక్షలు కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ చాలా మంది పిల్లలు నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు, కొందరికి సరైన మరియు నాణ్యమైన విద్య అందకుండా మద్యలోనే మానేస్తున్నారు, ధనవంతులకో విద్య, పేదలకో విద్య మాదిరిగా మారిపోయింది, నేడు చదువు అంగడి సరుకుగా మారిపోయింది, డబ్బుంటే కొనొక్కోవాలి లేదంటే మానెయ్యాలి అనే చందంగా తయారైంది విద్యా వ్యవస్థ.! విద్యా సంబందిత ప్రవేశాల్లో కూడా జ్ఞానానికి ప్రధాన్యత ఇవ్వకుండా కుల మత రిజర్వేషన్లు ఉండడంతో ఎంతో మంది చురుకైన మేధోశక్తి గల విద్యార్థులు ఉన్నత ప్రవేశాలకు దూరమవుతున్నారు, ప్రభుత్వ విద్యాలయాలకు నిధులు లేక, సరైన మౌళిక సదుపాయాలు లేక అనేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు మూతపడే పరిస్థితులు నెలకొంటున్నాయి, సరైన ఉపాధ్యాయుల, అధ్యాపకుల నియామకాలు లేక తాత్కాలికంగా నియమించడంతో పాటు వారికి సరైన జీతాలు లేక పోవడంతో విద్య వ్యవస్థ మరింత కుదేలవుతున్నట్లు కనిపిస్తుంది,.! 70 ఏండ్ల క్రితం ఆనాడు విద్యా వేత్త మౌలాన అబుల్ కలాం అజాద్ నిర్మించిన విద్యా సంస్కరణలకు అణుగుణంగా వారి అడుగుజాడల్లో నడిచే విద్యా వేత్తలు నేడు మన విద్యా వ్యవస్థకు అత్యంత ఆవశ్యకం, మౌలాన అజాద్ లాంటి ఆలోచనపరులు, మేధావులు మన విద్య వ్యవస్థను చక్కదిద్దడానికి పుట్టుకు రావాలని ఆశిద్దాం.!

సయ్యద్ జబీ
తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ అధ్యాపక సంఘ
రాష్ట్ర అధ్యక్షులు, 9949303079

మాటే మనోధర్పణం

మాట కీ లాంటిది
కీ తో లాక్
తీయొచ్చుజి
మంచి
మాటలతోజి
ఇతరుల
హృదయాలను
గెలువ వచ్చు

మాటతో
మనస్సులోని
మబ్బులనుజి
తొలగించ వచ్చు

మాట తో మౌనాన్ని
చేదించ వచ్చు
మాట తో
ఇతరుల నోరు
మూయించవచ్చు

మాటతో ఒత్తిడిని
తుంచవచ్చు
మాటతో ఓదార్పు
మాటతో
మమకారాన్ని
పెంచవచ్చు

మంచి మాట
మానవత్వానికి బాట

మాటే మంత్రము
మాటే రణతంత్రం
మాటేనీ దైర్యం

మాటే నీఆయుధం
మాటే నీమనోదర్పణం
మాటేనీవ్యక్తిత్వాన్నిజి
పరిళింప చేస్తుంది

మాటే నీగుర్తింపు
మంచి మాటల
మల్లెలతోజి
ఆత్మీయ
అనురాగాల
అభిమానాల
దండను

అల్లవచ్చు

ఆర్ద్రత
అనుబంధాలను
అలంక రిద్దాం
అనురాగాల
అభిమానాల
నైవేద్యం తో
స్నేహ దీపాన్ని
వెలిగిద్దాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ పోరం
9440245771 హైదరాబాద్

అక్షరాస్యతలో.. దేశం ఎక్కడ ఉంది..?

విద్యాభివృద్ధితోనే ఏ దేశమైనా సమగ్రాభివృద్ధి చెందుతునేది అక్షర సత్యం. అభివృద్ధి చెందిన దేశాలను పరిశీలిస్తే ఇది ముమ్మాటికీ నిజమనిపిస్తుంది. విద్యకుగల ప్రాధాన్యతను గుర్తించిన ప్రపంచంలోని దేశాలన్నీ తమ దేశాలలో విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. దేశప్రజలంతా విద్యావంతులు కావాలనే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక మన భారతదేశం విషయానికొస్తే నవంబరు 11న(నేడు) జాతీయ విద్యాదినోత్సవం జరుపుకుంటారు.

భారతదేశం అక్షరాస్యత విషయంలో ఘనమైన చరిత్రను కలిగివుంది. ప్రపంచంలోనే ఎంతో పేరొందిన నలంద, తక్షశిల, విక్రమశిల లాంటి పురాతన విశ్వవిద్యాలయాలు ఇందుకు ఉదాహరణగా నిలిచాయి. చాణక్య, కాళిదాసు, రవీంద్రనాథ్ ఠాగూర్, రామానుజన్, అమర్త్య సేన్ తదితర పండితులు, రచయితలు, కవులు, ఆలోచనాపరులను భారతదేశం ప్రపంచానికి అందించింది.

స్వతంత్ర భారతదేశ మొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 న దేశంలో జాతీయ విద్యా దినోత్సవం జరుపుకుంటారు. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2008 నుంచి జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తోంది. నవంబరు 11న దేశంలోని విద్యా సంస్థలు సెమినార్లు నిర్వహించడంతో పాటు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తాయి. అక్షరాస్యత ప్రాముఖ్యత అందరికీ తెలిసేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తాయి. స్వతంత్ర భారతావనిలో విద్యావ్యవస్థకు పునాదులు పడటం మొదలుకొని, ఈ రంగంలో నేడున్న స్థితిగతులు.. ఇందుకు నాటి విద్యాశాఖ మంత్రి ఆజాద్ అందించిన సహకారాన్ని ఈ రోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



భారతదేశంలో అక్షరాస్యత వాస్తవాలు

ప్రపంచంలోని 135 దేశాలలో మహిళల అక్షరాస్యత రేటులో భారతదేశం 123వ స్థానంలో ఉంది.

దేశంలో 60 లక్షల మంది పిల్లలు బడి బయట అంటే చదవుకు దూరంగా ఉన్నారు. దేశంలో ప్రతి 50 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు.

దేశంలో వయోజన అక్షరాస్యత రేటు 63%.

ప్రపంచంలో అత్యధికంగా 287 మిలియన్ల (ఒక మిలియన్ అంటే 10 లక్షలు) నిరక్షరాస్యులైన వయోజనులకు నిలయంగా భారతదేశం ఉంది

భారతదేశంలో బడి బయట ఉన్న పిల్లల్లో 47.78% మంది బాలికలే కావడం విశేషం.

1950లలో 10 మంది భారతీయుల్లో కేవలం ఇద్దరు మాత్రమే అక్షరాస్యులు.

2022నాటి విద్యా గణాంకాలు దేశంలో విద్యాభివృద్ధికి సూచికగా నిలిచాయి. 2018లో దేశంలో అక్షరాస్యత రేటు 74.4%కి చేరింది. దీనిని చూస్తే దేశంలో అక్షరాస్యుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలుస్తుంది.

బాలికలే కావడం విశేషం

1950లలో 10 మంది భారతీయుల్లో కేవలం ఇద్దరు మాత్రమే అక్షరాస్యులు. 2022నాటి విద్యా గణాంకాలు దేశంలో విద్యాభివృద్ధికి సూచికగా నిలిచాయి. 2018లో దేశంలో అక్షరాస్యత రేటు 74.4%కి చేరింది. దీనిని చూస్తే దేశంలో అక్షరాస్యుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలుస్తుంది.

దేశంలో అక్షరాస్యత రేటు లింగం, ప్రాంతం, సామాజిక పరిస్థితులను అనుసరించి మారుతుంటుంది. 2018 నాటికి పురుషుల అక్షరాస్యత రేటు 82.4శాతం, స్త్రీల అక్షరాస్యత రేటు 65.8శాతం. అక్షరాస్యత రేటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో విభిన్నంగా కనిపిస్తుంది. కేరళలో అక్షరాస్యత రేటు 96.2 శాతం. ఇది దేశంలోనే అత్యధికం. ఆంధ్రప్రదేశ్లో అత్యల్ప అక్షరాస్యత రేటు నమోదయ్యింది. ఇది 66.4శాతంగా ఉంది. ప్రభుత్వ విధానాలు, సామాజిక ఉద్యమాలు, ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతి తదితరాలతో దేశంలో అక్షరాస్యత రేటు పెరుగుతూ వస్తోంది. దేశంలో అక్షరాస్యత శాతం పెరిగేందుకు దోహదపడిన ప్రభుత్వ కార్యక్రమాలిలా ఉన్నాయి.

జాతీయ అక్షరాస్యత మిషన్:

ఇది 1988లో ప్రారంభమయ్యింది. ఇది వయోజనులకు ప్రాథమిక విద్యను అందించడం, జీవన నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా వారిలో నిరక్షరాస్యతను నిర్మూలించడం లక్ష్యంగా పనిచేస్తోంది.

సర్వశిక్షా అభియాన్:

2001లో ప్రారంభమయ్యింది. ఇది 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ సార్వత్రిక ప్రాథమిక విద్యను అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

విద్యా హక్కు చట్టం:

దీనిని 2009లో రూపొందించారు. ఇది 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి విద్యను ప్రాథమిక హక్కుగా పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత, నిర్బంధ విద్యను తప్పనిసరి చేశారు.

రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్:

2009లో ప్రారంభమయ్యింది. ఇది 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరికీ మాధ్యమిక విద్యను అందించడంతో పాటు విద్యా నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్:

2015లో ఇది ప్రారంభమయ్యింది. ఇంటర్నెట్ ద్వారా దేశ పౌరులలో డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ విద్యావిధానం ప్రారంభమయ్యింది.

అక్షరాస్యతాభివృద్ధికి ఎదురవుతున్న సవాళ్లు

దేశఅక్షరాస్యతలో లింగ అంతరం కనిపిస్తోంది. ఇది బాలికలు, మహిళలు విద్య, సాధికారతను పొందకుండా అడ్డుపడుతోంది. ఈ అంతరానికి పలు సామాజిక నమ్మకాలు, ఆచారాలు కారణంగా నిలుస్తున్నాయి. అక్షరాస్యతలో ప్రాంతీయ అసమానత.. ఇది వివిధ రాష్ట్రాలు- ప్రాంతాల మధ్య వనరులు, అవకాశాల అసమాన పంపిణీని ప్రతిబింబిస్తుంది. భవిష్యత్లో ఈ సవాళ్లు అధిగమించి భారత్ అక్షరాస్యత విషయంలో మరింత ముందుకు సాగుతుందని ఆశిద్దాం!

భారతదేశం అక్షరాస్యత విషయంలో ఘనమైన చరిత్రను కలిగివుంది. ప్రపంచంలోనే ఎంతో పేరొందిన నలంద, తక్షశిల, విక్రమశిల లాంటి పురాతన విశ్వవిద్యాలయాలు ఇందుకు ఉదాహరణగా నిలిచాయి. చాణక్య, కాళిదాసు, రవీంద్రనాథ్ ఠాగూర్, రామానుజన్, అమర్త్య సేన్ తదితర పండితులు, రచయితలు, కవులు, ఆలోచనాపరులను భారతదేశం ప్రపంచానికి అందించింది.

ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్
ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్, రేకుర్తి కరీంనగర్, అధ్యక్షులు
మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు ఉమ్మడి కరీంనగర్ జిల్లా

డబల్ ఓట్లు ఉంటే తనిఖీ చేసి తొలగించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో నవంబర్10(జనంసాక్షి)

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో డబల్ ఓట్లు ఉంటే తనిఖీ చేసి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని పోలింగ్ బూత్ ను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం-7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం-8 ద్వారా చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు

చేసుకోవచని, ఇందుకోసం బీఎల్ఓ లు ఇపుడు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు.

ఇంటింటి సర్వే సమగ్రంగా చేయాలి

సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని బండారు నగర్‌లో ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, బీఎల్ఓలు, ఎన్యుమరేటర్లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

నిర్లక్ష్యానికి తావు లేకుండా సర్వేలో అన్ని వివరాలు సేకరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో/నర్సాపూర్, నవంబర్ 10 (జనంసాక్షి):

ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఆయనక్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రథమంగా

చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్య పరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే సాయంత్రం ఐదు గంటలకు గూగుల్ షీట్‌లో అప్లోడ్ ప్రారంభించాలని.. సాయంత్రం 6 గంటలకు పూర్తి సమాచారం జిల్లా కేంద్రానికి అందాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేలో ప్రభుత్వానికి చుక్కెదురు

- ఆరు గ్యారెంటీలపై అడుగడుగునా నిలదీస్తున్న ప్రజలు
- కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి

మహేశ్వరం, నవంబర్ 10 (జనం సాక్షి)

సమగ్ర సర్వేలో ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలపై అధికారులను ప్రజలు అడుగడుగున నిలదీస్తున్నారని కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ తిరుమల హిల్స్ కాలనీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రెండవ రోజు జరిగిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి విచ్చేసి ప్రతి ఇంటి నుండి నివాసితుల సమగ్ర కుటుంబ సమాచార సేకరణ నిమిత్తం కాలనీ కి వెళ్లి పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, పాలెం నరేందర్ గౌడ్, సానిటరీ సుప్రవేధర్ ప్రవీణ్ ఎన్యూమరెటర్ సరోజా. నాగేశ్వరరావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.. కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లపై అడుగడుగునా సర్వేకు వెళ్లిన ఎన్యుమారేటర్లను నిలదీస్తున్న మహిళలు..ఏడాదిలో మాకు ఏమి ఇచ్చాడు అంటూ నోటితో చెప్పలేని బూతులు రేవంత్ సార్ని లేడీస్ తిడుతున్నారు అంటూ సిబ్బంది ఆవేదన..ఎక్కడికి వెళ్లినా ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి మళ్లీ ఎందుకు వచ్చారు అంటూ ప్రశ్నిస్తున్నారని బాధ వెలగట్టిన సర్వే సిబ్బంది. సర్వేకు మేము సహకరించం మమ్మల్ని ఏమీ అడగవద్దు అంటున్నారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు చెప్పింది రాసుకోవాలని ప్రజలను ఇబ్బందిలకు గురిచేయొద్దని ఎనిమినేటర్లకు కార్పొరేటర్ తెలియ చేయడం జరిగింది. ప్రజలనీ అయోమయానికి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వాన్ని దయబట్టారు.

ఇదేమి వెట్టి చాకిరీ..!

- జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కోసం గేట్లకు గోడకు రంగులు వేస్తున్న విద్యార్థులు
- విద్యార్థులకు పని చెప్పి చెట్ల కింద విశ్రాంతి తీసుకుంటున్న గురుకులం సిబ్బంది

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 10 (జనం సాక్షి):

పెన్ను పేపర్ పట్టుకుని క్లాస్ గదిలో పాఠాలు నేర్చుకోవలసిన విద్యార్థులు గోడలకు గేట్లకు రంగులు వేస్తున్నారు. వేలాది రూపాయలు వేతనం పొందేవారు రాజాల చెట్ల కింద కూర్చొని విశ్రాంతి తీసుకుంటూ టీ కప్పులతో కబుర్లు చెప్పుకుంటున్నారు. విద్యార్థులు మాత్రం జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా వెట్టి చాకిరి చేస్తున్నారు. ఈ వ్యవహారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల శివారెడ్డిపేటలో వెలుగులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్2024-25 సంవత్సరానికి క్రీడాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీ శివ రెడ్డి పేట ప్రాంగణంలో క్రీడలు జరుగుతున్నాయి. దాదాపు 1000 మంది గురుకులం విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా శివ రెడ్డి పేట గురుకులం కాలేజీని అందంగా తీర్చిదిద్దుతున్నారు. కాలేజీ ప్రాంగణంలో అందమైన క్రీడ మైదానం. క్రీడాల కోర్టులను ఏర్పాటు చేశారు. సోమవారం నాడు జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలు ప్రారంభం కానున్న సందర్భంగా గేట్లకు ప్రహరీ గోడలకు రంగులు వేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ గురుకులంలో చదువుతున్న పాఠశాల స్థాయి విద్యార్థులచే ప్రహరీ గోడలకు గేట్లకు రంగులు వేయిస్తున్నారు. గురుకులం పాఠశాల గదిలో పాటలు నేర్చుకోవలసిన విద్యార్థులు రంగుల బకెట్లు చేత పట్టుకొని బ్రుష్ లతో గోడలకు గేట్లకు రంగులు వేస్తున్నారు. గురుకులం కాలేజీలో క్రీడలు ఉన్నందున బయట నుంచి వచ్చే ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రాంగణమంతా అందంగా కనిపించడానికి గురుకులం యాజమాన్యం పాఠశాల విద్యార్థులచే వెట్టిచాకిరి చేయిస్తూ రంగులు వేయిస్తున్నారు. అంతేకాకుండా వివిధ గురుకులాల నుంచి వచ్చే విద్యార్థుల మంచినీటి వసతి కోసం పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛమైన నీటిని డ్రమ్ముల్లో నింపి కాలేజీ విద్యార్థులకు అందించే విధంగా కాలేజీ సిబ్బంది విద్యార్థులతో పని చేయించుకుంటున్నారు. ప్రతి నెల వేలాది రూపాయలు వేతనం పొందే గురుకులం సిబ్బంది చేతిలో సెల్ ఫోన్ పట్టుకొని చెవుల్లో ఇయర్ ఫోన్ ఫోన్లు పెట్టుకొని చెట్ల కింద కాలక్షేపం చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. మరికొందరు హ్యాపీగా టీ తాగుతూ రంగులు అక్కడ వేయండి ఇక్కడ వేయండి అది కరెక్ట్‌గా రాలేదు మళ్లీ వేయండి అంటూ విద్యార్థులకు ఉచిత సలహాలు ఇస్తున్నారు. జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ క్రీడల కోసం ప్రభుత్వం ఎంతో కొంత నిధులను విడుదల చేస్తుంది. క్రీడల్లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థుల కోసం మెనూ

ప్రకారం భోజనాలను ఏర్పాటు చేస్తున్నారు. కానీ కార్మికులచే చేయించవలసిన పనులను విద్యార్థులచే చేయించడం గమనార్హం.. బడిలో పిల్లలు ఉండాలి. బడి బయట పిల్లలు ఉండకూడదు. పిల్లలచే వెట్టి చాకిరి చేయించకూడదు. అంటూ బడి బాటలో నినాదాలు ఇచ్చిన ఉపాధ్యాయులకు అధ్యాపకులకు పిల్లలచే రంగులు వేయించకూడదని విషయం తెలియకపోవడం కోస మెరుపు..

ప్రజల నుండి వచ్చే కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమాపక

తాండూరు నవంబర్ 10(జనంసాక్షి)

ప్రజల నుండి వచ్చే కేసులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమాపక అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో అడిషనల్ కోర్టు భవనము మరియు బార్ అసోసియేషన్ రూమ్ ను ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక కన్వీన్షన్ ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై జ్యోతి ప్రజల్వన గావించారు. కృష్ణవేణి కాన్వెస్ట్ స్కూల్ విద్యార్థులచే స్వాగత నృత్య ప్రదర్శన గావించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం, సమన్యాయం అందించాలని, అడ్వాకెట్‌లు ఓపిక, సహనంతో ఉండి వృత్తికి గౌరవం తేవాలని అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జడ్జిని అప్పోయింట్మెంట్ చేయాలనీ, భావిత రాలకు విశాలంగా ఉండేందుకు ఇంకా కొంత భూమి ఇప్పించవల సిందిగా కోరగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. తన అనుభవంలో జరిగిన ఒక సంఘటనను గుర్తు చేస్తూ ఒక కేసు పరిష్కార విషయంలో చాలా సార్లు వాయిదాలు వేయడం వలన వారు వృధా వ్యయంలో వచ్చారని, అలాకాకుండా వచ్చినటు వంటి కేసులను వాయి దాలు వేయకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా జడ్జి డాక్టర్. సున్నం శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి చంద్ర కిషోర్, సెక్రటరీ లీగల్ సర్వీస్ అథారిటీ సీతల్, శ్రీమతి శివలీల జూనియర్ సివిల్ జడ్జి తాండూర్, బార్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చర్చిల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి నవంబర్ 10 (జనంసాక్షి)

చర్చిల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గం పరిధిలోని చర్చిల అభివృద్ధి తన సంపూర్ణ సహకార అందిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ చర్చిలో ఆదివారం జరిగిన హార్వెస్ట్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రతి ఒక్కరూ దేవుని యందు భక్తితో ఉండాలని కోరారు. తమ కుటుంబాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరుంధతి ఆసుపత్రి ఉచిత సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, పాస్టర్ బక్క ఏలియా, యేసు రత్నం, ప్రదీప్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాలివాహనులు (కుమ్మరులు)మట్టిలో మాణిక్యాలు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ నవంబర్ 10 (జనం సాక్షి)

మట్టికి ప్రాణం పోసే శాలివాహనులు మట్టిలో మాణిక్యాల అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గం పరిధిలోని చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలో కుమ్మర (శాలివాహనులు) నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాలివాహన వంశానికి చెందిన కుమ్మర కులస్తులు పనితనంలోనే కాదు తమ పరాక్రభరణి చాటడంలో సైతం ఎంతో నైపుణ్యాన్ని కనపరిచారని ఆయన కొనియాడారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వివేకానంద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగదిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కుమ్మర సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్, ఉపాధ్యక్షులు ఆర్ వీరేశం, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కుమ్మర సంఘం నాయకులు రాజవరపు శివన్నారాయణ, భావనపల్లి నాగేశ్వరరావు, రాపోలు సత్యనారాయణ, రాజవరపు శివప్రసాద్, కాశయ్య, పి రాజు, రాధాకృష్ణ, కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే ఆగమాగం

- తలకిందులుగా ఇంటింటి సర్వే
- ఒక ఇంటి స్టిక్కర్ మరో ఇంటికి
- తూతూ మంత్రంగా సర్వే
- కుటుంబ వివరాలతో సంబంధం లే
- అవగాహన లేని సిబ్బందికి పని అప్పగించిన అధికారులు



సంగారెడ్డిప్రతినిధి, సంగారెడ్డి నవంబర్ 10(జనంసాక్షి):

దేశానికి రోల్‌మాడల్‌గా తెలంగాణలో ఇంటింటి సర్వే చేపడుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు చెప్తుంటే.. మరోవైపు సర్వే లో తప్పులు దోర్లుతున్నాయి. సమగ్రంగా విచారణ చేయాల్సిన అధికారులు తూతూ మంత్రంగా సర్వేను నిర్వహిస్తున్నారు. ఏ కుటుంబానిదో తెలియకుండా ఎడపెడ వివరాలు రాసేస్తున్నారు. పైగా ఒకరి ఇంటికి అతికించాల్సిన స్టిక్కర్‌ను మరో ఇంటికి అతికించడం గమనార్హం.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆగమాగం

ఓ కుటుంబానికి సబంధించిన వివరాలను రెండు పార్టులుగా సేకరించాల్సి ఉంటుంది. దీనికి మొత్తం 75 ప్రశ్నలకు సమాధానాలు సేకరిస్తారు. 56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-1, పార్ట్-2 కింద ఎనిమిది పేజీల్లో ఎన్యుమరేటర్ సమాచారం పూరిస్తారు. ఇందులో పార్ట్-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరిస్తారు. పార్ట్-బి కింద కుటుంబ వివరాలను సేకరిస్తారు. ఇందులో 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు మిగిలినవి అనుబంధ ప్రశ్నలకు సమాధానాలను రాబట్టనున్నారు. కుటుంబసభ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృభాష, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, విద్య, ఉద్యోగం, వృత్తి, ఆదాయం, ఇల్లు, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న బ్యాంకు లోన్ల గురించి ఇన్ఫర్మేషన్ అడుగుతారు. అప్పులు ఎందుకు తీసుకున్నారు. ఎక్కడ నుంచి రుణం పొందారు. ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో పాల్గొంటే ఆ వివరాలు సైతం తీసుకుంటారు. కానీ సంగారెడ్డిలో మాత్రం దీనికి విరుద్ధంగా కొనసాగుతుంది. సర్వే అంత ఆగమాగం చేస్తున్నారు. వివరాలను సరిగా తెలుసుకోకపోవడం ఒకరి వివరాలు మరోకరి దాంట్లో నమోదు చేయడంతో ప్రజలు దీనిపై అయోమయానికి గురవుతున్నారు. తప్పుడు సమాచారం రాసుకుంటున్నారనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతుంది.

సర్వే కోసం అంత రెడీ చేసుకున్న జనాలు

సర్వేకు వచ్చిన సమయంలో కుటుంబ సభ్యులు ఆధార్ కార్డులు, రైతులతే అదనంగా ధరణి పాస్ పుస్తకాలు దగ్గర పెట్టుకుంటున్నారు. విద్యుత్ కనెక్షన్ వంటి వివరాలు, పాన్ కార్డు వివరాలు కూడా తెలిపి ఎన్యుమరేటర్లకు సహకరిస్తున్నారు. కానీ అధికారులే నిద్రమత్తులో ఏదో ఏదో అలా సర్వేను కొనసాగిస్తున్నారు. తప్పుల తడకలతో విలువైన సమాచారాన్ని కాస్తా తప్పుల సమాచారంగా మార్చేస్తున్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సర్వేలో గుర్తించిన ప్రతి ఇంటిని సందర్శించి సర్వే షీట్ ప్రకారం పూర్తి సమాచారం తీసుకోవాల్సి ఉంటుంది. అసలు దీనిపై అవగాహన లేని సిబ్బంది పంపి ఎలా అలా సర్వే ను పూర్తిచేయిస్తున్నారు.

జరిగింది ఇది

ఒకరి ఇంటికి మరొకరి ఇంటి స్టిక్కర్ అంటించిన సర్వే సిబ్బంది. అవగాహన లేని సిబ్బందికి పని అప్పగించిన అధికారులు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంతో ఎంతమంది కుటుంబాల వివరాలు తప్పులు దొర్లుతాయోనని ప్రజల ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే సంగారెడ్డి పట్టణంలోని 34 వార్డు డ్రైవర్స్ కాలనీ లో ఇంటి నెంబర్ 4-6-120/1 ఇంటి యజమాని పేరు ఎస్ యాదమ్మ కాగా అట్టి ఇంటికి ఇంటి నెంబర్ 4-6-121/1 ఇంటి యజమాని పేరు సుదర్శన్ అనే పేరుతో స్టిక్కర్ అంటించిన సర్వే సిబ్బంది. క్షేత్ర స్థాయిలో సిబ్బంది చేసే పొరపాట్ల వల్ల సర్వే తప్పుడు వివరాలు నమోదు అయ్యి అర్హులైన లబ్ధిదారులు నష్ట పోతే ఎవరు బాధ్యత తీసుకుంటారని ఇంటి యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా సర్వే పై అవగాహనాన ఉన్న,శిక్షణ పొందిన సిబ్బందిని సర్వే కోసం నియమించి సరైన సమాచారం సేకరించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఆదివారం గెజిటెడ్ హెడ్మాస్టర్స్ నూతన కార్యవర్గ సభ్యులు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మీకు ఏ సమస్య ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి ఎస్. వినోద్ కుమార్ తో పాటు గజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, ట్రెజరర్ అబ్దుల్ హక్, రామకృష్ణ, గోపాల్, రామలింగం, రామచంద్ర, వెంకట్ రాములు, రాజేశ్వర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బజారు మాటలు మానుకో రేవంత్

- ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చకు
- ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నించని బీజేపీ
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి,నవంబర్10(జనంసాక్షి):

కేసీఆర్ పై బజారు మాటలు మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి తన భాష తీరును మార్చుకోవాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. నీ కంటే పరుష పదాలతో దూషించడం తమకు వచ్చని కాని చౌకబారు మాటలతో తమ స్థాయిని దిగజార్చుకోలేమని అన్నారు ఆదివారం వనపర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వీధి రౌడీలకంటే హీనంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవికి ఉన్న ఔన్నత్యాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీయకుండా బీజేపీ కాంగ్రెస్ పార్టీకి కష్టం రాకుండా కాపాడుతున్నదని ఎద్దేవా చేశారు.ఒకరిద్దరు బీజేపీ నేతలు మినహా అందరూ కాంగ్రెస్ పార్టీకి ఊడిగం చేస్తున్న విషయం రోజూ కళ్ల ముందు కనిపిస్తుందని, కాంగ్రెస్ ముఖ్యమంత్రి చల్లగుండాలని బీజేపీ కేంద్ర సహాయమంత్రి రోజూ సహకరిస్తూ తాపత్రయ పడుతున్నాడని దుయ్యబట్టారు. పత్తికి మద్దతు ధర కోసం, వరి ధాన్యానికి రూ.500 బోనస్ కోసం బీజేపీ కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలతో పాటు ఆ పార్టీ నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదో రైతాంగానికి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ మీద, కేటీఆర్ మీద, బీఆర్ఎస్ నేతల మీద, వేల మంది మీద కేసులు పెడతాం అంటే నోరు మూసుకుని కూర్చోబోమని, ప్రతిపక్షంగా ప్రజల కోసం నిలదీస్తూనే ఉంటామని అన్నారు. నిందలు మీరే వేసి, కేసులు మీరే పెట్టి, విచారణ మీరే చేసి, శిక్షలు మీరే వేస్తే ఈ దేశంలో రాజ్యాంగం, న్యాయవ్యవస్థ చనిపోయిందనుంటున్నారా అంటూ ప్రశ్నించారు. మీకేదో అధికారం శాశ్వతంగా ఇచ్చినట్లు, మమ్మల్ని శాశ్వతంగా ఓడించినట్లు భావిస్తే అవి మీ భ్రమలని ఎద్దేవా చేశారు. సమయం వచ్చినప్పుడు చలిచీమలే విషసర్పాన్ని సంహరిస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేస్తానన్న రేవంత్, కేసీఆర్ కట్టించిన ఆలయంలోనే ఆయన పుట్టిన రోజు పూజలు చేయించుకున్నాడని గుర్తు చేశారు. వెయ్యేళ్లయినా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కేసీఆర్‌ను ప్రజానీకానికి గుర్తు చేస్తుందని అన్నారు. ప్రజల కోసం పాటు పడాల్సిన వ్యక్తి నిత్యం కేసీఆర్‌ను దుర్భాషలా డడమే పనిగా పెట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక ముఖ్యమంత్రి ప్రతి రోజూ మాజీ ముఖ్యమంత్రి మీద బజారుభాష మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను 11 నెలలుగా పడావుగా పెట్టావని, ఒక్క రోజు కూడా దానిని సందర్శించడం, సమీక్ష చేయడం చేయలేదని దుయ్యబట్టారు. నిజంగా చర్యలు తీసుకొని ఉంటే ఈ పాటికి జలాశయాలలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేదని ,90 శాతం పూర్తయిన ప్రాజెక్టు పనులను కొనసాగించక పోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, పాలమూరు బిడ్డనని చెప్పుకునే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు, కృష్ణా జలాలను తరలించుకు పోవడానికి రాయలసీమ ఎత్తిపోతలతో ఏపీ వేసిన ఎత్తుగడలను అడ్డుకున్నామని, జగన్ మొదలు పెట్టిన రాయల సీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు రాత్రిం బవళ్లు పనిచేయిస్తుంటే పనులను ఎందుకు ఆపడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్కార్ నిర్లక్ష్యంతో 180 టీఎంసీల నీళ్లను ఏపి అక్రమంగా కృష్ణా బేసిన్ నుండి తరలించుకు పోయిందని, కాని రేవంత్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు నిలిపివేసి పాలమూరు రైతుల హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వకుండా, ఇప్పటి వరకు కనీసం 10 శాతం కొనుగోళ్లు చేయకుండా రైతులను ప్రభుత్వం వేధిస్తున్నదని,కళ్యాణలక్ష్మి, తులం బంగారం, పెన్షన్ల ఊసును ప్రభుత్వం ఎత్తడం లేదని విద్యార్థులకు , నిరుద్యోగులకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలు 11 నెలలు గడిచినా వాటి ఊసెత్తడం లేదన్నారు. గ్యారంటీల పేరుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, ఆఖరుకు ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు. ప్రజలకిచ్చిన హామీల మీద, బాధితుల తరపున ప్రశ్నించడం ప్రతిపక్షంగా మా బాధ్యతని, ప్రజల సంక్షేమం కోసం తెగించి పోరాడడమే తమ లక్ష్యమని హెచ్చరించారు. కేసీఆర్ పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు, పాడి కౌశిక్ రెడ్డిపై దాడి, జర్నలిస్ట్ రంజిత్ అరెస్టు, రాష్ట్రంలో బీజేపీ వ్యవహరిస్తున్న తీరును మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిలదీశారు.

కరాటే ఆత్మరక్షణ ఆరోగ్యానికి ఎంతో అవసరం

జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

కరాటే ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యానికి ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. ఆదివారం 17 తేదీన 2024 మక్తల్‌లో జరగబోయే కరాటే బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ కోసం డ్రాగన్ షోటోకన్ కరాటే స్పోర్ట్స్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు పరిశీలించారు. దీనిలో శ్రీ నారాయణ హై స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ద్వారక హై స్కూల్ కాకతీయ హై స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులకు కరాటే వ్యవస్థాపకులు ఇండియా చీఫ్ షిహాన్ సలాంబిన్ ఉమర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. చీఫ్ ఎగ్జామ్ విన్నర్ సి అంబ్రెష్ మాస్టర్ తెలిపారు.ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతు విద్యార్థులకు కరాటే వలన కలిగే లాభాల గురించి వివరించారు కరాటే నేర్చుకోవడంలో మంచి ఆరోగ్యం, క్రమశిక్షణతో ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ కొట్టి శీను,శ్రీ నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ జి భరత్ కుమార్, డ్రాగన్ షోటోకాన్ కరాటే డు స్పోర్ట్స్ సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, వైస్ ప్రెసిడెంట్ కె అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ సలీం, కరాటే మాస్టర్స్ కాజిమ్ హుస్సేన్ అనిల్ అశోక్ ధర్మ నవీన్ తాయప్ప శ్రీనివాసులు అక్షర శ్రీ వెన్నెల సూరి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని మరింత పటిష్టం చేయాలి

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లాలో బిజెపిని మరింత పటిష్టం చేయాలని రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు పాగుడాకుల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సంస్థాగత కార్యశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ సభ్యత్వం మరింత పెంచాలని కోరారు. అలాగే ఈ నెలలో జరిగే పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. దాంతో పార్టీని మరింత పటిష్టం చేసి స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకోవాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసిందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గ దర్శనం చేశారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు ఏ.వెంకట్ రాములు, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, పున్నం చంద్, నర్సన్ గౌడ్, ఉదయ భాను, రామ చంద్రయ్య, గోవర్ధన్ గౌడ్, రఘువీర్ యాదవ్, నందు నామాజి, గోపాల్ రావు, తిరుపతి రెడ్డి, అపి రెడ్డిపల్లి రాము, సాయిబన్న, శ్రీనివాస్, మాకం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మఖ్తల్ నవంబర్ 10 (జనంసాక్షి)

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా తప్పకుండా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు. ఆదివారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 158,159,160, 161,163 పోలింగ్ బూత్ లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం – 7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం – 8 ద్వారా చేయాలని సూచించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవాలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకోసం బీఎల్ఓ లు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలన్నారు. బీఎల్ఓలు అప్లికేషన్ ద్వారా సవరణలు చేయాలన్నారు. కాగా అంతకుముందు జిల్లా కలెక్టర్ మక్తల్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. సర్వే సిబ్బందికి తగిన సలహాలు, సూచన లిస్తూ సర్వేను పగడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగిశ్వర్, మండల ప్రత్యేక అధికారి జాన్ సుధాకర్, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి న్యాయవాదుల సన్మానం

చేర్యాల నవంబర్ 10 (జనంసాక్షి):

గత కొన్నాళ్లుగా చేర్యాలలో కోర్టు ఏర్పాటు చేయాలని చేర్యాల ప్రాంత న్యాయవాదులు, ప్రజలు గత ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా కోర్టు స్టాఫ్‌కు జీవో జారీ చేయలేకపోయారు. ఈ ప్రాంత బిడ్డగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇక్కడి భౌగోళిక పరిస్థితులను ఈ ప్రాంత ప్రజల కోరికను నెరవేర్చే దిశగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కోర్టు మంజూరు చేయడంతో పాటు స్టాఫ్ జీవో జారీ చేయించారు. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ప్రతాప్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆరెళ్ళ వీర మల్లయ్య, గాజుల రవీందర్, పొన్నం సురేష్ కృష్ణ, నల్లగొండ సంతోష్, తదితరులు ఉన్నారు.

సమగ్ర సర్వే సమగ్రంగా ఉండాలి

అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెబ్బేరు నవంబర్ 10 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటి సమగ్ర సర్వే సమగ్రంగా ఉండాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఆదివారం పెబ్బేరు పట్టణంలో 3 వార్డు బీసీ కాలనీలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించారు. సర్వేను ఏ విధంగా చేస్తున్నారో ఎన్యుమరేటర్ సర్వే ఫామ్‌లో వివరాలు ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించి ఎన్యుమరేటర్ పట్ల సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని తమ పూర్తి వివరాలను తెలియజేయాలని, అదేవిధంగా ఎన్యుమరేటర్‌లు అంకితభావంతో చాలా చక్కగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెబ్బేరు మండల ఎమ్మార్వో లక్ష్మీ, పెబ్బేర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గణేష్, ఎంఈఓ ఎస్ జయ రాములు, మూడో వార్డు సూపర్వైజర్ రాధా, ఎన్మినేటర్ చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు

- రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు
- ఇప్పటివరకు.18వేల700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

మెదక్ బ్యూరో, నవంబర్ 10(జనంసాక్షి):

జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాహుల్. రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 18వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్‌ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటది వెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 490 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్‌లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మంత్రి ఆదేశాలతో గురుకుల పాఠశాలలో పనులు

గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

రాయికోడ్,నవంబర్ 10 (జనం సాక్షి)

మండల పరిధిలోని అల్లాపూర్ శివార్లోగన్ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను గత రెండు రోజుల క్రితం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సందర్శించిన విషయం విధితమే. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల సమస్యలపై ఆరా తీయగా తమ పాఠశాలలో గ్రౌండ్ కరెక్టుగా లేదని పలు సమస్యలు ఉన్నాయని మంత్రికి విద్యార్థులు వివరించగా స్పందించిన మంత్రి తక్షణమే జిల్లా ఉన్నతాధికారులకు గ్రౌండ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో ఆదివారం జెసిబి తో పనులు కొనసాగాయి. ఈ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో త్వరలోనే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు తీరబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాబు కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విటల్, నాయకులు బాసిత్ పటేల్ తదితరులు ఉన్నారు.

నూతన బ్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ నవంబర్ 10 (జనం సాక్షి)

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్‌నీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆదర్శ్ కోఆపరేటివ్ బ్యాంక్ సీఈవో వెంకటరమణ ఎమ్మెల్యేని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, తాహెర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాహెర్, బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, సద్దాం కౌన్సిలర్, శంకర్ ముదిరాజ్, ముంతాజ్ సెట్, జైపాల్ రెడ్డి, గౌస్ చిస్తి, కొంగరి దిలీప్ రెడ్డి ఎన్ ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు,రాజు,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బరిలో రాహుల్ కిరణం

- పట్టభద్రులతో మంచి సానిహిత్యం
- వ్యాపార రంగం నుంచి రాజకీయాల్లోకి
- యువత సాధికారతే లక్ష్యంగా అడుగులు
- పార్టీలకు అతీతంగా మద్దతు
- అన్నింటిపై పట్టు..కలిసి వచ్చే అంశం

సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 10 (జనంసాక్షి)

మరికొన్ని రోజుల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమరం మోగబోతుంది. దానికి అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో రాహుల్ కిరణ్ ముందు వరుసలో ఉండటం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలలో చర్చనియ అంశంగా మారింది. ఇది వరకు రాహుల్ కిరణ్ రాష్ట్ర వ్యాప్తంగా యువతను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దే సమావేశాలు అవగాహన సదస్సులు నిర్వహించి వందల సంఖ్యలో వ్యాపార వేత్తల ను తీర్చిదిద్దిన ఘనత ఆయనది. ఉమ్మడి మెదక్ ,కరీంనగర్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో పార్టీలకు అతీతంగా మద్దతు లభిస్తుందని వివిధ సామాజిక సంఘల మద్దతు కూడగట్టుకోవడం లో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో తాను గ్రాడ్యూట్స్ మద్దతు కూడగట్టుకోవడంలో ముందు వరుసలో ఉండటం విశేషం.

వ్యాపారవేత్త నుంచి పొలిటికల్ లీడర్ వరకు

రాహుల్ కిరణ్ వ్యాపారరంగంలో మంచి అనుభవం కలిగిన వ్యక్తి. వ్యాపారవేత్తగా అంచలంచెలుగా ఎదిగారు. తాను ఏ పని మొదలు పెట్టిన సాధించడం మాత్రమే ఆయనకు తెలిసింది. ఈ క్రమంలోనే రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవను కొనసాగించాలనే ఆలోచనలో పడ్డారు. దానికి పట్టభద్రుల ఎమ్మెల్సీలు అవకాశంగా కనిపించడంతో బరిలో నిలిచేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇటు వ్యాపారవేత్తగానే కాకుండా ఉపాధ్యాయులు, పట్టభద్రులతో మంచి సానిహిత్యం ఉంది. చిన్న నాటి నుంచి కష్టపడే తత్వంతో వ్యాపార రంగాన్ని ఎంచుకొని అందులో మంచి పట్టు సాధించారు. గతంలో ఆయన సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు.

నిరుద్యోగులకు వారధి

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎంతోమంది నిరుద్యోగ అభ్యర్థులకు బాసటగా నిలిచారు. మోటివేషనల్ స్పీచ్ ల ద్వారా, గైడెన్స్ కౌన్సిలింగ్, పోటీ పరీక్షల పుస్తకాలను కూడా అందించారు. ఉద్యోగ మార్గదర్శనం చేసి అందరూ ఉపాధిని పొందే విధంగా దారి చూపారు. అలాగే నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార సాధనలో తోడ్పాటును అందించారు.

మాధ్యమాల ప్రచారంలోనూ ముందు

అటు సామాజిక మాధ్యమాల ప్రచారం లోసైతం ముందు వరుసలో ఉండటం గమనార్హం. గ్రామీణ ప్రాంతా యువతలో నిరుద్యోగం పెరుగుతున్న సందర్భనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాడ్యుయేట్స్ నీ పట్టించుకోవడం లేదని ఉద్యోగం ఉపాధి అవకాశాలను చూపించడం లేదు అని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో రాహుల్ కిరణ్ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు గ్రాడ్యుయేట్లు నైపుణ్య అభివృద్ధి కావల్సిన ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గ్రాడ్యుయేట్లు ఆర్థిక అభివృద్ధి ఉన్నంతమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది అని రాహుల్ కిరణ్ బలమైన నమ్మకం.

సామాజిక సేవకుడిగా

ఒక పక్క వ్యాపార రంగంలో బీజిగా ఉంటూ మరోపక్క సమయం దొరికినప్పుడల్లా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. అక్కడక్కడా జాబ్ మేళాలను నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించారు. చాలా చోట్ల పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఎంతోమంది నిరుపేద అభ్యర్థులకు తన దగ్గరే ఆశ్రయం కల్పించి వారికి అండగా నిలిచా పేద విద్యార్థుల ఉన్నత విద్య ఖర్చులను తానే భరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం ఉద్యోగ బాధ్యతలు నోచుకోని వారికి ఆర్థిక చేయూతను అందించి వారి కుటుంబాలలో వెలుగులు నింపారు. కేరళ, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో వరదలు సంభవించినప్పుడు సామాజిక బాధ్యతగా ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఆన్‌లైన్‌లో... వలపు వల



చిక్కితే జీవితాలు విలవిల

- బలమైన ఆయుధంలా మార్చుకుని దోచేస్తున్నారు
- జీవితాలను ఒకే ఒక్క ఫోన్‌కాల్ తలకిందులు చేస్తోంది
- జీవితంలోకి హనీ ట్రాప్ కేసులు
- సోషల్ మీడియాలే అస్త్రాలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (జనంసాక్షి): ఆకర్షణీయమైన ఫొటోలతో అందంగా ముగ్గలోకి దింపుతారు. నాలుగు ఆకట్టుకునే మాటలతో.. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు నిలువునా ముంచేస్తారు. ఒక్క బలహీన క్షణంలో చేసిన పొరపాటును.. బలమైన ఆయుధంలా మార్చుకుని అందినకాడికి దోచేస్తున్నారు. సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌ల మాటున వలపు వల విసిరి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారు.ప్రశాంతంగా సాగుతున్న జీవితాలను ఒకే ఒక్క ఫోన్‌కాల్ తలకిందులు చేస్తోంది. సంతోషాన్ని మాయం చేసి మనోవేదనకు కారణమవుతుంది. ఇప్పటి వరకూ పురుషులు మాత్రమే బాధితులుగా కాగా.. తాజాగా మహిళలనూ ఈ ఉచ్చులోకి లాగుతున్నారు.నగరానికి చెందిన ఓ 25 సంవత్సరాల వ్యక్తి ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే అతనికి వివాహం కోసం సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలోనే సదరు వ్యక్తికి ఫేస్‌బుక్‌లో ఓ యువతి పరిచయమైంది. ఆమెతో ఛాటింగ్ చేయడం మొదలుపెట్టాడు. ఇందులో భాగంగానే ఫోన్ నంబర్ కూడా ఇచ్చాడు. కొద్దిరోజులకు వాట్సాప్ నంబర్‌కు నగ్నవీడియో కాల్ చేసింది. ఇతడు దాన్ని చూస్తున్నట్టు అటువైపు వీడియో తీశారు.ఈ క్రమంలోనే ఊహించని ట్విస్ట్: ఈ క్రమంలోనే ఊహించని ట్విస్ట్ చోటుచేసుకుంది. వెంటనే వారు ఆ వ్యక్తిని రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాదంటే ఆ దృశ్యాలను స్నేహితులు, బంధువులకు పంపుతామంటూ బెదిరించారు. దీంతో బాధితుడు దాచుకున్న సొమ్ము నుంచి రూ.50వేలు ఇచ్చి బయటపడ్డాడు. మరోసారి రూ.లక్ష చెల్లించాడు. అయినా అక్కడినుంచి వేధింపులు తగ్గకపోవడంతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గత సంవత్సరంతో పోల్చితే ప్రస్తుతం వలపు వలతో డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరస్థులు పెరుగుతున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 60 నుంచి 70 రోజుల వ్యవధిలో.. 100కుపైగా ఫిర్యాదులు రావడం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది.

సోషల్ మీడియాలే అస్త్రాలు

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, డేటింగ్ యాప్స్ ఇవే మాయగాళ్లకు అసలైన అస్త్రాలు. ఫ్రెండ్షిప్ పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపుతారు. ప్రొఫైల్‌లో అందమైన చిత్రాలు, ఉన్నత కొలువు చేస్తున్నట్టు నింపుతారు. తమ రిక్వెస్ట్కు స్పందించగానే ఛాటింగ్ చేస్తారు. అనంతరం వారి సామాజిక హోదా, వయసు తదితర విషయాలను ధ్రువీకరణ చేసుకుంటున్నారు. ఆ తర్వాత అర్ధరాత్రి దాటాక వాట్సాప్ ఫోన్‌కాల్ చేసి గంటల తరబడి మాట్లాడుతున్నారు. ట్రాప్లో పడ్డట్టు నిర్ధారణకు వచ్చాక ప్లాన్ను అమలు చేస్తున్నారు. వాట్సాప్‌లో నగ్న వీడియోకాల్ చేసి చూస్తున్నట్లు స్క్రీన్ రికార్డింగ్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నా 20వేల రూపాయల నుంచి 5 లక్షల రూపాయల వరకూ బ్యాంకు ఖాతాల్లో జమ చేయించుకుంటారు. ఎదురుతిరిగితే సోషల్మీడియాలో ఆ నగ్న వీడియోలను పెడుతున్నారు. అయినా వినకపోతే సెల్ఫోన్ జాబితాలోని మహిళలకు ఆ వీడియోలను పంపుతారు. మీ సోదరుడితో లేదా స్నేహితుడితో కలసి మీరు నగ్న వీడియోలు చూస్తున్నారంటూ.. మార్ఫింగ్ ఫొటోలతో పరువు తీస్తామంటున్నారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్షిప్ రిక్వెస్ట్కు స్పందించవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. కొత్తవారి వీడియో కాల్ స్వీకరించవద్దన్నారు.



దోపిడి సమాజం ఉన్నంతకాలం విప్లవోద్యమాలు ఉంటాయి

సమ సమాజ సిద్ధాంతాన్ని ఏ ప్రభుత్వాలు అణిచివేయలేవు

మంచిర్యాల ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి :

సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం మంచిర్యాలలోని మార్బ్ భవన్‌లో ఎ.లాల్ కుమార్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీలిటి. శ్రీనివాస్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు సభ్యులు, ఎం.శ్రీనివాస్ (ఐఎఫ్‌టీయు) భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమంలో నవంబర్ నెలకు ఎంతో ప్రాధాన్యత ఉంది చాల ముఖ్యమైనది భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం అనేకమంది కమ్యూనిస్టు విప్లవకారుకు పోలీసుల తూటాలకు బలై తమ అమూల్యమైన ప్రాణాలర్పించి రక్తం చిందించారు. నవంబర్ నెలలో ఎక్కువ మంది విప్లవకారులు నేల కోరి గారు అందుకే సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అమరవీరులను స్మరిస్తూ నవంబర్ నెల 1.వ తేదీ నుండి 10 తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ సభలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నది. వారి ఆదర్శాన్ని స్ఫూర్తిని నింపుకొని భవిష్యత్తు కార్యచరణకు తీసుకుంటున్నది. శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాలు మొదలుకొని నేటిదాకా అనేకమంది భారత విప్లవ ఉద్యమ నాయకులు కార్యకర్తలు అసువులు రాశారు ప్రతిఘటన పోరాటం రూపశిల్పి అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, కామ్రేడ్ సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వర్ రావ్, తరిమెల నాగిరెడ్డి, చారు మజుందార్, కొల్ల వెంకయ్య, విప్లవ ఉద్యమ నిర్మాణ క్రమంలో అమరులయ్యారు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ పేరుతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొట్ల రామ నరసయ్య ను కాల్చి చంపారు విప్లవ యోధులు దొరన్న ఎల్లన్న ధర్మన్నలతో పాటు పిడిఎస్ ఘ నిర్మాత జె.సి.ఎస్ ప్రసాదను నాయకులు శ్రీపాద శ్రీహరి తో పాటు అనేకమంది విప్రవకాలను పట్టుకొని తుపాకులతో కాల్చి చంపి బూటకపు ఎన్ కౌంటర్ చేశారు. గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమంలో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావును భూస్వాముల గుండాలు పట్టుకొని కాల్చి చంపారు. కనుక సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరులకు ఈనెల 1.వ తేదీ నుండి 10.వ తేదీ వరకు నివాళులు అర్పించడం జరుగుతుంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మేకల రామన్న, డి బ్రహ్మానందం, దొండ ప్రభాకర్, ఎం.మల్లన్న టి.శ్రీనివాస్, ఆర్ తిరుపతి, డి.శ్రీకాంత్, ఎం. జ్యోతి, డి. అరుణ పాల్గొన్నారు.

సీపెక్ సర్వే సమగ్రంగా ముందుకు సాగాలి

జిల్లా మానిటరింగ్ అధికారి మయాంక్ మిట్టల్

శేరిలింగంపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ప్రజల సహకారంతో సమగ్రంగా ముందుకు సాగాలని రంగారెడ్డి జిల్లా సర్వే మానిటరింగ్ అధికారి మయాంక్ మిట్టల్ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న సీపెక్ సర్వే ను ఆయన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పరిధిలోని శేరిలింగంపల్లి జోన్, ఇతర ప్రాంతాలలో సర్వే కొనసాగుతున్న తీరు బాగుందన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వ ఆలోచనను గౌరవిస్తూ సర్వేకు వస్తున్న ఎన్యూమరేటర్లకు, సూపర్వైజింగ్ అధికారులకు సహకరించి వివరాలను అందించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన అవసరం ఉందన్నారు. జోన్ పరిధి నల్లగండ్ల, డోన్స్ కాలనీ, చందానగర్, శాంతినగర్ ప్రాంతాలలో సర్వే తీరును తాను పరిశీలించడం జరిగిందని, సర్వే అధికారులు ఇల్లిళ్ళు తిరిగివివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు సంబధిత నాలుగు వార్డుల ఇంచార్జిలు, సుపర్వైసర్లు పది శాతం ఎన్యూమరేటర్ల నమోదును క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎన్యుమరేటర్లకు తగు మార్గదర్శకత్వం చేయాలని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాలు మొదలైనవారు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని ఉపేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఉష, ఇతర అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలతో ఆరోగ్యం

డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజేష్, యస్.ఐ ప్రభాకర్,

ఎల్బీనగర్, నవంబర్ 10 (జనం సాక్షి) :

జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురం మొదటి ముద్ద వద్ద ఆదివారం నాడు ఉసిరి,తులసి, మారేడు, రణపాల తదితర 9రకాల ఔషధ, పూల మొక్కలు హె.యం.డి.ఎ సహకారంతో కార్తీక క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా పంపిణీ చేయడమైనది.వనస్థలిపురం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజేష్, యస్.ఐ ప్రభాకర్, జి.హెచ్.యం.సి స్వచ్ఛభారత్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యశశ్రీ, వనస్థలిపురం అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ నగేష్, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేషు, ప్రముఖ దీంతో వైద్యులు నవీన్ గుప్తాలు అతిథులుగా హాజరై పంపిణీని ప్రారంభించారు.కార్తీకంలో ఉసిరిని పూజించడం వలన, ఉసిరి చెట్టు క్రింద వన భోజనాలు చేయడం, ఉసిరిని తినడం వలన శరీరానికి అవసరమైన సి విటమిన్ పుష్కలంగా లభించి చలికాలంలో వచ్చే తరుణ వ్యాధులను నియంత్రించి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తులసి మొక్క 24 గంటలు ఆక్సిజన్ ను సమృద్ధిగా ఇస్తుందని, తులసిని వాకిట్లో, పెరట్లో పెంచడం వలన ఇంట్లోకి జొరబడే బ్యాక్టీరియా,వైరస్ లను ఆపుతుందని అందుకే వాటిన మన పూర్వీకులు మనకు పూజలు రూపంలో మనకు దగ్గరగా ఉండేట్లు పండుగలు రూపొందించారని, మారుతున్న ఋతువులకు అనుగుణంగా ఆరోగ్యాన్ని పొందడం కోసం పలు రకాల పండుగలను ప్రకృతి ఆరాధనతో ముడిపెట్టి రూపుదిద్దారని అతిథులు ఉద్ఘాటించారు. కాలుష్యం లేని సమాజం కోసం 15 ఏళ్ళుగా అంకిత భావంతో పని చేస్తున్న జాగృతి సేవలు అభినందనీయమని అన్నారు. అలుపెరుగని ఈ ప్రయత్నాన్ని తాను ప్రత్యక్షంగా చూశానని, జాగృతి సంస్థ సేవలు విస్తృతం చేసేందుకు ప్రభుత్వ సహకారం కోసం తగిన నివేదికను అధికారికంగా ప్రభుత్వానికి పంపిస్తానని యశశ్రీ అన్నారు.

సెలవు రోజుల్లో కులగణన సర్వే నుంచి

టీచర్లకు మినహాయింపు ఇవ్వాలి

అత్యవసర పని ఉన్న టీచర్లకు సాధారణ సెలవులు మంజూరు చేయాలి

తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ

ఇబ్రహీంపట్నం, నవంబర్10(జనం సాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 తేదీ నుండి చేపట్టిన కులగణన సర్వేలో పాల్గొంటున్న టీచర్లు శిక్షణలో పాల్గొని ఈ నెల 9వ తేదీ నుండి ఇంటింటికి తిరుగుతూ సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. మంచాల మండలంలో ఈరోజు ఆదివారం కూడ టీచర్లు ఇంటింటికి తిరుగుతూ కులగణన సమాచారాన్ని సేకరిస్తున్నారు. వారంలో ఆరు రోజులు ఉదయం పూట పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ మరియు మధ్యాహ్న సమయం నుండి ఇంటింటికి తిరుగుతూ కులగణన సర్వేకు వెళ్లి మరియు సెలవు రోజుల్లో (ఆదివారం %డ% పండుగ పూట) కూడ కులగనన సర్వే నిర్వహించాలంటే టీచర్లు శారీరకంగా మరియు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సెలవు దినాల్లో టీచర్లకు సర్వే విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని మరియు అత్యవసర పని ఉన్న టీచర్లకు సాధారణ సెలవులు మంజూరు చేయాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మంచాల మండలం చాంద్ ఖాన్ గూడ గ్రామంలో మాదం సుజాత కృష్ణ ఇంట్లో సర్వే విధులు నిర్వహిస్తున్న రజిత టీచర్ ను కలిసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా మంచాల మండలంలో టీచర్లు మాట్లాడుతూ ఒక్కొక్క ఇంట్లో సమాచారం సేకరించడానికి 40 నుంచి 50 నిమిషాల సమయం పడుతుందని సర్వే పనులు పూర్తి చేయుటకు సరిపడ సమయం ఇవ్వాలని అంటున్నారు.

గురునానక్ యూనివర్సిటీలో ఘనంగా ఓరియెంటేషన్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం,నవంబర్10(జనం సాక్షి

ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ యూనివర్సిటీ అల్లైడ్ సైన్సెస్ మరియు గురు నానక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ సంయుక్తంగా 2024 - 2025 విద్య సంవత్సర నూతన విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులతో విశ్వవిద్యాలయ యాజమాన్యం పరిచయ సమావేశాన్ని (ఓరియెంటేషన్ డే) నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ చారబుద్ధి శ్రీనివాస రెడ్డి (ఏం డి - హోమియో) ప్రిన్సిపాల్ (ప్రొఫెసర్, హెచ్ఓడి) ప్రభుత్వ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ, హైదరాబాద్, డాక్టర్డా ఆశిష్ చౌహాన్, ప్రఖ్యాత షుగర్ వ్యాధి నిపుణులు మరియు వక్త, డాక్టర్ డి రాజేష్ రెడ్డి , హెచ్ ఓ డి ఫీజియోథెరఫీ, యశోద హాస్పిటల్స్ విచ్చేసి విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులతో వారి వైద్య విద్యా అనుభవాన్నితెలియ చేస్తూ వైద్య విద్య అనేది మానవత్వ విలువలతో కూడిన ఉన్నత విద్య అని విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల నిజాయితితో వైద్య విద్యను అభ్యసించి భవిష్యత్తులో వైద్య రంగంలో నిష్ణాతులు కావాలని సూచించారు. వైద్య విద్యార్థులు సామజిక దృక్పథం కలిగి ఉండి సేవాభావంతో మంచి వైద్యులుగా ప్రజలకు మంచి సేవలు అందిస్తూ గుర్తింపు తెచ్చుకోవాలని వారు విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. అలోపతి వైద్యం కంటే హోమియో వైద్యం ద్వారా ఎటువంటి హాని కలగకుండా వైద్యం అందించి ఎలాంటి రోగాలైన నయం చేయవచ్చని ఖర్చు కూడా చాలా తక్కువ అవుతుందని వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు అలోపతి మందులు ఆర్థిక భారం వల్ల కొనలేక పోతున్నారని దానికి ప్రత్యాన్మాయంగా హోమియో మందులు వాడుతున్నారని వివరించారు. ప్రస్తుత కాలంలో డయాబెటిస్, క్యాన్సర్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వీటిపై గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిస్తూ గ్రామాలలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలనీ సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్ జి ఎస్ కోహ్లి అతిథులకు సన్మాన కార్యక్రమాన్ని జరిపి కార్యక్రమానికి విచేసినందుకు వారికి కృతజ్ఞతలను తెలియచేసి, సమావేశాన్ని ఉద్దేశిస్తూ తమ విశ్వవిద్యాలయంలో చదివి భవిష్యత్తులో మంచి వైద్య నిపుణులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు తల్లి తండ్రులు తమ పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించాలని విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు సూచించారు. విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని మాట్లాడుతూ విద్యార్థులు వారి కెరీర్‌లో ఉన్నత విజయాలు సాధించేలా అందుకు అనుగుణంగా వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించి భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించే దిశగా తమ సంస్థ అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్లె టి శ్రీనివాసులు, డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పార్థసారథీ ,హోమియోపతి కాలేజీ ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ డాక్టర్ రేణుక బి వై , అల్లైడ్ సైన్సెస్ విభాగం డీన్, ఇంచార్జి డైరెక్టర్ మరియు ఈవెంట్ కన్వీనర్ డాక్టర్ అపర్ణ, డాక్టర్ దేబడిష్ పాండా మరియు సంబంధిత ఇతర విభాగ అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

నిషేధమున్నా.. పట్టేంపేది?

అధికారుల నిర్లక్ష్యంతో హోటళ్లలో నిషేధిత మయోనైజ్ వినియోగం

ప్రమాదంలో ప్రజా ఆరోగ్యం

అల్వాల్, నవంబర్ 10 (జనం సాక్షి): ప్రజా ఆరోగ్యం ప్రమాదంలో ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. పాడైన గుడ్లతో తయారు చేసే మాయోనైజ్ వల్ల అనారోగ్యం బారిన పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం ఒక పక్క నిషేధం విధించినా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎక్కడైనా అస్వస్థత ఘటనలు చోటు చేసుకున్న సమయంలో హడావిడి చేసే అధికారులు విధినిర్వహణలో చేపట్టాల్సిన తనిఖీలు చేయకపోవడం వల్లనే తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. హోటళ్లలో నాసిరకం వస్తువులు, తిను బండారాలు విక్రయిస్తున్న అధికార యంత్రాంగం మిన్నకుం డడం పలు ఆరోపణలకు దారితీస్తుంది. హోటళ్లలో కుళ్లిన ఆహార పదార్థాలు తిని ప్రజల ప్రాణాలు పోతున్నా నిర్లక్ష్యంగా ఉండటం, మౌనంగా వ్యవహరించడం శోచనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పాడైన గుడ్లతో తయారైన మయోనైజ్ పై నిషేధం విధించింది. ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం ఆహార విషపూరిత ఘటనలు, ఫిర్యాదులు పెరగడమే. ముఖ్యంగా, హైదరాబాద్ లోని బంజారాహిల్స్ వద్ద రేష్మా బేగం ఆమె కుమార్తెలతో కలిసి ఒక వీధి ఫుడ్ కేంద్రంలో మోమోస్ తిని అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర ఆహార విషపూరిత లక్షణాలతో బాధ పడటంతో పాటు రేష్మా బేగం మరణానికి కారణమైంది. అయితే ఈ నిషేధం ఉన్నప్పటికీ వీధి ఫుడ్ కేంద్రాలలో, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఇంకా మయోనైజ్ వినియోగం కొనసాగుతుంది. తాజా నివేదికలు, ఆహార భద్రత క్రమబద్ధీకరణలోను అనేక లోపాలు వెలుగులోకి వచ్చాయి. నిఘా లోపం, హోటళ్లపై నిర్లక్ష్య తనిఖీలు, కొన్ని హోటళ్ల యజమానులు లాభాలపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల ప్రజల ఆరోగ్యం మరింత ప్రమాదంలో పడుతోంది.

అమలు లోపం :

ప్రజల ఆరోగ్యం మరింత ప్రమాదంలో ఉంది. భారతదేశ ఆహార భద్రత, ప్రమాణాల చట్టం (FSS Act, 2006) ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ, అమలు లోపం ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇటీవల, లోతుకుంటలోని గ్రిల్ హౌజ్ హోటల్ వద్ద షవర్మ తినడం వల్ల వ్యక్తులు ఆహార విషపూరిత లక్షణాలతో బాధపడడం, మరింత ఆందోళన కలిగించింది.ప్రభుత్వం తక్షణమే అన్ని హోటళ్లలో సమానమైన తనిఖీలు నిర్వహించి, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పాడైన గుడ్లతో మయోనైజ్ తయారితో ఆరోగ్య హాని..

ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం, పాడైన గుడ్లను వాడడం వల్ల మయోనైజ్ ఆరోగ్యానికి ప్రమాదకరమవుతుంది. పాడైన గుడ్లలో లెసిథిన్ అనే ఎమల్సిఫైయింగ్ పదార్థం తగ్గిపోవడంతో మయోనైజ్ స్మూత్‌గా ఉండదు. అవి నీటి వంటి ద్రవం లేదా ఆయిల్ పొరగా వేరుగా కనిపిస్తాయి. పాడైన గుడ్లలో సాల్మొనెల్లా, ఈ.కోలి వంటి ప్రమాదకరమైన బాక్టీరియా ఉండే అవకాశాలు ఎక్కువ. ఈ గుడ్లను వాడడం వల్ల ఆహార సంబంధిత వ్యాధులు, ముఖ్యంగా అస్వస్థతకు గురయ్యే ప్రమాదం పెరుగుతుంది.

మయోనైజ్ చెడిపోయింది అంటే: వాసన, రంగు, రుచి మార్పులు మయోనైజ్ చెడిపోయినప్పుడు దాని వాసన, రంగు మరియు రుచి మారిపోతాయి. నిపుణులు తాజా గుడ్లు లేదా పాస్చరైజ్ చేసిన గుడ్లను మాత్రమే వాడాలని సూచిస్తున్నారు.

ఇంట్లో గుడ్ల తాజాదనాన్ని పరీక్షించుకోండి: సులభమైన మార్గం మీ గుడ్లు పాడైపోయాయా లేదా తాజాగా ఉన్నాయా? ఈ ప్రశ్నకు సరైన సమాధానం తెలుసుకోవడం చాలా సులభం. ఒక గ్లాసు నీటిలో గుడ్లను వేసి, వాటి ప్రవర్తనను పరిశీలించండి:

తాజా గుడ్లు: పూర్తిగా కిందకు వెళ్ళిపోతాయి. ఇవి తాజాగా ఉన్నాయి.

కొంచెం పాత గుడ్లు: కొంచెం పైకి లేవుతాయి కానీ కిందే ఉంటాయి. ఇవి వాడుకోవడానికి సరిపోతాయి. **పాత గుడ్లు:** నిలువుగా నిలబడతాయి. ఇవి వదిలివేయడం మంచిది. **పాడైన గుడ్లు:** పూర్తిగా పైకి తేలిపోతాయి. వీటిని వెంటనే వదిలేయాలి. ఈ సులభమైన పరీక్ష ద్వారా మీరు గుడ్ల తాజాదనాన్ని సమర్థంగా అంచనా వేయవచ్చు.

నిపుణుల సూచన: మయోనైజ్ తయారీలో తాజా మరియు పాస్చరైజ్ చేసిన గుడ్లను మాత్రమే వాడండి, తద్వారా మీ ఆరోగ్యం భద్రంగా ఉంటుంది.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
11 నవంబర్ 2024
తెలంగాణ

మద్దతు ధర కోసం.. రోడ్డెక్కిన రైతన్న..

- సిండికేట్ గా మారిన మిల్లర్లు
- తమ ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతులు
- మిర్యాలగూడ కోదాడ రహదారిపై రాస్తారోకో
- భారీగా నిలిచిన వాహనాలు..

మిర్యాలగూడ నవంబర్ 10 (జనంసాక్షి): ప్రకృతితో యుద్ధం చేసి ఎన్నో ఆటుపోటులను తట్టుకొని ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు మరో యుద్ధం చేయాల్సి వస్తుంది తాము పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర ఇవ్వకుండా మిల్లర్లు సిండికేట్ గా మారి రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ప్రభుత్వాలు మారిన రైతుల తలరాత మారలేదు అనడానికి నిదర్శనం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వద్ద మిల్లర్లు తమ ధాన్యాన్ని కొనడం లేదంటూ ఆదివారం నాడు మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతన్నలను చూస్తే అందుకు నిదర్శనంగా కనబడుతుంది... కష్టపడి పండించిన పంటను మిల్లుల వద్దకు తీసుకురాగా మిల్లర్లు కొనుగోలు చేయడం లేదంటూ రైతులు ఒక్కసారిగా మిర్యాలగూడ కోదాడ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. రైతులు తమ గోడును వెళ్ళబోసుకుంటూ తీవ్ర వర్షభావ పరిస్థితులను అధిగమించి, వరి కోత మిషన్ల కొరతను ఎదుర్కొని ధాన్యాన్ని మిల్లుల వద్దకు తరలిస్తే మిల్లర్లు కనీస మద్దతు ధర అమలు విషయంలో సరైన ప్రమాణాలు పాటించకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ధరను నిర్ణయిస్తూ రైతులను నట్టేట ముంచు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ తాసిల్దార్ హరిబాబు రూరల్ ఎస్సై లోకేష్ కుమార్, ఆర్ ఐ సత్యనారాయణ, అధికారులు ఆందోళన చేస్తున్న వారి వద్దకు వచ్చి పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మిల్లర్లతో మాట్లాడి రైతులతో ఆందోళనను విరమించేశారు.

మిల్లర్ల మాయాజాలం..

రైతు. వైట్ల రవి, ఆలగడప

కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మిల్లుల వద్దకు తరలిస్తే మిల్లర్లు అనేక సాకులు చూపుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉత్తమ ధరను ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తే రైతులు కూడా మిల్లర్లకు సహకరిస్తారని తెలిపారు.

ప్రభుత్వాలు మారినా రైతుల బాగుపడట్లేదు

రైతు, కట్ట వెంకట కళ్యాణ్,, పెంచికలదిన్నె..

ప్రభుత్వాలు ఎన్ని మారిన రైతు పరిస్థితి మారట్లేదని ఒక ఎకరా సాగు చేయడానికి 35 వేల రూపాయలు ఖర్చు చేసి మిల్లుల వద్దకు తీసుకువస్తే మిల్లర్లు అనేక సాకులు చెబుతూ రైతు లకు కుచ్చుటోపి పెడుతున్నారని ప్రజా ప్రతినిధులు , అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులను ఆదుకోవాలని కోరారు.

రైతులు హామీ పత్రంపై సంతకం చేయాల్సిందే..

తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు మిల్లర్లకు ధర విషయంలో హామీ పత్రాన్ని ఇవ్వాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. మిల్లర్లు నిర్ణయించిన ధరను రైతులు ఒప్పుకుంటునట్లుగా మిల్లుల వారు తయారు చేసిన అంగీకార పత్రం పై సంతకం చేయించుకుంటారు . హామీ పత్రం ఇవ్వడానికి రైతులు నిరాకరిస్తే మీ ధాన్యం మాకు అవసరం లేదంటూ కొర్రీలు పెడుతున్నారు. గత్యంతరం లేని రైతులు తమ బాధను అర్థం చేసుకునే పరిస్థితి ఎవరికి లేకపోవడంతో కొంతమంది రాజీ పడుతూ హామీ పత్రాలపై సంతకాలు చేయించు కుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే, అధికారుల ఆదేశాలు బేఖాతారు..

నియోజకవర్గ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తదితర అధికారులు మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదేశాలు బేఖాతారు చేయడంతో రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ లు మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఆదేశాలు ఇచ్చిన మరుసటిరోజే మిల్లర్లు కొనుగోలు చేయకపోవడం గమనర్హం..

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

సమగ్ర కుటుంబ సర్వేకి ప్రజలు సహకరించాలి

పెన్ పహాడ్ నవంబర్ 10 (జనంసాక్షి): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూర్యపేట జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఓటు హక్కు నమోదు స్పెషల్ క్యాంప్ ను ఆకస్మికంగా పరిశీలించారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ 2025 అనుసరించి ఈ నెల 9,10 రోజుల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి బూతు స్థాయి అధికారి (%దీ ా ా%)కు కేటాయించిన పోలింగ్ బూతులలో అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామంలోని పోలింగ్ బూత్ 137 ,138ను పరిశీలించారు. బూత్ స్థాయి అధికారిని కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారి వివరాలను ఓటరు జాబితాలో అభ్యంతరాలను, సవరణలను అలాగే పోలింగ్ స్టేషన్ ఓటర్ జాబితా నిర్వహణ గురించి తెలుసుకున్నారు. బి ఎల్ ఓ వద్ద ఉన్న రిజిస్టర్లు పరిశీలిం చారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన ధాన్యం, తరలించిన ధాన్యం వివరాలను రైతుల పేర్లను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని సూచించారు. అక్కడే ఉండి ఓ కుటుంబం సర్వే వివరాలను అధికారులు అడుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అఖిల్, విగ్నేష్, వజ్రమ్మ, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు గుణగంటి చంద్రకళ, లలిత ,శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా యాదవుల సదరు సమ్మేళనం..

ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్..

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 10 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సదరు సమ్మేళనం రాష్ట్ర పండుగ గుర్తించడంతో ఆదివారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వినాయక చౌరస్తా వద్ద సదరు సమ్మేళనాన్ని శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు. యాదవుల సదరు ఉత్సవం శ్రీకృష్ణుడు గోవులను రక్షించడానికి గోవర్ధనగిరి పర్వతాన్ని ఎత్తి గోవులను రక్షించాడని, అప్పటినుంచి సదరు సమ్మేళనం కొనసాగుతుందన్నారు.ఆనాటి నుంచి పశుసంపదను పెంచడంలో వాటిని పూజించడంలో యాదవులకు ఎవరు సాటిలైరని అన్నారు. సదరు సమ్మేళనాన్ని హైదరాబాద్ రాష్ట్రంలో మాత్రమే నిర్వహించే వారని, సదరు సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని యాదవ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ రెడ్డి సదరు ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ గుర్తించి, ఒక కోటి 50 లక్షల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. యాదవులు ఒకే వేదిక పైకి రావడం, సుఖ సంతోషాలను పంచుకుంటూ , పచ్చ సంపదను పూజించడం, పెంచడం, చేస్తారని దీపావళి పండుగ సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. యాదవులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యాదవులు, బీసీలు, ఇతరులు అందరూ ఒకరినొకరు గౌరవించుకొని మనం అన్ని రకాలుగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్, యాదవ సంగం రాష్ట్ర నాయకులు వట్టే జానయ్య యాదవ్, పిల్లి రామరాజు యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, తోటకూర జంగయ్య యాదవ్, అందేల లింగం యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టా విరేష్ యాదవ్, సీరమైన వెంకటేష్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, బెల్లీ చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, వడిచెర్ల కృష్ణ యాదవ్, యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, మధు యాదవ్ , కొత్తపల్లి ఆనంద్ యాదవ్, యాద మల్లయ్య యాదవ్, మర్రి పాండు యాదవ్ , యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తన కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్‌కు తెలిపిన కలెక్టర్

నల్లగొండ బ్యూరో,నవంబర్10,(జనంసాక్షి) : సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ కు తెలియజేశారు.సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా వివరాల నమోదుకై ఎన్యుమరేటర్ జిల్లా కలెక్టర్ ఇంటికి రాగా,జిల్లా కలెక్టర్ తన కుటుంబ పూర్తి వివరాలను ఆధారాలతో సహా ఎన్యుమరేటర్ కు తెలిపారు.నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్,తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 10(జనంసాక్షి): భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నారాయణగిరిలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ విధంగా వివరాలు సేకరిస్తున్నారనేది పరిశీలించి, సిబ్బంది ఎవరు కూడా నిర్లక్ష్యం వహించ కుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను అన్ని వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి లయన్స్ క్లబ్ వారి ఆత్మీయ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం, నవంబర్ 10 (జనంసాక్షి) : లయన్స్ క్లబ్ ప్రతినిధులు యోగి సూర్యనారాయణ నివాసమునందు లయన్స్ క్లబ్ వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన తేనేటివిందు, ఆయా సంస్థ ప్రతినిధుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.ఈ సమావేశంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు యోగి సూర్యనారాయణ,జగదీష్ గారు,అలిమ్ ఖాన్ ,హరిచంద్ర నాయక్, ఉమా శంకర్ నాయక్,గ్రీన్ భద్రాద్రి నరసింహ చారి,గంట కృష్ణ,సీతారామరెడ్డి,రమణ, సిహెచ్ రామలింగేశ్వర,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఉడతా రమేష్,నక్క వెంకన్న,దేవా, లక్ష్మీనారాయణ,దేశపు, పిల్లి రంగారెడ్డి ,బోర్ వీల్ రంగారెడ్డి ,గోళ్ల భూపతిరావు,భీమవరపు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

బీసి వసతి గృహ విద్యార్థులకు క్రీడలు

ఖమ్మం, (జనంసాక్షి) : కమిషనర్ బిసి వెల్ఫేర్ ఆదేశానుసారం జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారిని జి జ్యోతి ఆధ్వర్యంలో ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతిగృహము పాలేరు (ఖమ్మం)నందు వసతి గృహ విద్యార్థులకు క్రీడలను ఆదివారం నిర్వహించారు. వసతి గృహ సంక్షేమ అధికారి నెల్లూరి నాగేశ్వరరావు పర్యవేక్షణలో క్రీడా పోటీలు జరిగాయి. కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ ఏబిసిడివో శ్రీ ఎం ఈదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయాలుగా

లోలెవెల్ కాజ్ వేలు

నాంపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి): మండల పరిధిలోని రహదారులపై నిర్మించబడిన లోలెవెల్ బ్రిడ్జిలతో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వర్షాకాలంలో లో లెవెల్ బ్రిడ్జిపై నీరు నిలవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గట్ల మల్లేపల్లి పాఠశాల ముందు రెండు నెలల నుంచి నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రేవల్లి, చిట్లం పహాడ్, చిన్న మాదారం గానుగుపల్లి గ్రామాల్లో రోడ్లపై నిలిచిన నీటితో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. లో లెవెల్ బ్రిడ్జిపై ప్రయాణించేటప్పుడు వాహనాలు ఎక్కడ జారిపడి ప్రమాదాల బారిన పడుతామేమోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే లో లెవెల్ బ్రిడ్జిపై నిలిచిన నీటిని తొలగించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఆకుల ఆదిత్య ఎంపిక

రామన్నపేట, నవంబర్ 10 (జనంసాక్షి): స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి చెస్ పోటీలకు రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన ఆకుల వీరేష్ కుమారుడు ఆకుల ఆదిత్య అండర్ 17లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికయ్యాడు. ఈనెల 9వ తేదీన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆదిత్య మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. మధ్యప్రదేశ్ నర్మదాపురంలో ఈనెల 17 నుంచి 21 వరకు జరగనున్న జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొననున్నాడు. ఆదిత్య గతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు బహుమతులు అందుకున్నాడు.ప్రస్తుతం బొమ్మల రామారం మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదిత్య జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల మునిపంపుల గ్రామస్తులు, బొమ్మలరామారం టిఎస్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

ప్రజల నుండి ఎలాంటి డాక్యుమెంట్ల కొరకు బలవంతం చేయవద్దు

డేటా ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ బ్యూరో,నవంబర్10,(జనంసాక్షి) : ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇండ్ల సమగ్ర కుటుంబ సర్వేను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసే విధంగా సూపర్వైజర్లు,మండల ప్రత్యేక అధికారులు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ఆదివారం సాయంత్రం ఆమె అధికారులతో సమగ్ర కుటుంబ సర్వే పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.శని,ఆదివారాలు రెండు రోజులలో సర్వే చేయాల్సిన గృహాలు,చేసిన గృహాలు పర్సెంటజీ లతో సహా ఆమె సమీక్షించారు. మున్సిపాలిటీ స్థాయిలో గృహాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎన్యుమరేటర్లు సర్వే బాగా నిర్వహించారని,గ్రామీణ ప్రాంతంలో కొన్ని మండలాలలో తక్కువగా ఉందని,ఈ మండలాలు తప్పనిసరిగా సర్వేను వేగవంతంచేయాలని, సోమవారం నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో నిర్దేశించిన లక్ష్యంలో 25 నుండి 30 శాతం కవర్ చేయాలనిఆదేశించారు.అంతేకాక సర్వే నాణ్యతతో ఉండాలని, పూర్తి వివరాలు సేకరించాలని,ఎన్యుమరేటర్లు డాక్యుమెంట్ల కోసం ప్రజలను బలవంతం చేయవద్దని అన్నారు.ఈ రెండు రోజుల్లో చేసిన సర్వే,రానున్న వారం రోజుల్లో చేసే సర్వే లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.ముఖ్యంగా10 శాతం కన్నా తక్కువ సర్వే చేసిన మండలాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పాఠశాలలో ఉన్న టీచర్ల అందుబాటు ను దృష్టిలో ఉంచుకొని, ఎన్యుమరేటర్లు అంకితమై పనిచేయాలని చెప్పారు.సబ్ కలెక్టర్,ఆర్డీవోలు ప్రతి రోజు సర్వేపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించి సర్వే వేగవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సర్వేను సీరియస్ గా తీసుకోవాలని ఆమె కోరారు.డేటా ఎంట్రీ సైతం వేగవంతం చేయాలని అన్నారు.సూపర్వైజర్లు ఏరోజు సర్వే చేసిన ఫారాలను అదే రోజే ఎంపీడీవోకు అప్పగించాలని అన్నారు.అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు సర్వే పారాలలోని అన్ని కాలమ్స్ నింపాలని ఈ విషయంపై సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఫారాలు తీసుకునేటప్పుడు పరిశీలించి తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,ఆర్డీవోలు,మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు,తదితరులు ఈ టెలికాన్ఫరెన్సు కు హాజరయరు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఓటిపి,లింకులు అడగరు

- ప్రజలు చెప్పాల్సిన అవసరం లేదు: కలెక్టర్ ఇలా త్రిపాఠీ

నల్లగొండ బ్యూరో,నవంబర్10,(జనం సాక్షి) సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి ఎవరు ఓటీపీ లేదా లింకులు అడగరని,అలాగే ప్రజలు లింకులు, ఓటీపీలు చెప్పాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి లోని లక్ష్మీపురం,గాంధీనగర్ వీధులలో సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు సర్వే ఎలా చేస్తున్నారో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె ఎన్యుమరేటర్లకు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు.అనంతరం ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఎవరు ఎలాంటి ఓటీపీలు గాని, లింకులు కానీ అడగరని,అందువల్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని,ఎవరికి ఓటిపి లేదా లింకులు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రభుత్వము నియమించిన ఉపాధ్యాయులు మాత్రమే గుర్తింపు కార్డులు ధరించి సమాచారం కోసం ఇండ్లకు వస్తారని,సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని ఆమె కోరారు.సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని,రోజుకు కొన్ని ఇళ్ల చొప్పున కేటాయించుకొని వాటిని పూర్తి చేసేందుకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు లక్ష్యం నిర్దేశించుకోవాలని,అలాగే సర్వే పని నాణ్యతగా ఉండాలని అన్నారు.ఎక్కడ పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలతో సర్వే పారాలను నింపాలని చెప్పారు. ప్రజలు ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చే ముందు ప్రజలు ఆధార్,రేషన్ కార్డు, ధరణి వంటివి ముందే సిద్ధంగా ఉంచుకొని వివరాలు అందించాలని కోరారు.దామరచర్ల తహసిల్దార్ జవహర్ లాల్, ఎంపీడీవో మూర్తి,వాడపల్లి స్పెషల్ ఆఫీసర్ నాగరాజు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దినేష్,ఆర్ ఐ సురేందర్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

డిసెంబర్ 31.. పాన్, ఆధార్ లింక్ చివరి తేదీ!

న్యూఢిల్లీ, నవంబర్ 10 (జనంసాక్షి) : పాన్‌కార్డు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం బిగ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 31 లోపు పాన్‌కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని సూచించింది. లింక్ చేయకుంటే డిసెంబర్ 31 తర్వాత పాన్‌కార్డులు డీయాక్టివేట్ అవుతాయని తెలిపింది. ఆ తర్వాత తదుపరి లావాదేవీల్లో కస్టమర్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. అయితే కొన్ని ఫిన్‌టెక్ కంపెనీలు కస్టమర్ల పర్మిషన్ తీసుకోకుండా వారి ప్రొఫైల్‌లను క్రియేట్ చేయడానికి పాన్‌కార్డులో ఉన్న డేటాను యూజ్ చేసుకుంటున్నాయి. ఇవి ఆర్థిక మోసాలకు దారి తీస్తున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల పర్సనల్ ప్రైవసీని మిస్ యూజ్ చేయకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ రూల్ తీసుకొచ్చింది. కాగా పాన్‌కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చాలా సార్లు హెచ్చరించింది. అయినా కూడా కొంత మంది ఇంకా లింక్ చేసుకోలేదు. అటువంటి వారికోసం ఆదాయపు పన్ను శాఖ మరో అవకాశం కల్పించింది.

ఎంఎస్ఎంఈలకు రూ. 100 కోట్ల వరకు రుణాలు

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, నవంబర్ 10 (జనంసాక్షి) : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్ఎంఈ) ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి రూ. 100 కోట్ల వరకు పూచీకత్తు లేని రుణాలను ఇవ్వనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ రుణాలు కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్ ద్వారా లభిస్తాయని ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిసి దీన్ని అమలు చేస్తాయని చెప్పారు. బెంగళూరులో జరిగిన నేషనల్ ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో మాట్లాడిన ఆర్థిక మంత్రి.. త్వరలో కేబినెట్ కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఎంఎస్ఎంఈల సమస్యలను పరిష్కరించనున్నట్టు చెప్పారు. ఎంఎస్ఎంఈలు బ్యాంకుల నుంచి రుణాలు పొందుతాయని, టర్మ్ లోన్, ప్లాంట్, మెషినరీలకు రుణాలు అందడంలేదనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ రుణాలు తీసుకునేందుకు ఎలాంటి థర్డ్ పార్టీ గ్యారెంటీ అవసరంలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వమే 100 కోట్ల వరకు గ్యారెంటీ ఇస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు. కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్‌ను బ్యాంకులు అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు.

వీధి వ్యాపారి తెలివికి ఫిదా!

- ఈ కామర్స్ సంస్థలను భయపెడుతున్న చిరువ్యాపారులు

బెంగళూరు, నవంబర్ 10 (జనంసాక్షి) : బెంగళూరులో ఒక కొబ్బరి బొండాలు అమ్మే వ్యాపారి చేయటం ఇప్పుడు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. స్టార్టప్ కంపెనీల క్విక్ కామర్స్ సంస్థలు తమ యాప్స్ ద్వారా నిమిషాల్లో డార్క్ స్టోర్ల నుంచి వస్తువులను సరఫరా చేస్తుంటాయి. పైగా ఎక్కువసార్లు ఆఫర్లంటూ వస్తువుల రేట్లను బయటి కంటే ఎక్కువగా పెట్టి వాటిని తగ్గిస్తుంటాయి. వీటిని అధిగమించి ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ తన వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లాలని అనుకున్నాడు బెంగళూరులోని ఒక స్ట్రీట్ వెండార్. అమ్మేది కొబ్బరిబోండాలో కానీ ఐఐటీ గ్యాడ్యుయేట్లకు అతని ఆలోచన పెద్ద షాక్ ఇచ్చిందని చెప్పుకోవాలి. మార్కెట్లోని బడా క్విక్ కామర్స్ సంస్థలైన జెప్టో, బ్లింకిట్, బిగ్ బాస్కెట్ తన కంటే అధిక రేటుకు కొబ్బరి బొండాలు అమ్ముతున్నట్లు రేట్లతో సహా తన వ్యాపార స్థలం వద్ద బోర్డును పెట్టాడు. తాను వీరికంటే తక్కువకే బొండాలు విక్రయిస్తున్నట్లు అందులో వెల్లడించటంతో ఈ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

పోస్టులో వెల్లడించిన సమాచారం ప్రకారం జెప్టోలో ధర రూ.80, బ్లింకిట్‌లో ధర రూ.80, బిగ్‌బాస్కెట్‌లో ధర రూ.70 ఉందని అయితే తాను మాత్రం కొబ్బరికాయను ఒక్కోటి రూ.55కే విక్రయిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఈ వివరాలను ఇంగ్లీషులోరాసి ఉంచిన పోస్టర్ షాపు వద్ద గోడకు అతికించాడు. అతని ప్రకటన పీక్ బెంగళూరులో షేర్ చేయబడింది. ఫాస్ట్ ట్రేడ్ రోడ్డు పక్కన కొబ్బరి విక్రయదారులను ప్రభావితం చేస్తుందా? అనే టైటిల్‌తో షేర్ చేశారు. ఈ పోస్ట్ నవంబర్ 7న ప్రచురించబడగా సోషల్ మీడియాలో ప్రస్తుతం దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై ట్విట్టర్లో సైతం చాలా మంది స్పందిస్తూ కొబ్బరికాయకు రూ.50 ధర కూడా చాలా ఎక్కువేనని అంటున్నారు. మరికొందరైతే దిల్లీలో రోడ్డుపక్కన వ్యాపారులు రూ.80కి విక్రయిస్తున్నారని మరికొందరు కామెంట్లలో పేర్కొన్నారు. చాలా మంది చిన్న వ్యాపారులను రక్షించాలని వారి నిజాయితీని గౌరవించాలని అంటున్నారు. బడా కార్పొరేట్ కంపెనీల నుంచి చిన్న వ్యాపారులను కాపాడాలని అభిప్రాయపడుతున్నారు.



పెప్సికో, హిందుస్తాన్ యూనీలివర్ నాసిరకం ఉత్పత్తులు

న్యూఢిల్లీ, నవంబర్ 10 (జనంసాక్షి) : అమెరికాకు చెందిన వ్యాపార దిగ్గజాలు పెప్సికో, హిందుస్థాన్ యూనీలివర్ అనేక వ్యాపారాల్లో వివిధ ఉత్పత్తులను భారతదేశంలో విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. చాలా మంది ఈ కంపెనీలు ఉత్పత్తులను నిరంతరం వినియోగిస్తూనే ఉంటాం. కొత్తగా వెలుగులోకి వచ్చిన నివేదిక ప్రకారం ఇవి సంపన్న దేశాల్లో ఉత్పత్తుల క్వాలిటీతో పోల్చితే భారతదేశంలో నాసిరకం పోషక విలువలు కలిగిన ఉత్పత్తులను విక్రయిస్తున్నాయని తేలింది. లాభాపేక్షలేని గ్లోబల్ సంస్థ యాక్సెస్ టు న్యూట్రిషన్ ఇనిషియేటివ్ (ఏటీఎన్ఐ) ఈ విషయాలు వెలుగులోకి తెచ్చింది. ఇవి అంతర్జాతీయ బ్రాండ్‌లతో పాటు, తక్కువ-ఆదాయ మార్కెట్‌లలో గణనీయంగా తక్కువ ఆరోగ్య రేటింగ్‌లతో ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నాయని కనుగొంది. దీనికి ముందు నెస్లే బేబీ పుడ్స్ విషయంలో షుగర్ క్వాలిటీ గురించి కూడా షాకింగ్ విషయాలు బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. పరిశోధనలో పోషకాహార ప్రమాణాలలో పూర్తి అసమానతను వెల్లడి చేసిందని రాయిటర్స్ నివేదించింది. పేద దేశాల్లో విక్రయించే ఉత్పత్తులు హెల్త్ స్టార్ రేటింగ్ సిస్టమ్‌లో సగటున 5కి 1.8 స్కోర్‌ను సాధించాయని వెల్లడైంది. ఇదే క్రమంలో అదే బ్రాండ్ ఉత్పత్తులకు హెల్త్ స్టార్ రేటింగ్ సగటున 2.3గా ఉన్నట్లు రీసెర్చ్ వెల్లడించింది. ఇండియా, పాకిస్తాన్, నైజీరియా, ఫిలిప్పీన్స్ వంటి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో పాటు, తక్కువ పోషక విలువ కలిగిన ఉత్పత్తులను పొందుతున్నట్లు కనిపిస్తోంది. పెప్సికో, యూనిలీవర్, డానోన్, నెస్లేతో సహా 30 ప్రధాన ఆహార కంపెనీలను అంచనా వేసిన ఏటీఎన్ఐ సూచిక, సంపన్న, తక్కువ-ఆదాయ దేశాలలో విక్రయించే ఉత్పత్తుల మధ్య తేడాను గుర్తించడం ఇదే మొదటిది కావటం గమనార్హం.

రీసెర్చ్ ఫైండింగ్స్ ప్రకారం కంపెనీల ఒకే రకమైన ఉత్పత్తులకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి అభివృద్ధి చేయబడిన హెల్త్ స్టార్ రేటింగ్ సిస్టమ్ 3.5 కంటే ఎక్కువ స్కోర్‌ను "ఆరోగ్యకరమైనది"గా పరిగణిస్తుంది. కార్పొరేట్ కంపెనీల ద్వంద్వ ప్రమాణాల గురించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరిగిపోతున్నాయి. భారత్ వంటి అధిక జనసాంద్రత కలిగిన దేశాల్లో కంపెనీల ఉత్పత్తులు అధికంగా వినియోగించబడుతున్న వేళ ఈ రిపోర్ట్ చాలా మంది సామాన్య మధ్యతరగతి భారతీయులను ఆందోళనకు గురిచేస్తోంది. దీని ప్రకారం మల్టీనేషనల్ ఆహార కంపెనీలు అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో పోషక సమానత్వం కంటే లాభాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడవుతోంది. ఈ రిపోర్టు బయటకు రావటంతో చాలా మంది భారత ప్రభుత్వం ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని కోరుతున్నారు. మల్టీనేషనల్ కంపెనీల వైఖరి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వారు అంటున్నారు.

జాతీయం అంతర్జాతీయం

జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడి..

- ఆర్మీ అధికారి మృతి
- ముగ్గురు జవాన్లకు గాయాలు

శ్రీనగర్, నవంబర్ 10 (జనంసాక్షి) : శ్రీనగర్: ఆర్మీ జవాన్లు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఒక ఆర్మీ అధికారి మరణించగా ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. జమ్ముకశ్మీర్‌లోని కిష్ట్వార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మారుమూల అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు, ఆర్మీ జవాన్ల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 2 పారా (స్పెషల్ ఫోర్సెస్)కు చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీవో) నాయబ్ సుబేదార్ రాకేష్ కుమార్ మరణించినట్లు ఆర్మీ వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. మరో ముగ్గురు కమాండోలు గాయపడినట్లు పేర్కొంది. కిష్ట్వార్‌లో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌లో భాగమైన నాయబ్ సుబేదార్ రాకేష్ కుమార్ ఎంతో ధైర్యంతో ఉగ్రవాదులతో పోరాడి అమరుడైనట్లు వైట్ నైట్ కార్ప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ వెల్లడించింది. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొంది. ఇద్దరు విలేజ్ డిఫెన్స్ గార్డులైన నజీర్ అహ్మద్, కుల్దీప్ కుమార్‌ను ఉగ్రవాదులు కాల్చి చంపారు. దీంతో జమ్ముకశ్మీర్ పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా కిష్ట్వార్ అడవులలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అక్కడ దాక్కున్న ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరుపుడంతో ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి.

ఖలిస్థానీ ఉగ్రవాది అరెస్ట్

ఒట్టావా, నవంబర్ 10 (జనంసాక్షి) : ఖలిస్థానీ ఉగ్రవాది, భారత్‌లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్‌లో ఒకడైన అర్ష్ దల్లా అలియాస్ అర్ష్‌దీప్ సింగ్‌ను కెనడా పోలీసులు అరెస్టు చేశారు. అక్టోబరు 27న మిల్టన్ పట్టణంలో జరిగిన కాల్పుల సంఘటనలో అతడి పాత్ర ఉందన్న అనుమానంతో అరెస్ట్ చేసినట్లు సమాచారం. భారత భద్రతా సంస్థలు కూడా అర్ష్ దల్లా అరెస్ట్‌ను ధృవీకరించాయి. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన అర్ష్ దల్లా రాష్ట్రంలో అనేక హత్యలు, నేరాలకు పాల్పడ్డాడు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో కాంగ్రెస్ నేత బల్జీందర్ సింగ్ బల్లి హత్యకు బాధ్యత వహించాడు. బల్జిందర్ సింగ్ తన భవిష్యత్తును నాశనం చేశాడని, తనను గ్యాంగ్‌స్టర్ల ప్రపంచంలోకి నెట్టాడని దల్లా ఆరోపించాడు. తన తల్లి పోలీసు కస్టడీ వెనుక ఆ కాంగ్రెస్ నేత హస్తం ఉందని, అందుకే ప్రతీకారం తీర్చుకున్నట్లు ఒక పోస్ట్‌లో పేర్కొన్నాడు. మరోవైపు భారత్‌లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అయిన అర్ష్ దల్లా, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) జారీ చేసిన తీవ్రవాదుల జాబితాలో కూడా ఉన్నాడు. భారత్‌లో పలు నేర కార్యకలాపాలకు పాల్పడుతున్న అతడు తన భార్యతో కలిసి కెనడాలో నివసిస్తున్నాడు. హతమైన ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ వారసుడైన అర్ష్ దల్లా, ఖలిస్థానీ టైగర్ ఫోర్స్ తాత్కాలిక చీఫ్‌గా వ్యవహరిస్తున్నాడు.

అరిజోనాలోనూ ట్రంప్ హవా..

- ఏడు స్వింగ్ స్టేట్స్‌లోనూ జయభేరి

వాషింగ్టన్, నవంబర్ 10 (జనంసాక్షి) : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ రికార్డు విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆదేశ 132 ఏండ్ల చరిత్రలో నాలుగేండ్ల విరామం తర్వాత తిరిగి ప్రెసిడెంట్ కాబోతున్న రెండో వ్యక్తిగా ఇప్పటికే చరిత్ర సృష్టించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలోకి దిగిన ట్రంప్ చివరి లెక్కింపు జరిగిన అరిజోనా రాష్ట్రంలోనూ పైచేయి సాధించారు. అంతేకాదు ఏకంగా ఏడు స్వింగ్ స్టేట్స్‌లోనూ ఆయన జయభేరి మోగించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో చివరి ఫలితం కూడా ట్రంప్ వశమైంది. గ్రాండ్ కానియన్ స్టేట్ అయిన అరిజోనాలో 11 ఎలక్టోరల్ ఓట్లు ఉండగా ట్రంప్ కైవసం చేసకున్నారు. దాంతో, అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లు కొల్లగొట్టగా.. డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లకే పరిమితం అయింది. ఈసారి అంచనాలకు మించి స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ హవా కొనసాగింది. ఈ స్టేట్స్‌లో ప్రధానమైన పెన్నిసిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్‌తో గెలుపొంది ఇప్పటికే స్పష్టమైన ఆధిక్యం సాధించిన ట్రంప్ అరిజోనాలోనూ విజయంతో తన ప్రాబల్యాన్ని చాటారు.

20న ప్రమాణ స్వీకారం

అమెరికాకు రెండో దఫా అధ్యక్షుడిగా ట్రంప్ వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌లో ఆయన యూఎస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 2016లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్ష పీఠం అధిరోహించారు. అయితే.. నాలుగేండ్ల తర్వాత డెమొక్రాటిక్ అభ్యర్థి జో బైడెన్ చేతిలో ఓటమి పాలైన ట్రంప్ ఈసారి ప్రచారంలో దూకుడు కొనసాగించారు. బైడెన్ వైదొలగడంతో రేసులోకి వచ్చిన కమలా హ్యారిస్‌కు దీటుగా ప్రసంగాలు చేస్తూ.. డిబేట్‌లోనూ ఆమెపై ట్రంప్ పైచేయి సాధించారు. అమెరికన్లకే తొలి ప్రాధాన్యం ఇస్తాను, యుద్ధాలను ఆపేస్తాను, వలసలను అడ్డుకుంటాను.. అనే నినాదాలతో బరిలోకి దిగిన ట్రంప్ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విధంగా జయభేరి మోగించారు.

ఆప్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత

న్యూఢిల్లీ, నవంబర్ 10 (జనంసాక్షి) : కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ నేత ఆ పార్టీని వీడారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. అయితే దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత మతీన్ అహ్మద్ ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. 1993 నుంచి 2013 వరకు ఢిల్లీలోని సీలంపూర్ స్థానం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్ స్థానం నుంచి ఆప్ తరుపున ఆయన పోటీ చేయనున్నట్లు తెలుస్తున్నది. మతీన్ అహ్మద్ ఆప్‌లో చేరడాన్ని అరవింద్ కేజ్రీవాల్ స్వాగతించారు. ఆలస్యమైనప్పటికీ ఆయన సరైన పార్టీలో చేరారని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయన ప్రముఖమైన వ్యక్తి అని కొనియాడారు. మరోవైపు మతీన్ అహ్మద్ కుమారుడు చౌదరి జుబేర్ అహ్మద్, ఆయన భార్య, కాంగ్రెస్ కౌన్సిలర్ అయిన షగుఫ్తా చౌదరి అక్టోబర్‌లో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు.

80 వేల డాలర్ల చేరువలో బిట్ కాయిన్!

వాషింగ్టన్, నవంబర్ 10 (జనంసాక్షి) : బిట్‌కాయిన్ క్రిప్టో కరెన్సీ మేజర్ బిట్ కాయిన్ తొలిసారి 80 వేల డాలర్లకు చేరువలోకి వచ్చి చేరింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో డిజిటల్ అసెట్స్‌కు మద్దతు లభిస్తుందని భావిస్తున్నారు. ఆదివారం ట్రేడింగ్‌లో బిట్ కాయిన్ అసాధారణ రీతిలో 4.3 శాతం పుంజుకుని 79,771 డాలర్లకు చేరుకున్నది. సింగపూర్ మార్కెట్లో ఆదివారం మధ్యాహ్నం 2.05 గంటల వరకూ 79 వేల డాలర్లకు సమీపాన నిలిచింది. కార్నాడో, మీమ్ క్రాడ్ ఫేవరెట్ డోజ్ కాయిన్ కూడా పుంజుకున్నాయి. 2024లో బిట్ కాయిన్ విలువ సుమారు 90 శాతం పెరిగింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించడంతోపాటు డెడికేటెడ్ యూఎస్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ డిమాండ్ పెరగడం బిట్ కాయిన్ విలువ వృద్ధి చెందడానికి కారణమైంది.

పరారీలో తమిళ నటి కస్తూరి..

చెన్నయ్, నవంబర్ 10 (జనంసాక్షి) : తెలుగు వారిని కించపరిచే వ్యాఖ్యలు చేసిన తమిళ నటి కస్తూరి పరారీలో ఉన్నారు. ఆమె ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ చేసి ఉంది. ఇంటికి తాళం వేసింది. దాంతో ఈ కేసులో కస్తూరికి సమన్‌లు ఇవ్వడం పోలీసులకు కష్టంగా మారింది. కొద్ది రోజుల క్రితం నటి కస్తూరి తెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఓ రాజకీయ సభలో ఆమె తెలుగు వారిని కించపరుస్తూ మాట్లాడారు. ఆమె వ్యాఖ్యలపై తెలుగు సంఘాలు మండిపడ్డాయి. దాంతో ఆమె తన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. తాను తెలుగు వారిని కించపరిచే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని ప్రకటించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మూడు రోజుల క్రితం కస్తూరిపై చెన్నైలో ఇదే విషయమై కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు ఆమెకు సమన్‌లు అందజేసేందుకు పోలీసులు ఇంటికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో ఫోన్ చేశారు. ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చింది. దాంతో నటి కస్తూరి పారిపోయారన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆమె ఎక్కడుందనే విషయంలో స్పష్టమైన సమాచారం లేదు. అన్నమయ్య సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కస్తూరి ఆ తర్వాత పలు సినిమాల్లో నటించారు. ఓ తెలుగు సీరియల్‌లోనూ లీడ్ రోల్ పోషించి మంచి గుర్తింపు పొందారు. అందుకే తెలుగులో అవకాశాలు పొందుతూ తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమేంటని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల నటి కస్తూరీ ఓ రాజకీయ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె.. 'తమిళనాడులో అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు తెలుగువారు వచ్చేవారు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

పార్టీ కార్యాలయంలో బీజేపీ కార్యకర్త మృతదేహం

- ఒక మహిళ అరెస్ట్

కోల్‌కతా: అదృశ్యమైన బీజేపీ కార్యకర్త ఆ పార్టీ కార్యాలయంలో హత్యకు గురయ్యాడు. పార్టీ ఆఫీస్ డోర్ పగులగొట్టిన పోలీసులు లోపలకు వెళ్లి చూడగా రక్తం చారలతో ఉన్న అతడి మృతదేహం కనిపించింది. బీజేపీ కార్యకర్త హత్యకు సంబంధించి ఒక మహిళను అరెస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఉస్థికి చెందిన బీజేపీ కార్యకర్త పృథ్వీరాజ్ నస్కర్ ఆ జిల్లాలో పార్టీకి చెందిన సోషల్ మీడియా ఖాతాలను నిర్వహిస్తున్నాడు. నవంబర్ 5 నుంచి అతడు కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు శుక్రవారం రాత్రి బీజేపీ పార్టీ కార్యాలయంలో లోపల నుంచి లాక్ వేసి ఉన్న ఒక డోర్‌ను పగులగొట్టారు. లోపలకు వెళ్లి చూడగా రక్తంతో తడిసిన పృథ్వీరాజ్ నస్కర్ మృతదేహం కనిపించింది. ఆయన మొబైల్ ఫోన్ కాల్స్ డేటాను పరిశీలించిన తర్వాత ఒక మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఆ మహిళను ప్రశ్నించగా పృథ్వీరాజ్‌తో ఘర్షణ సందర్భంగా పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసినట్లు ఒప్పుకున్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఆమె ఎందుకు హత్య చేసింది, మృతుడితో ఆ మహిళకు ఉన్న సంబంధంపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
11.11.2024

సంక్షిప్తంగా..

సర్వేను పరిశీలించిన అరుణశ్రీ..

గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం నగరపాలక సంస్థ పరిధి 50వ డివిజన్ లక్ష్మీనగర్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణశ్రీ ఆదివారం పరిశీలించారు.ఆమె వెంట మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులున్నారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గోదావరిఖని పట్టణంలోని సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రభాత నడక, వ్యాయామం చేయడానికి నిత్యం వందలాది మంది వస్తూ ఉంటారు. అందులో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సింగరేణి అధికారులు, కార్మికులు, క్రీడాకారులు, పోలీస్ లు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, యువకులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా గ్రౌండ్‌కు వచ్చే వాకర్స్ అందరిని కలిపి వాకర్స్ అసోసియేషన్‌గా ఏర్పడ్డారు.తమలో ఎవరికైనా ఏ ఆపద వస్తే ఆర్థికంగా ఆదుకోవడానికి వారు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారు. అంతేకాకుండా పట్టణంలో ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆదుకోవాలని తలంపుతో ఇప్పటికే వారు పలు సేవా కార్యక్రమాలను చేశారు.అందులో భాగంగా గోదావరిఖని పట్టణంలో వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్న శశి ప్రసాద్ అనారోగ్యానికి గురయ్యారు.అతని రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ చేయించు కుంటున్నాడు దీనమైన పరిస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న వాకర్స్ అందరూ కలిసి నగదు జమ చేసి ఆదివారం అందించారు.దాదాపు రూ.43 వేలను శశిప్రసాద్ కుటుంబానికి అందజేశారు.వాకర్స్ చేస్తున్న సమాజ సేవను ప్రతి ఒక్కరు కొనియాడారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

కోనరావుపేట(జనంసాక్షి): మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన మాదాసు రాజేష్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ మండల, జిల్లా నాయకులు పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 50కేజీల బియ్యం అందించారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యకర్ బాలాజీ, మండల ఉపాధ్యక్షుడు నందగిరి నారాయణ, మండల శక్తి కేంద్రం ఇంచార్జి దుర్గం తిరుపతి,బీజేవైఎం గ్రామాధ్యక్షుడు తాళ్లపల్లి సుమన్, సీనియర్ కార్యకర్తలు పిల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి విజయ్, నాగుల మల్లేశం, సురేష్ అభిషేక్ విజయ్ పాల్గొన్నారు

స్వచ్ఛంధంగా వివరాలివ్వండి

ప్రభుత్వ పథకాలు పొందండి.. సమగ్ర సర్వేకు వివరాలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): తెలంగాణ లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు కుల గణన సర్వేలో భాగంగా సర్వే ఎన్యుమరేటర్లు ఆదివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. షబ్బీర్ అలీ స్వయంగా తమ కుటుంబ వివరాలను తెలిపారు. ఈ సర్వేను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వారి బృందం ఆర్డీవో ఎమ్మార్వో పర్యవేక్షణలో ఎన్యుమరేటర్, సూపర్‌వైజర్. సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కొందరు సమగ్ర సర్వే పైన లేని పోనీ అపోహలు సృష్టిస్తున్నారని,అందరూ స్వచ్ఛందంగా తమ తమ వివరాలను తెలియపరచి ప్రభుత్వ పథకాలను పొందాలన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ లో రాహుల్ గాంధీ ప్రోత్బలంతో దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే అన్నారు..సర్వే వివరాల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయనుందనిఅన్నారు. ప్రణాళిక

బద్ధంగా ఇంటింటి సర్వేను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే కోసం చేస్తున్న సన్నాహాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించాలన్నారు.ఎన్యుమారేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సరైన వివరాలు తీసుకోవాలని కుటుంబ సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కుల సర్వేను పక్కాగా నిర్వహించాలని సూచించారు. దాదాపు లక్ష మంది అధికారులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పట్టణంలో ని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్‌అలీ కామా రెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్య మంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో ఆదివారం దాదాపు 150 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. వైద్య చికిత్స పొందిన బాధితులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇళ్లు కాలిపోయిన బాధితులు ఆర్థిక సహాయం

పట్టణంలోని గోసంగి కాలోనికి చెందిన నర్సవ్వ అనే నిరుపేద మహిళ ఇల్లు షార్ట్ సర్క్యూట్తో కాలిపోవడం వలన వాళ్లు రోడ్డున పడ్డారు. సహాయం కోసం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వద్దకు రాగా షబ్బీర్ అలీ వారికీ ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సమగ్ర సర్వే జరిగిన తర్వాత ఇంద్రమ్మ ఇంటి పథకం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

దళితుల పేరుతో రాజకీయాలా!

- కౌశిక్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకో ..
- సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకోం
- దళిత బంధు బాధితులతో కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం.
- పథకంపేరుతో మీ ఎమ్మెల్యేలు, మంత్రులు కమిషన్లు తీసుకోలేదా!
- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్

కరీంనగర్‌బ్యూరో,కరీంనగర్ ప్రతినిధి , (జనంసాక్షి): దళితుల పేరు మీద రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని దళితులను అడుగడుగునా మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని కౌశిక్ రెడ్డి శృతిమించి మాట్లాడితే సహించేది లేదని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గానీ బిఆర్ఎస్ నాయకులకు గానీ లేదని దళిత ముఖ్యమంత్రి నినాదంతో ఆనాడు గద్దెనెక్కిన కేసీఆర్, టిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులను మోసం చేస్తూనే వచ్చారని ఆయన అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసిన మాట వాస్తవం కాదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దళిత బంధు పథకం తీసుకువచ్చింది టిఆర్ఎస్ పార్టీ అని ఆ పథకంలో మొదటి విడత రెండో విడత అన్న అంశమే లేదని ఒకేసారి దళితుల ఖాతాలో డబ్బులు జమ చేస్తానని ప్రగల్భాలు పలికిన టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రెండో విడత దళిత బంధు కోసం ఉద్యమాలు చేయడం

సిగ్గుచేటుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కమిషన్లకు కక్కుర్తి పడి కాలేశ్వరం ప్రాజెక్టుకు దారిమళ్లించి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఉద్యమాలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఆనాడు ఎమ్మెల్సీగా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి ఎందుకు రెండో విడత దళిత బంధు ఇప్పించలేదని ఈరోజు దళితుల గురించి మాట్లాడడానికి సిగ్గు లేదా అని ఆయన ప్రశ్నించారు. వచ్చే వారంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత బంధు బాధితులతో కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఇంకొకసారి కాం గ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే భౌతిక దాడులకు కూడా సిద్ధమని ఆయన తెలియజేశారు. కౌశిక్ రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం మర్చిపోవద్దని కాంగ్రెస్ పార్టీ లేకపోతే ఈరోజు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గా కాదు కదా కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవడానికి అనర్హుడని ఆయన అన్నారు.డ్రామాలు కట్టబెట్టి నియోజకవర్గ అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించమని దళితుల చేతిలో దెబ్బలు తినే రోజులు త్వరలోనే వస్తాయన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వెన్నరాజ మల్లయ్య, జిల్లా కన్వీనర్లు జీడి రమేష్, హస్తపురం తిరుపతి, సానాది వెంకటేష్, మండల అధ్యక్షులు సాయిలు, అందమేకలశరాములు, మెరుగు సంపత్, దళిత కాంగ్రెస్ నాయకులు దండి రవీందర్ యనమల మంజుల, ములకల కవిత హస్త పురం తిరుమల, తంగేళ్ల కిరణ్, గాలి అనిల్, మంద మహేష్, రాజ్ కుమార్, లింగంపల్లి లక్ష్మణ్, అక్కపల్లి మల్లేశం, మహేందర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొలంలో సీఎం రేవంత్ ముఖచిత్రం

కరీంనగర్ ప్రతినిది(జనంసాక్షి): కొత్తపల్లి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో మానకొండూరు నియోజకవర్గం లోని పచ్చునూరులో రేవంత్ రెడ్డి ఫోటోతో కూడిన పొలాన్ని పరిశీలించారు. వరి పొలాన్ని సాగుచేసిన చేసిన రైతు రాజమల్లు తో మాట్లాడి ఇట్టి ఆలోచన చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యం కు ధన్యవాదములు చెబుతూ, ఎమ్మెల్యే ఆలోచన చాలా మంచి ఆలోచనని, ఇట్టి విధానం ఎంతో సంతోషకరమని, ఎటువంటి కాలుష్యం లేకుండా పొలంలో రేవంత్ రెడ్డి బొమ్మ వేయడం అనేది చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కార్యదర్శి రంగానాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి నాయక్, రవి నాయక్, స్థానిక నాయకులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే 'సంకల్ప్ పత్ర'

రాష్ట్రాన్ని వికసిత్ మహారాష్ట్రగా మార్చేందుకు రోడ్ మ్యాప్‌ను రూపొందించామన్నారు.

భాజపా సంకల్ప్ పత్రలో కీలక హామీలివే..

లడ్కీ బెహన్ స్కీమ్ కింద నెలవారీ ఇస్తున్న మొత్తాన్ని రూ.1500 నుంచి రూ.2100కు పెంపు వ్యవసాయ రుణాలు మాఫీ, ఆహార భద్రతకు హామీ, నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు చర్యలు వృద్ధాప్య పింఛనును రూ.2100కు పెంపు యువతకు 25లక్షల కొత్త ఉద్యోగాల కల్పన, రాష్ట్రంలో పది లక్షల మంది విద్యార్థులకు నెలకు రూ.10వేలు చొప్పున స్టైఫండ్ 45వేల గ్రామాలకు కొత్త రోడ్ల నిర్మాణం పునరుత్పాదక ఇంధనంపై దృష్టిసారిస్తూ విద్యుత్ బిల్లులను 30శాతం మేర తగ్గింపు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో విజన్ మహారాష్ట్ర 2028 విడుదల మహారాష్ట్రను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం 2027నాటికి రాష్ట్రంలో 50లక్షల మంది మహిళలను లక్షాధికారుల్ని చేయడం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏఐ శిక్షణ, నైపుణ్య గణన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మద్దతు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రజలకు ఆరోగ్య బీమా 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది.

ఎన్టీపీసీకి మూడు అవార్డులు

- ఇదే వరవడిన ఇకముందు కూడా చూపించాలి
- అధికారులను అభినందించిన కేదార్‌రంజన్ పాండు..

గోదావరిఖని, జనంసాక్షి: ఎన్టీపీసీ-రామగుండం పీఆర్‌సీఎల్ కొలేటరల్ అవార్డ్స్-2024లో మూడు ప్రతిష్టాత్మక విజయాలతో మెరిసింది. ఎన్టీపీసీ-రామగుండం గర్వించదగ్గ తరుణంలో సంస్థ పీఆర్‌సీఎల్ కొలేటరల్ అవార్డ్స్-2024లో మూడు విశిష్ట అవార్డులతో సత్కరించింది. అవార్డుల వేడుక ఈ నెల9న కర్ణాటకలోని మంగళూరులోని మోతీమహల్‌లో జరిగింది.ఈ ప్రశంసలలో అంతర్గత కమ్యూనికేషన్ ప్రచారానికి గోల్డ్ అవార్డు, కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎక్సలెన్స్‌లో కాంస్య అవార్డు,మ్యూజిక్ వీడియో విభాగంలో కన్సోలేషన్ అవార్డు ఉన్నాయి. ఎన్టీపీసీ ఆర్ఈసీ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ రామగుండం అండ్ తెలంగాణ మొత్తం టీమ్‌ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఎత్తులు సాధించేలా ప్రోత్సహించారు.ఈ అవార్డులు విస్తృత శ్రేణి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో అన్ని వాటాదారులతో ప్రభావవంతంగా పాల్గొనడంలో ఎన్టీపీసీ-రామగుండం అంకితభావం..వినూత్న స్ఫూర్తిని నొక్కి చెప్పారు. ఈ అవార్డులను ప్రముఖ నటుడు, దర్శకుడు, నిర్మాత రవికిరణ్‌తో పాటు కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.కృష్ణభట్ అందజేశారు.ఎన్‌టీపీసీ రామగుండం తరఫున కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ రూపాలీ రంజన్ సంస్థ తరఫున అవార్డులు అందుకున్నారు.ఈ విజయాలు దాని ఉద్యోగులు..వాటాదారులతో ప్రతిధ్వనించడమే కాకుండా పరిశ్రమలోని కార్పొరేట్ కమ్యూనికేషన్ ప్రమాణాలను కూడా పెంచే ప్రభావవంతమైన కమ్యూనికేషన్ ప్రచారాలను రూపొందించడంలో ఎన్టీపీసీ-రామగుండం అవిశ్రాంత ప్రయత్నాలను చేస్తుందన్నారు.ఈ గుర్తింపు సుస్థిర వృద్ధికి పారదర్శకమైన..ప్రభావవంతమైనకమ్యూనికేషన్‌ను పెంపొందించడానికి కట్టుబడి ఎన్టీపీసీ రంగంలో అగ్రగామిగా ఉన్న ఎన్టీపీసీ-రామగుండం కీర్తిని మరింత సుస్థిరం చేయాలని సూచించారు.

నేత కార్మికులవి ప్రభుత్వ హత్యలే..

టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్ నవంబర్ 10 (జనంసాక్షి) పవర్లూమ్ కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి అన్నారు శనివారం సాయంత్రం సిరిసిల్లలో ఆత్మహత్యలకు పాల్పడిన బైరి అమర్ స్రవంతిల దంపతుల కుటుంబాన్ని ఆదివారం ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమ సంస్కారాలకు గాను 20వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా జిందం చక్రపాణి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నేత కార్మికుల ఉపాధి కొరకే బతుకమ్మ చీరల తయారీ కార్యక్రమాన్ని చేపట్టి నేత కార్మికులను ఆదుకుందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి ఉపాధి కల్పించక పోవడంతోనే వస్త్ర పరిశ్రమలు మూతపడి

కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉపాధి కల్పించాలని కోరారు. ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణమన్నారు. ఈయన వెంట కౌన్సిలర్ లు అన్నారం శ్రీనివాస్, గంట్యాల శ్రీనివాస్, రాపెల్లి లక్ష్మీనారాయణ, మ్యాన రవి, గుండ్లపల్లి పూర్ణచందర్, దార్ల సందీప్, వెంగళ శ్రీనివాస్, గాజుల బాలయ్య, దిడ్డిరాజు తదితరులు ఉన్నారు.

కర్రసాముతో మహిళల్లో ఆత్మస్థైర్యం

హెల్పింగ్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు పున్నం చందర్

సిరిసిల్ల టౌన్ నవంబర్ 10 (జనం సాక్షి) మహిళల్లో ఆత్మస్థైర్యంపెంపొందించేందుకు కర్ర సాము శిక్షణ ఉపయోగపడుతుందని హెల్పింగ్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు డాక్టర్ కే పున్నంచందర్ అన్నారు హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ , స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్లలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో రెండవ విడత కర్ర సాము శిక్షణా శిబిరం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే పున్నం చందర్ మాట్లాడుతూ బాలికలు, మహిళల్లో ఆత్మరక్షణ తో పాటు ఆత్మవిశ్వాసం, మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు.నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదురించే ధైర్యం కర్ర సాము ద్వారా వస్తుందని తెలిపారు. ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని మహిళలో నింపడమే లక్ష్యంగా కర్ర సాము శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చేందుకు హెల్పింగ్ హార్ట్స్ ముందుకు రావడంఅభినందనీయమని అన్నారు.నిరంతర శిక్షణా కార్యక్రమంగా కర్ర సాము మహిళల కోసం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్ మాట్లాడుతూ మహిళలపై దాడులు జరిగినప్పుడు కర్ర ఆయుధంగా ఉపయోగించి రక్షణ పొందే అవకాశం కర్ర సాము కల్పిస్తుందని అన్నారు.మాస్టర్ వడ్నాల శ్రీనివాస్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల తిరుమల, కౌసల్య, మౌనిక, కర్ర సాము సాధకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉర్దూ అకాడమి చైర్మన్‌కు

ఘన సన్మానం

తాహెర్ బీన్ హందన్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 10 (జనంసాక్షి) : తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బీన్ హందన్ శనివారం రోజు కరీంనగర్ నగరానికి

తొలి సారిగా ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ఉర్దూ (ముషాయిరా) కు వచ్చినారు. ఆదివారం రోజు కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్ అబ్బాయి వివాహానికి ముందు రోజూ వారి ఇంటికి రావడం జరిగింది. ఈ సందర్భంగా వారికి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందన్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ చైర్మన్ ఎస్ కె అక్బర్ ఆలీ, సమద్ నవాబ్, నెహల్ అహ్మద్దది లాయిక్ ఖాద్రీ, మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ కలిముద్దీన్ తదితరులు ఉన్నారు.

బిజెపి కార్పోరేట్ విధానాలు విడనాడాలి

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

పెద్దపల్లి,నవంబర్ 10(జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద పెద్దపల్లి జిల్లా సిపిఎం పార్టీ నాయకులతో కలిసి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాల మూలంగా నిత్యవసర సరుకుల వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీనితోసామాన్య,సామాన్య, మధ్య తరగతి, పేద ప్రజలు బ్రతకడం కష్టంగా మారిందని అన్నారు. ధరల పెరుగుదలకు పన్నుల విధానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరి కారణమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని, లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్,జి రాములు, పి,ఆశయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు,జిల్లా కమిటీ సభ్యులు సీపెల్లి రవీందర్,కల్లెపల్లి అశోక్ సిపిఎం పెద్దపల్లి మండల కార్యదర్శి ,నాయకులు మొదుంపల్లి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



పొంచి ఉన్న ప్రమాదం

విద్యుత్ వైర్లకు తగిలిన సెంటర్ లైటింగ్ స్థంభం

ఏక్షణాన ఏం జరుగుతుందోనని భయంలో ప్రజలు

ముత్తారం మండల కేంద్రంలోని కాసార్ల గడ్డ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ ఇనుప స్థంభం విద్యుత్ వైర్లకు తగిలింది. దీంతో అక్కడి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. అక్కడే బస్టాండ్ ఉండటంతో సాధరణంగానే జనం సంచారం ఎక్కువగా ఉంటుంది. స్థంభానికి విద్యుత్ ప్రసరణ జరిగి పెనుప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో అక్కడి ప్రజలు ఏ క్షణాన ఏంజరుగుతుందోని భయపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలని ఘోర ప్రమాదం సంభవించక ముందే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- ముత్తారం(జనంసాక్షి)

బీఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గభేదాలు?

- ఎవరికి వారే యమునాతీరే రీతిన కోరుకంటి,కౌశిక్ వ్యవహారం
- రామగుండంలో నేడు రెండు వేర్వేరు కార్యక్రమాలు..
- లక్ష్మీప్రసన్నగార్డెన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం..!
- ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష..!

గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం నియోజక వర్గంలోబీఆర్ఎస్‌లో వర్గ విభేదాలు తలెత్తినట్టు ప్రచారం సాగుతోంది.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఓ వైపు రహదారుల వెడల్పు పేరిట మున్సిపల్ టీ-జంక్షన్ నుంచి ప్రధాన చౌరస్తా వరకు పుట్‌పాత్ మీద నిర్మించిన అక్రమ కట్టడా లను కార్పొరేషన్ అధికారులు తొలగిస్తున్నారు. ఇదే క్రమంలో న్యూ-అశోక్ థియేటర్ నుంచి ప్రధాన చౌరస్తా, శివాజీనగర్ వరకు ఎడమ వైపున ఉన్న సింగరేణి క్వార్టర్లను కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారు.ఇదిలా ఉండగా, చిరువ్యాపాస్తుల దుకాణాలను కూల్చివేయడం సరికాదని, వారికి ప్రత్యామ్నయ మార్గం చూపించాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం నిరసన దీక్ష చేపట్టనున్నట్టు రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.ఇదిలా ఉండగా దాదాపు నాలుగు రోజుల కిందటనే గోదావ రిఖని మార్కండేయకాలనీలోని శివగార్డెన్‌లో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహి స్తున్నట్టు బీఆర్ఎస్ మరో నాయకుడు కౌశిక హరి

వెల్లడించారు. కాగా, రెండు కార్యక్రమాలు ఒకేరోజు ఉండటంతో ఎటువైపు వెళ్లాలో తెలియ క కార్యకర్తల అయోమయానికి గురవుతున్నారు. గతంలో బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన పలు ప్రెస్‌మీట్లకు కౌశిక హరి హాజరయ్యారు. ప్రస్తుతం చందర్ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో హరి కనిపించడం లేదని కార్యకర్తలు చర్చించు కుంటున్నారు. దీనికి తోడు బీఆర్ఎస్ కార్పొరేట ర్ పెంట రాజేష్ ఫంక్షన్ హాల్‌ను అధికారులు కూల్చివేయడంతో పాటు చిరువ్యాపాస్తుల షాపులను తొలగించడాన్ని నిరసిస్తూ.. కోరుకంటి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు కూడా చేశారు.ఇంత ఆందోళన జరుగుతున్నా కౌశిక హరి మున్సిపల్ ధర్నాలో పాల్గొనలేదు. దాంతో పాటు అధికార పక్షానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్లల్లో కూడా పాల్గొనకపో వడం పట్ల పలువురు కార్యకర్తలు అయోమ యానికి గురవుతున్నారు. ఈ తరుణంలో హరి కార్యకర్తల మీటింగ్ ఏర్పాటు చేయడంతో రామగుండం రాజకీయాల్లో కోరుకంటి వర్సెస్ కౌశిక్‌గా మారినట్టు ప్రజలు చర్చించుకుంటున్నా రు. దీనికి తోడు కేసీఆర్ ఎన్నికల్లో బహిరంగ సభలో చేసిన వాఖ్యలను గుర్తు తెచ్చుకుంటున్నారు. కౌశిక్ హరి మంచి ఊపున్న నాయకుడని బహిరంగ సభలో కేసీఆర్ అనడంతో సభలోన్న బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున కేరింతలు కొట్టడంతో పాటు చప్ప

చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్ రద్దు

వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ 2025పై నెలకొన్న అనిశ్చితిలో మరో మలుపు. ఈ మెగా టోర్నీ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని బీసీసీఐ తేల్చేయగా.. హైబ్రిడ్ మోడల్‌కు అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు టీమిండియా మ్యాచ్‌లకు దుబాయ్ వేదిక కానుందనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. నవంబర్ 11వ తేదీన జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్‌ను రద్దు చేసింది. 'చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఆతిథ్య దేశంతో పాటు ఈ టోర్నీలో పాల్గొనే ఇతర దేశాల బోర్డులతోనూ మేము చర్చలు జరుపుతున్నాం. షెడ్యూల్‌పై స్పష్టత వచ్చాక మేము అధికారికంగా వెల్లడిస్తాం' అని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. దాంతో, చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచ్‌ల వేదికను నిర్ణయించాకే షెడ్యూల్ విడుదల చేయడం ఖాయమనిపిస్తోంది.

షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్‌లోనే జరగాలి. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 19 వరకూ సాగే టోర్నీ కోసం ఆ దేశ క్రికెట్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. కానీ, భద్రత కారణాల రీత్యా భారత జట్టును పాక్‌కు పంపేందుకు బీసీసీఐ ససేమిరా అంటోంది. ఈ పరిస్థితుల్లో తటస్థ వేదికపై టీమిండియా మ్యాచ్‌ల నిర్వహించడం తప్ప మరో దారి కనిపించడం లేదు. అయితే.. హైబ్రిడ్ మోడల్‌కు తాము అంగీకరించబోమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ స్పందించాడు. వచ్చే ఏడాది తమ దేశంలోనే చాంపియన్స్ ట్రోఫీ జరుగనుందని, అందుకు అన్ని దేశాల బోర్డులు సుముఖంగా ఉన్నాయని నఖ్వీ చెప్పాడు. భారత జట్టు పాక్‌కు రావడంలేదనే వార్తల్లో నిజం లేదని, ఈ విషయమై తమకు బీసీసీఐ నుంచి ఎలాంటి సమాచారం అందలేదని పీసీబీ బాస్ మీడియాతో తెలిపాడు. అయితే.. బీసీసీఐ మాత్రం తమ జట్టును పాక్ గడ్డ మీదకు పంపే ఉద్దేశం లేదని ఐసీసీకి గట్టిగానే చెప్పింది. దాంతో, ఇరు బోర్డుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నవంబర్ 11న నిర్వహించ తలపెట్టిన చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్‌ను ఐసీసీ రద్దు చేసింది.

న్యూజిలాండ్ భారీ షాక్..

- 1-0తో ఆధిక్యంలో చరిత అస'లంక' టీం
- 4 వికెట్ల తేడాతో శ్రీలంక భారీ విజయం

భారత జట్టును వైట్‌వాష్ చేసిన న్యూజిలాండ్ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. టీమిండియాపై తిరుగులేని ఆధిపత్యం చెలాయించి సిరీస్ పట్టేసిన కివీస్ జైత్రయాత్రకు తెరపడింది. మళ్లీ శ్రీలంక చేతిలోనే ఓడిపోవడం గమనార్హం. శనివారం జరిగిన తొలి టీ20లో లంక స్పిన్నర్ల ధాటికి న్యూజిలాండ్ కుప్పకూలింది. స్వల్ప ఛేదనలో అదరగొట్టిన చరిత అసలంక బృందం సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. వారం రోజుల వ్యవధిలోనే న్యూజిలాండ్ ఆట మారింది. భారత గడ్డపై 12 ఏండ్ల రికార్డును బ్రేక్ చేస్తూ టెస్టు సిరీస్ గెలుపొందిన ఆ జట్టు పొట్టి పోరులో తడబడింది. దంబుల్లా స్టేడియంలో శ్రీలంక స్పిన్నర్లకు తలొగ్గింది. దునిత్ వెల్లలాగే(3/20) వనిందు హసరంగ (2/20)లు తిప్పేయగా కివీస్ 135 పరుగులకే ఆలౌటయ్యింది. ఆల్‌రౌండర్ మైకేల్ బ్రాస్‌వెల్(27), జాకరీ ఫల్కీస్(27)లు మాత్రమే పర్వాలేదనిపించారు.

రికార్డు బ్రేక్

- చరిత్ర సృష్టించిన హెూబర్ట్ హరికేన్స్ ఓపెనర్ లిజెల్లె లీ
- 75 బంతుల్లో 150 పరుగులతో మహిళల టీ20 లీగ్‌లో సంచలనం

మహిళల టీ20 లీగ్ అయిన బిగ్‌బాష్ లీగ్‌లో సంచలనం నమోదైంది. హెూబర్ట్ హరికేన్స్ ఓపెనర్ లిజెల్లె లీ చరిత్రను తిరగరాసింది. ఆదివారం పెర్త్ స్కాచర్స్ బౌలర్లకు దడ పుట్టిస్తూ లిజెల్లె రికార్డు స్కోర్ కొట్టింది. 150 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ గ్రేస్ హ్యారిస్ పేరిట ఉన్న రికార్డును బద్ధలు కొట్టింది. లిజెల్లే విధ్వంసక ఇన్నింగ్స్ ఆడడంతో హెూబర్ట్ జట్టు 75 పరుగుల తేడాతో గెలుపొందింది. పెర్త్ స్కాచర్స్ బౌలర్లు చెలరేగడంతో 16 పరుగులకే హెూబర్ట్ జట్టు రెండు వికెట్లు కోల్పోయింది. అయినా సరే అధైర్యపడని లిజెల్లె వీరకొట్టుడుతో పెర్త్ జట్టు బౌలర్లను వణికించింది. బౌండరీలతో విరుచుకుపడ్డ ఆమె కేవలం 29 బంతుల్లోనే లిజెల్లే హాఫ్ సెంచరీకి చేరువైంది.

అర్ధ శతకం తర్వాత మరింత ధాటిగా ఆడి 51 బంతుల్లోనే వంద బాదేసింది. 75 బంతులు ఎదుర్కొన్న లిజెల్లే 12 సిక్సర్లతో విజృంభించింది. ఆమె విధ్వంసక ఇన్నింగ్స్ ఆడగా.. హెూబర్ట్ జట్టు 75 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

అత్యధిక స్కోర్ వీళ్లదే

1. లిజెల్లె లీ - 150 నాటౌట్
2. గ్రేస్ హ్యారిస్ - 136 నాటౌట్
3. స్మృతి మందాన - 114 నాటౌట్
4. అషే గార్డ్‌నర్ - 114
5. అలీసా హేలీ - 112 నాటౌట్

సిక్సర్ల మహరాణి

మహిళల టీ20ల్లో ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్ల మహరాణిగా లిజెల్లె మరో రికార్డు తన పేరిట రాసుకుంది. పెర్త్ స్కాచర్స్‌పై 12 సార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపిన ఆమె గ్రేస్ హ్యారిస్‌ను రెండో స్థానానికి నెట్టేసింది. ఇక లారా అగత కూడా 11 సిక్సర్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆసీస్ బ్యాటర్ అషే గార్డ్‌నర్ 10, వెస్టిండీస్ హిట్టర్ డియాంద్ర డాటిన్ 9 సిక్సర్లతో నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు.

కోకో గాఫ్ సంచలనం

చిన్న వయసులోనే డబ్ల్యూటీఏ ట్రోఫీ..

అమెరికా టెన్నిస్ సంచలనం కొకో గాఫ్ మరోసారి చరత్ర సృష్టించింది. చిన్నవయసులోనే డబ్ల్యూటీఏ ఫైనల్స్ 2024 చాంపియన్‌గా అవతరించింది. ఈ టోర్నీలో ప్రపంచ స్థాయి క్రీడాకారిణులను ఓడించిన గాఫ్ టైటిల్ పోరులోనూ సత్తా చాటింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన మారథాన్ మ్యాచ్‌లో చైనాకు చెందిన జెంగ్ క్విన్‌వెన్‌ను చిత్తు చేసింది. ట్రోఫీతో పాటు రూ.40 కోట్ల ప్రైజ్‌మనీ కొల్లగొట్టింది ఈ అమెరికా టీనేజర్. డబ్ల్యూటీఏ ఫైనల్స్‌లో అరినా సబలెంక, ఇగా స్వియాటెక్ వంటి దిగ్గజాలను ఓడించి ఫైనల్ చేరిన అమెరికా యువ కెరటం ఫైనల్లోనూ రఫ్పాడించింది. తొలి సెట్ కోల్పోయిన గాఫ్ అనూహ్యంగా పుంజుకొని క్విన్‌వెన్‌కు చెక్ పెట్టింది. వరుసగా రెండు సెట్లతో జోరు చూపించి చివరకు 3-6, 6-4, 7-4తో టైటిల్‌ను కైవసం చేసుకుంది. దాంతో, 20 ఏండ్ల వయసులోనే డబ్ల్యూటీఏ ఫైనల్స్‌లో గెలుపొంది చాంపియన్‌గా నిలిచిన తొలి మహిళా ప్లేయర్‌గా గాఫ్ అరుదైన రికార్డు తన పేరిట రాసుకుంది. లెజెండరీ ప్లేయర్ సెరెనా విలియమ్స్ తర్వాత ఈ ఘతన సాధించిన రెండో అమెరికన్‌గా గాఫ్ చరిత్ర పుటల్లో నిలిచింది. 2013లో సెరెనా డబ్ల్యూటీఏ ఫైనల్స్ చాంపియన్‌గా రికార్డు లిఖించింది. 'నా అత్యుత్తమ ఆట ఆడాలని, ఎట్టిపరిస్థితుల్లోనే ఆశ కోల్పోవద్దని నిర్ణయించుకున్నా. ఈరోజు నేను అద్భుతంగా ఆడాను. అయితే.. ఫైనల్స్‌కు ముందు నేను దారుణంగా ఓడిపోతాననే వార్తలు విన్నాను. ఆ మాటలకు నేను బాధ పడలేదు. అవునా చూద్దాం అని అనుకున్నా. ఒక విషయం నిజాయతీగా చెబుతున్నా.. నా గురించి అలా మాట్లాడిన మనుషుల ఆలోచన తప్పు అని నిరూపించేందుకు ఈ విజయమే సాక్ష్యం. నేను కాదు నా రాకెట్ మాట్లాడుతుంది. ఈ విజయాన్ని మోటివేషన్‌గా తీసుకుంటా' అని గాఫ్ మ్యాచ్ అనంతరం భావోద్వేగంతో మాట్లాడింది. సెరెనా విలియమ్స్, వీనస్ విలియమ్స్ తర్వాత అమెరికా టెన్నిస్‌లో సంచలనంగా మారిన గాఫ్.. 2023లో యూఎస్ ఓపెన్ విజేతగా చరిత్ర సృష్టించింది. అనంతరం 2024లో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఇగా స్వియాటెక్‌ను చిత్తు చేసి మరో గ్రాండ్‌స్లామ్‌ను సొంతం చేసుకుంది. తన ఆటతో అదరగొడుతున్న ఈ టీనేజరర్ ఇప్పటివరకూ 7 డబ్ల్యూటీఏ టూర్ సింగిల్స్ ట్రోఫీలు కొల్లగొట్టింది.

కోహ్లీకి కోపమొచ్చింది

'నా భార్యా పిల్లలను ఫొటో తీయకండి'

సెలెబ్రిటీలు, క్రికెటర్లు ఎక్కడైనా కనిపిస్తే చాలు ఫొటోలు తీసేందుకు కెమె రావాళ్లు పరుగులు పెడు తారు. అయితే.. కొన్నిసార్లు వాళ్ల ప్రవర్తన ప్రముఖులకు చిరాకుగా అనిపిస్తుంది. దాం తో, అప్పుడప్పుడు ఫొటోగ్రాఫర్లను సున్నితంగా మందలి స్తారు. తాజాగా భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీకి కూడా అలాంటి పరిస్థితే ఎదురైంది. ముంబై విమానాశ్రయంలో కుటుంబ సమేతంగా కోహ్లీ కెమెరా కంట పడ్డాడు. ఇంకేముంది అందరూ చుట్టుముట్టి ఫొటోలు తీయడం మొదలెట్టారు. దాంతో, కోహ్లీ 'నా భార్య బిడ్డలను ఫొటోలు తీయకండి' అని వాళ్లకు కాస్త గట్టిగానే చెప్పాడు. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

ఐదేండ్లలో రెండే సెంచరీలు

కివీస్‌తో మూడు టెస్టు సిరీస్‌లో విఫలమైన కోహ్లీ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సిద్ధమవుతున్నాడు. గత ఐదేండ్లలో రెండే రెండు టెస్టు సెంచరీలు బాదిన విరాట్‌కు ఈ సిరీస్ చాలా కీలకం. భారత జట్టు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాలంటే కచ్చింతగా ఆస్ట్రేలియాను ఓడించాల్సిందే. అందుకని అనుభవజ్ఞుడైన కోహ్లీ కంగారూల గడ్డపై పరుగుల వరద పారించడం చాలా ముఖ్యం. అలాకాకుండా అతడు నిరాశపరిచాడంటే బహుశా ఇదే ఆఖరి సిరీస్ కావొచ్చు అని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

ధోనీకి అడ్డుచెప్పం..

ఎన్ని సీజన్లు అయినా ఆడొచ్చు

ఐపీఎల్ 18 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడడం ఖాయమైంది. ఊహించినట్టుగానే చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ మహీ భాయ్‌ను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా అట్టిపెట్టుకుంది. దాంతో, మరో సీజన్‌లో ధోనీ మెరుపులు చూసేందుకు అభిమానులు ఎదురు చూస్తున్నారు. కానీ, ధోనీ 18వ సీజన్‌తో ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ 'ధోనీకి సీఎస్కే అంటే ఎంత ఇష్టమో మాకు తెలుసు. అందుకని అతడు ఆడాలనుకున్న ంత కాలం సూపర్ కింగ్స్‌కు ఆడొచ్చు. అందుకు మేము ఏమాత్రం అడ్డుచెప్పం. అతని కోసం మేము తలుపులు తెరిచే ఉంచుతాం. ధోనీకి ఆట పట్ల ఉన్న అంకితభావం, పట్టుదల మాకు తెలుసు. అతడు ఎల్లప్పుడూ సరైన నిర్ణయాలే తీసుకుంటాడని నేను నమ్ముతున్నా' అని విశ్వనాథన్ వెల్లడించాడు.

జెడ్డా వేదికగా మెగా వేలం

18వ సీజన్ కోసం సీఎస్కే ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, శివం దూబేతో పాటు పేసర్ పథిరనలను అట్టిపెట్టుకుంది. ఇక మాజీ సారథి ధోనీని రూ.4 కోట్లకు అన్‌క్యాప్ట్ ప్లేయర్‌గా రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ మెగా వేలంలో ప్రతిభావంతులను కొని తమ స్క్వాడ్‌ను బలోపేతం చేసుకోవడంపై సీఎస్కే దృష్టి పెట్టింది. నవంబర్ 24, 25వ తేదీల్లో జెడ్డా వేదికగా మెగా వేలం జరుగనుంది. చెన్నై సూపర్ కింగ్స్ పర్స్‌లో రూ.55 కోట్లు ఉన్న విషయం తెలిసిందే.

విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా కమిషన్

హైదరాబాద్, నవంబర్ 10 (జనంసాక్షి) :

మనిషిని బహిర్గతంగానూ, అంతర్గతంగానూ వికసింపచేసేదే నిజమైన విద్య అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ దేశ విద్యారంగ బలోపేతానికి వారు అందించిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. చదువు బానిసత్వం నుంచి, ఆత్మన్యూనత నుంచి మనిషిని విముక్తున్ని చేసి నిజమైన స్వేచ్ఛను ప్రసాదిస్తుందని మంత్రి సురేఖ అన్నారు. విద్య జీవనోపాధిని కలిగించేది మాత్రమే కాదని, జీవిత పరమార్థాన్ని వెలికితీసేదని పేర్కొన్నారు. ఒక వ్యక్తిలో జ్ఞాన జ్యోతి నిత్యం జ్వలించినప్పుడే ఆ వ్యక్తి, తద్వారా సమాజం ఉన్నత శిఖరాలకు చేరుతుందని తెలిపారు. ఆర్జించిన జ్ఞానాన్ని ఇతరులకు బోధించడం ద్వారా సమాజ నిర్మాణంలో తమవంతు పాత్రను పోషించాలని మంత్రి సురేఖ యువతకు పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిర్వీర్యమైన విద్యారంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగంలో ప్రమాణాలను పెంచడం, ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు తొలిరోజే యూని ఫాం, పుస్తకాల అందజేత, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, తెలంగాణ దర్శిని కార్యక్రమం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యారంగ ప్రగతి పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

రజక(ధోభీ)లను దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించాలి

కేంద్రం ఆర్డినెన్సును జారీ చేసి ఎస్సీ హెూదా కల్పించాలి

జనగామ ప్రతినిధి, నవంబర్ 10(జనంసాక్షి): ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే వృత్తి కులం ఒకే రిజర్వేషన్ అమలులో ఉండాలి కాని అందుకు భిన్నంగా ఉండటంతో ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు తలెత్తుతున్నాయని ఏదునూరి నరేష్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు అధ్యక్షతన 10-11-2024 ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,ఏదునూరి వీరన్న,కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీకొండ రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/ 1984 ఆర్డినెన్స్ ద్వారా 18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా చేరటం సంతోషకరమైన విషయం కానీ తెలంగాణ రాష్ట్రంలోని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను నేడు ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వారు తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు,రాపర్తి యాకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మేడిపల్లి వెంకటేశ్వర్లు,ఐతరాజు రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేంధర్ ,జిల్లా ముఖ్య సలహాదారులు మోడెల్ పాటి రమేష్, మంతెన కిష్టయ్య,కొడకండ్ల మండల అధ్యక్షులు రాపోలు సోమయ్య,పాసం పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండాకాలం రాలే నీటి కష్టాలు షురూ

- బోరు వేశారు మోటార్ మార్చారు
- ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

బషీరాబాద్, నవంబర్ 10 (జనంసాక్షి) : బషీరాబాద్ మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రం ముందు జయంతి కాలనీలో మూడు చోట్ల బోర్లు వేసి వాటికీ తాత్కాలికంగా మోటార్లు దింపి ఏర్పాటు చేసిన కొద్దీ రోజులకే మోటర్లు తీసుకెళ్లిపోవటంతో మంచి నీరు లేక ఇబ్బందుల పాలవుతున్నట్లు కాలనీ ప్రజలు పేర్కొన్నారు. ఒక్క కాలనీలో ఇలా మూడు మోటర్లు తీసుకెళ్లాటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో వేసిన బోరు మోటర్లను నాయకులు ఎత్తుకెళ్ళటం సారికదాని అన్నారు. వేసవి కాలం రాకముందే నీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవటంతో ఇబ్బంది ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ప్రజలకోసం వేసిన బోరు మోటర్ లను త్వరగా బిగించి కాలనీ ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

ఇంటింటి సర్వేలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు సెంటర్లు పరిశీలించిన ఆర్డీవో వెంకటరెడ్డి

శంషాబాద్, నవంబర్ 10 (జనంసాక్షి) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి, శంషాబాద్ పోలింగ్ బూత్ లలో ఇంటింటి సర్వేలో భాగంగా కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో అభ్యంతరాలు, చిరునామా సవరణలను, బూత్ స్థాయి అధికారి అందించే పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఎమ్మార్వో రవీందర్ దత్ తో కలిసి ఆర్డిఓ వెంకట్ రెడ్డి పరిశీలించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఏఎం రెడ్డి అటిజం సెంటర్... అంతా చీటింగ్

బజాజ్ ఫైనాన్స్‌తో కుమ్మక్కై వైద్య రంగంలో సరికొత్త మోసానికి తెర

- పేద, మధ్య తరగతి కుటుంబాలే వారి టార్గెట్
- ప్రకటనలతో తక్కువ ఫీజులకే వైద్యం అంటూ నిలువు దోపిడీ

హైదరాబాద్ సిటీ, నవంబర్ 10 (జనంసాక్షి):

అటిజం సెంటర్‌లో బజాజ్ ఫైనాన్స్ లోన్ ట్రాప్.. సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి ఈ అటిజం సెంటర్‌కి వెళ్ళామో నిలువుదోపిడితో పాటు రుణం పేరిట జీవితాన్ని తాకట్టు పెట్టిస్తారు. రోగి వ్యాధి తీవ్రత నిర్ధారణ కాకముందే లోన్ పెట్టించి మరీ ఆరు నెలల ముందే ఫీజు వసూలు చేస్తున్నారు. జబ్బుతో వచ్చిన రోగులు ఏదైనా హాస్పిటల్‌కి వెళ్ళినప్పుడు సరైన వైద్యం అందకపోతే మరో హాస్పిటల్ డాక్టర్‌కి మార్చుకునే అవకాశం ఉంటుంది. కానీ ఈ అటిజం సెంటర్‌లో ముందుగానే వారే లోన్ ఇప్పించి మరీ ఫీజులు కట్టించుకుంటున్నారు. ఒకవేళ వ్యాధి నయం కాక మరో దావఖానా మారుతామంటే తీసుకున్న డబ్బు వెనకకు ఇవ్వడం లేదు.హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఏఎం రెడ్డి అటిజం సెంటర్‌లో బజాజ్ ఫైనాన్స్‌తో కలిసి వైద్యపరమైన నిలువు దోపిడీ, ఆర్థిక మోసానికి సరికొత్త మోసానికి తెర దించారు.

అసలేం జరిగిందంటే... మంచిర్యాల జిల్లాకు చెందిన అవునూరి శ్రీనివాస్, వందన దంపతులు హైపర్ ఆక్టివిటీ కలిగిన 12 ఏండ్ల బాబు ఉన్నాడు. బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ కి వలస వచ్చి ప్రస్తుతం కూకట్పల్లి లో నివాసం ఉంటున్నారు. శ్రీనివాస్ కూలి పని చేయగా, వందన ఓ బట్టల షాపులో పనిచేస్తుంది.సోషల్ మీడియాలో ఏఎం రెడ్డి అటిజం సెంటర్ వారి ప్రకటనలు చూసి వారి బాబుని జూబ్లీహిల్స్ లోని అటిజం సెంటర్‌కి తీసుకువచ్చారు. సెంటర్ లోని వ్యక్తులను సంప్రదించగా సిద్దార్థ అనే ఒక వ్యక్తి ఫోన్ నెంబర్ ఇచ్చారు.ముందుగా రూ.14,000 తీసుకుని మరో 6 నెలల వైద్యం కోసం ఫీజులు ముందుగానే చెల్లించాలి అప్పుడే వ్యాధి నయం అవుతుందని నమ్మబలికారు.వారి దగ్గర ఉన్న డబ్బులు కట్టేయడంతో మిగిలిన ఫీజులు కోసం బజాజ్ ఫైనాన్స్ లో రుణం కోసం రాజు అనే వ్యక్తిని సంప్రదింపులు జరపాలని సూచించారు. వందన ఒక బట్టల షాపులో పని చేస్తుండగా తన శాలరీ అకౌంట్ నుండి ఏమి జరుగుతుందో తెలుసుకునే లోపే తమ ఫోన్ లో బజాజ్ లోన్ యాప్ లో రూ.70 వేలు రుణం ఇప్పించి 6 నెలల వైద్యం కోసం ముందుగానే ఫీజులు వసూలు చేశారు. ఒక నెల వైద్యం తీసుకున్నా బాబుకు వ్యాధి తగ్గక పోగా ఎక్కువ కావడంతో మరో హాస్పిటల్ డాక్టర్ కి మార్చుకున్నారు.నెల నెలా వాయిదాల పద్ధతిలో వందన శాలరీ అకౌంట్ నుండి డబ్బులు కట్ కావడంతో ఏఎం రెడ్డి అటిజం సెంటర్ కి వెళ్లి డబ్బులు వెనక్కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటిజం సెంటర్ వారు నానా సమాధానాలు చెప్పడంతో మోసపోయారని గ్రహించడంతో ఈ అటిజం సెంటర్ లోన్ ట్రాప్ విషయం వెలుగులోకి వచ్చింది.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
11 నవంబర్ 2024

ఇథనాల్ కంపెనీ గో బ్యాక..!

శాశ్వతంగా కంపెనీ ఎత్తివేయాలని గ్రామాల డిమాండ్

ప్రతి ఒక్కరూ నల్ల బ్యాడ్జీలు ధరించాలని తీర్మానం

ఇండ్లపై నల్లజెండా, ప్రతి ఊరి వద్ద ఫ్లెక్సీ

సామూహిక నిరాహార దీక్షలు, నిరసనలకు నిర్ణయం

నేతలు, అధికారులు ప్రజాకంటకులుగా మారొద్దు : జనంసాక్షి ఎడిటర్ రహమాన్

గద్వాల/రాజోలి, నవంబర్ 10 (జనంసాక్షి)

పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట కమిటీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేసింది. ప్రజల అనుమతి లేకున్నా గుట్టుగా పనులు చేపట్టేందుకు పూనుకున్న సదరు కంపెనీ యాజమాన్యంపై కన్నెర్రజేసింది. మాటతప్పినందుకు తీవ్రంగా మండి పడింది. ఈ నేపథ్యంలో మున్ముందు తన కార్యాచరణను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిర్ణయించింది. ఇథనాల్ కంపెనీ గో బ్యాక్ నినాదంతో ఇక్కడినుంచి కంపెనీని శాశ్వతంగా ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ప్రతి ఇంటిపైనా గో బ్యాక్ అని బోర్డులు పెట్టడంతో ప్రతి ఇంటిపైనా నల్లజెండా ఎగురవేయాలని సూచించింది. తక్షణమే ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించాలని, ప్రతి ఊరి ప్రవేశం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని గ్రామాలు సైతం తీర్మానించాయి. ప్రజల అనుమతి లేనిదే పనులకు పూనుకోవడంపై ప్రతి గ్రామసభలో తీర్మానించి, ఇథనాల్ కంపెనీ వెనక్కి వెళ్లిపోయేదాకా పోరాడాలని కమిటీ నాయకులు సూచించారు. ఇకపై సామూహిక నిరాహార దీక్షలు, నిరసనలు, నిత్య పోరాట కార్యక్రమాలు కొనసాగించాలని, కొత్త కమిటీలు వేసుకుని పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని ప్రజల సమక్షంలో తీర్మానించారు. గ్రామగ్రామానా ఆటోలతో ర్యాలీలు, మైకులతో అవగాహన కార్యక్రమాలు, కరపత్రాలు పంచడం తదితర కార్యక్రమాలను చేపట్టాలని పోరాట సమితి నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ముఖ్య అతిథిగా జనంసాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఎంఎం రహమాన్ హాజరై ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల అనర్థాలను వివరించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి భిన్నంగా కార్పొరేట్ కంపెనీలు ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి సొమ్ముచేసుకోవాలని చూస్తున్నాయని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వెనక్కి పోయేదాకా అక్కడికి ఎలాంటి పనులకూ వెళ్లొద్దని, ఎలాంటి సహాయ సహకారాలూ అందించవద్దని కోరారు. అధికారులు, నాయకులు సైతం ప్రజాకంటకులుగా మారొద్దని, ఈ విషయంలో ప్రజలవైపు నిలబడాలని విన్నవించారు. కంపెనీకి ఏజెంట్లుగా ఎవరైనా మారినట్లయితే వారికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని, ఊరూరా నిలదీయాలని సూచించారు. ప్రజలకు వ్యతిరేకంగా వస్తే తుమ్మితే ఎగిరిపోతారని అన్నారు. ఇథనాల్ కంపెనీని మూకుమ్మడిగా బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. ఊళ్లు దాటి ఒక్క వాహనం కూడా రావడానికి వీల్లేదని, ఎలా వస్తారో తేల్చుకుంటామని హెచ్చరించారు. రక్తపు బొట్టుపోయినా ఫర్వాలేదుగానీ, ఒక్క చుక్క ఇథనాల్‌ను బయటకు రానియ్యమని అన్నారు. ఈ సందర్భంగా 'పోరాడుదాం ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా.. బహిష్కరిద్దా ఫ్యాక్టరీని' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. కంపెనీకి ఎవరు మద్దతునిచ్చినా వారిని గ్రామాల్లో నిలదీసి కొట్లాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు జయరాంరెడ్డి, నర్సింహులు, శ్రీను, అలెగ్జాండర్, నాగేష్, వెంకటేష్, మద్దిలేటి, అమృతరాజు, ప్రకాశ్, గాల్‌రెడ్డి, నారాయణ, భద్రయ్య, సుధాకర్, శివ, ఖలీల్ సహా పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, మాన్‌దొడ్డి, నసనూర్, చిన్న తాండ్రపాడు, కేశవరం, వేనిసోంపురం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సీఎం గారూ.. 'టీ-ప్రైమ్'పై ప్రకటన చేయండి!

- ఆరేళ్లుగా జీవోకు పరిమితమైన టీ - ప్రైమ్ స్కీమ్
- అమలు కోసం వర్కింగ్ పాలసీ, గైడ్‌లైన్స్ రూపొందించాలి
- ఎస్సీ,ఎస్టీల తరహాలో మైనార్టీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహించాలి
- నేటి మైనారిటీ సంక్షేమ దినోత్సవంలోనైనా స్పందించండి
- తెలంగాణ చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 10 (జనంసాక్షి) : ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల టీ - ప్రైమ్ తరహాలోనే మైనారిటీ ఔత్సాహిక పారిశ్రామిక వేతలను ప్రోత్సహించే టీ- ప్రైమ్ పథకం అమలుపై మైనారిటీ సంక్షేమ దినోత్సవం రోజు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసి చిత్తశుద్ధి చాటుకొవాలని తెలంగాణ చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ (టెక్‌టీప్) వ్యవస్థాపక డైరెక్టర్ అబూ ఫతేసయ్యద్ బందగీ బాషా రియాజ్ ఖాద్రీ డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరేళ్ల క్రితం ప్రకటించిన టీ - ప్రైమ్ స్కీమ్ కేవలం దస్త్రాలకు పరిమితిమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఒక పర్యాయం నిధులు కేటాయించినా...మార్గదర్శకాలు రూపొందిచక పోవడంతో పథకం అమలు కాస్త అటకెక్కిందని పేర్కొన్నారు. గతంలో దళితుల తరహాలోనే మైనారిటీ వర్గాల పారిశ్రామిక వెత్తలనుసైతం ప్రోత్సహించాలని టెక్‌టీప్ పలుమార్లు చేసిన విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపించిందని ఆయన గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వం ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకొని సాధ్యసాధ్యాలను పరిశీలించి దళితరుల తరహాలోనే మైనారిటీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సమానంగా ప్రయోజనాలు కల్పించేందుకు గీన్ సిగ్నల్ ఇస్తూ 2018 మార్చి 3న జీవో నెంబర్ 16 ద్వారా టీ - ప్రైమ్ స్కీమ్ వర్తింపజేసిందని పేర్కొన్నారు. ఆ తర్వాత రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 25 కోట్లు కూడా కేటాయించడంతో మైనారిటీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఎంతో సంతోషించారన్నారు. అప్పటి ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ పథకాన్ని అమలు చేయడానికి మార్గదర్శకాల రూపొందిచాలని మెమొ జారీ చేసిందని, కానీ ఇప్పటివరకు ఆరేళ్లు గడిచినా తదుపరి ఉత్తర్వులతో కూడిన మార్గదర్శకాలు కానీ, పథకం అమలుకు సంబంధించి ఎలాంటి నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేదని ఖాద్రీ ఆవేదన వ్యక్తం చేశారు.

దళితుల కంటే వెనుకబాటు

సచార్, రంగానాథ్ మిశ్ర కమిటీ సిఫార్సులు ముస్లింల జీవన పరిస్థితి దళితుల కంటే అధ్వానంగా ఉందని స్పష్టం చేస్తోందని రియాజ్ ఖాద్రీ తెలిపారు మైనార్టీలు అధిక శాతం ట్రాన్స్‌పోర్టు, హోటల్, సర్వీస్, నిర్మాణ రంగాల్లో కొనసాగుతున్నారని, వారికి కనీస ఆర్థిక ప్రోత్సాహం లేదన్నారు. ఔత్సాహికులను ప్రోత్సహిస్తే మైనార్టీ వర్గాల అభివద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వాస్తవంగా ముస్లిం మైనారిటీ ఎంటర్‌ప్రెన్యూర్స్‌లకు క్రెడిట్ సౌకర్యం పబ్లిక్ రంగ, ప్రయివేటు రంగం బ్యాంకులతోపాటు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడీబీఐ) నుంచి కూడా మొండి చేయి లభిస్తోందని, మైనారిటీ ప్రాబల్యంగల ప్రాంతాలను బ్యాంకులు నెగిటివ్, రెడ్ మార్క్ వేశాయన్న విషయం సైతం సుదీర్ కమీషన సర్వేలో వెల్లడైదని పేర్కొన్నారు. టీ - ప్రైమ్ అమలు చేస్తే ఎలాంటి పూచీకత్తు అవసరం లేకుండా పరిశ్రమల స్థాపనకు రుణాలు,ప్రోత్సాహకాలు,రాయితీలు అందుతాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. మైనార్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు టీప్రైమ్ వరంప్రసాదంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి నవంబర్ 11న నిర్వహించే జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో టీ - ప్రైమ్ స్కీమ్ అమలుపై ప్రకటన చేసి మైనారిటీల పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలని టెక్‌టీప్ డైరెక్టర్ ఖాద్రీ విజ్ఞప్తి చేశారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

శంకరపట్నం నవంబర్ 10 (జనంసాక్షి) : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చకపోగా అన్నింటినీ అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో జరిగిన కార్యక్రమంలో గొప్పలు చెబుకుంటున్నారని విమర్శించారు. అదే పార్టీకి చెందిన వ్యవసాయ శాఖ మంత్రి ఇప్పటివరకు రైతులకు అందించాల్సిన రుణమాఫీ అందరికీ అందలేదని రెండు లక్షల మంది రైతులకు రుణమాఫీ అందాలని ఉందని మంత్రి అంటుండగా, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అందరికీ రుణమాఫీ జరిగినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని సీఎంకు మంత్రి మాటల పొంతనలేదని ఆయన విమర్శించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కూడా ఆలస్యం చేస్తూ రైతులను ఇబ్బందుల గురిచేస్తున్నారని వెంటనే త్వర త్వరగా కొనుగోలుతోపాటు సన్న రకానికి అందించాల్సిన 500 రూపాయల బోనస్ అందరికీ అందేలా చూడాలని అన్ని రకాల హామీలను అమలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సండే లక్నవరం అంతా సందడే

గోవిందరావుపేట (జనంసాక్షి) : సండే రోజున లక్రావరం అంతా పర్యాటకులతో సందడిగా కనిపించింది. ఆదివారం సెలవు దినం కావడంతో ఒక ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాకుండా హైదరాబాద్ పొరుగు రాష్ట్రాల నుండి కూడా లక్నవరం పర్యాటక కేంద్రాన్ని పర్యాటకులు సందర్శించారు. ఎంతో వేగంగా నడిచే స్పీడ్ బోట్ లు నిదానంగా లక్నవరాన్ని చుట్టి వచ్చే బిగ్ బోట్ ఇంకా పిల్లలకు ఆహ్లాదకరాన్ని ఇచ్చే చిన్న చిన్న ఆటలు డ్రైవింగ్ మోటర్లు మొత్తానికి పర్యాటకులకు కనువిందు చేశాయి. ఈసారి పర్యటనలకు మంచి రుచితో కూడిన భోజనాన్ని స్నాక్స్ అందించేందుకు ప్రైవేట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. దీనికి తోడు థర్డ్ ఐలాండ్ కూడా ప్రారంభం కావడంతో పర్యాటకుల సందడి పెరిగింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి వరకు పర్యాటకుల సందడి ఉంటుందని మేనేజర్ తెలిపారు. చెరువులో 30 అడుగుల పైబడి నీరు ఉండడంతో పర్యాటకులు బోట్ షికారు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు.

కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలి

- గొప్ప చరిత్ర గల జిల్లా కరీంనగర్
- కోర్టు సముదాయాల భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 10 (జనంసాక్షి) : కోర్టులో కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక ఆరాధ్య అన్నారు. కరీంనగర్ కోర్టు ఆవరణలో పోస్కో, ఫ్యామిలీ కోర్టు సహా 12 కోర్టులు ఉండే జిల్లా కోర్టు సముదాయాల భవన నిర్మాణానికి, సీతారాంపూర్ రోడ్డులో న్యాయాధికారుల నివాస గృహాల భవనాల నిర్మాణాలకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే ఏడుగురు హైకోర్టు న్యాయమూర్తులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ప్రధాన న్యాయమూర్తి సహా ఇతర న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి బి.ప్రతిమ స్వాగతం పలికారు. పోలీసులు ప్రధాన న్యాయమూర్తికి గౌరవ వందనం సమర్పించారు.

భవన నిర్మాణం స్థలంలో భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన న్యాయమూర్తులు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే మాట్లాడుతూ... కరీంనగర్ కోర్టు భవనం 1956లో ప్రారంభించబడిందని తెలిపారు. హైకోర్టు భవనానికి ఉపయోగించబోయే స్టోన్ కరీంనగర్ జిల్లా నుండి రాబోతుందని తెలిపారు. కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలని అన్నారు. ఇందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు. కరీంనగర్ కోర్ట్ భవనం 18 నెలల్లో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి కృషిచేసిన పూర్వపు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. నవీన్ రావుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ టి.వినోద్ కుమార్, జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి, జస్టిస్ ఎన్.వి శ్రవణ్ కుమార్, జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్, జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ జె.శ్రీనివాసరావు, హైకోర్టు పూర్వపు జడ్జి పి.నవీన్ రావు, కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ టీఎస్ బి. ప్రతిమ, తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మన్ కుమార్, బార్ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పీవీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370